Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 294 Issue No :294 | శనివారం Saturday | నవంబర్ 15, 2025 15 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఇది పశ్చాత్తామా లేక..

# పరివర్తన చెందడమా..?






- నాడు అయ్యా ఎస్ అని నేడు అయ్యో సారీ అంటే సరినా...!
- పాపాలు చేసి తీర్థ యాత్రలు చేస్తే సరిపోతుందా..
- సివిల్ సర్వీస్ అంటే సారీలు చెప్పుకోవడమేనా..
- ఐదేళ్ల ముఖ్యమంత్రి కోసం ఐఎఎస్ నే అభాసు పాలు చేసిసినట్లు కాదా..
- అయ్యో తప్పు చేశానని అంటే అన్ని సమసి పోతాయా..
- నాడు నేల విడిచి సాము చేసి
- నేడు నేను తప్పు చేశానని తప్పుకునే పనులు చేస్తే...
- తప్పు ఒప్పవుతుందా... ఒప్పు తప్పవుతుందా ..!
- జగన్ జమానాలో జరుగు బాటుకి అర్థం
- బాబు జమానాలో తిరుగు బాటు సరి పోతుందా..
- మాజీ అధికారి మాటల్లో ఉన్న మర్మమేమిటీ..
- ప్రవీణ్ ప్రకాష్ పలుకుల్లో ఉన్న పునరాలోచన ప్రభావం ఎంత..
- చర్చా నీయాంశంగా మరీనా మాజీ ఐఏఎస్ మాటలు

(రామమోహన్ రెడ్డి)

**సమ సమాజ స్థాపనకు సివిల్ సర్వీస్ ల పాత్ర చాలా అవసరం. సర్వ జనులు సర్వతోముఖాభి వృద్ది చెందాలంటే సివిల్ సర్వీసు అధికారుల సలహాలు సూచనలు ఎంతో దోహదపడతాయి.అలాగే ఒక వ్యవస్థ నిర్మికృతం అవ్వడానికి అదే వ్యవస్థ నిర్వీర్యం అవ్వడానికి కూడా అదే అధికార వ్యవస్థ వ్యవవహార శైలిపై ఆధారపడి ఉంటుందనేది బహిరంగ సత్యం. అయితే దేశ చరిత్రలో ఎన్నడూ లేని విదంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను విభజిత ఆంధ్రప్రదేశ్ లో ఐఎఎస్ లు అభాసు పాలు అయిన ,అవుతున్న తీరు చూస్తే ఇంకా అనాగరిక వ్యవస్థలో ఉన్నామా అహంకారపూరిత వ్యవస్థలో బ్రతకుతున్నామా అన్నది అణగారిన ప్రజల్లో నుంచి అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**

ఇండియన్ సివిల్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్,ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఇలా దేశ అత్యున్నత స్థాయిలో రాణించి పీడిత బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను కాపాడేందుకు ఎంపిక కాబడి అరకొర చదువులు మిడిమిడి జ్ఞానం కలిగి ప్రజాస్వామ్యము లో ఓటు అనే హక్కుతో ఐదేళ్ల కొక్కసారి అందమెకెక్కే రాజకీయ నాయకుల దగ్గర మోకరిల్లి అడిగినవి,అడగనవి, తెలిసినవి, తెలియనవి అన్ని కూడా చేసి అభాసు పాలు అయితే ఆ మచ్చ అత్యున్నత సేవా పురస్కారాల తీసుకునే ఐఏఎస్ ,

2 లో



## ఏపిలో ఏరోస్పేస్, ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రాలు

**కె.రామ్మోహన్ నాయుడు**

ప్రజా భూమి ప్రతినిధి విశాఖ : ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీ కేంద్రాలను ఏపికి తీసుకు వస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో పలువురు పాల్గని ప్రసంగిం చారు. కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడు మాట్లా డుతూ.. గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోర్టులు, ఎయిర్ పోర్టులు నిర్మాణం అవుతున్నా యని అన్నారు. ప్రస్తుతం 7 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని అన్నారు. దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖ తయారవుతున్నాయని ఏపి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

- మిగతా 2లో..

# అభివృద్ధికి మార్గం పెట్టుబడులు..



**ఆవిష్కరణలు..భాగస్వామ్యాలే**

- గ్లోబల్ బ్రాండ్‌గా అరకు కాఫీ..ఆక్వా, ప్రకృతి సాగులో ఏపీ అగ్రస్థానం
- పరిశ్రమలకు 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధం
- సీఐఐ భాగస్వామ్య సదస్సు తొలి ప్లీనరీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం: పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే అభివృద్ధికి మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు.

## ప్రజల విశ్వాసం మరోమారు రుజువైంది

**పవన్ కల్యాణ్**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : బీహార్ ఎన్నికల్లో విజయంతో ఎన్డీయే, నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరో మారు రుజువైందని జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారత దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన మోడీ తోనే సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని వ్యాఖ్యానించారు.

- మిగతా 2లో..

## యువత వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి


- ఏపీ, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి
- ఆంధ్రప్రదేశ్ ను కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా తీర్చిదిద్దుతాం
- యువత భాగస్వామ్యంతోనే భారతదేశం నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది
- విశాఖపట్నానికి యువతే బ్రాండ్ అంబాసిడర్లు
- ఐటీ కంపెనీలకు భూమి పూజ అనంతరం ఉద్యోగులతో మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం ప్రజా భూమి ప్రతినిధి : ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూస్తోందని.. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఐటీ హిల్స్ లో పలు ఐటీ కంపెనీలకు భూమి పూజ అనంతరం అక్కడి ఐటీ ఉద్యోగులతో లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ ప్రసంగిస్తూ.. అందరూ విశాఖ వైపు చూస్తున్నారు. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి.

2 పేజీలో..



## 21న బంగాళాఖాతంలో అల్పపీడనం!



2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : నవంబర్ 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో నవంబర్ 21 ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

## టిడిపి సైన్యమే చంద్రగిరి బలం







ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి (తురక అమర్నాథ్)

ఆరు మండలాల కమిటీలు ఒకే వేదికపై ప్రమాణస్వీకారం చేయడం టిడిపిలో మరోసారి క్రమశిక్షణ, ఐక్యత, బలమైన కేడర్‌ను స్పష్టంగా చాటింది. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ఎమ్మెల్యే పులివర్తి నాని నేతృత్వంలో పార్టీ శ్రేణులు కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నట్టు వేదిక సందడి తెలిపింది. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టిడిపి శ్రేణులు సమగ్రంగా సిద్ధమవుతున్న సంకేతాలు ఈ సమావేశం ఇచ్చింది.

- దీక్ష...దక్షత..అంకితభావంతో పార్టీ ప్రతిష్ఠను మరింత ఎత్తుకు తీసుకెళ్దాం
- ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపు
- ఆరు మండలాల మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ఘన ప్రమాణస్వీకారోత్సవం

2 లో



వివరాలకు వెళ్తే..చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.

ప్రజాభూమి
శనివారం, నవంబర్ 15, 2025


# సంపాదకీయం

## బీహార్ ఫలితాలు రాహుల్‌కు
# గట్టి గుణపాఠం!



బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారం పర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెల గబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకించడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపో యారు. ఎవరు అధికారం లో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగర్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పకున్న ప్రతిపక్ష మహాగర్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఎ ఛత్రం కింద అయితినే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుమత రాజీకాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయన్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఎలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకు న్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీ యాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణపాఠం కావాలి.

## ఏపిలో ఏరోస్పేస్, ఎయిర్‌క్రాఫ్ట్
# తయారీ కేంద్రాలు



అమరావతి నిర్మాణం, విశాఖ అభివఅద్ధిని సిఎం వేగంగా చేపడుతున్నారని అన్నారు. 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ అభివఅద్ధి చెందడానికి కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్ సహకరిస్తున్నారని అన్నారు. ఏపీకి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని అన్నారు. ఇది ఏపీ పారిశ్రామిక దశాబ్దమని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఏపీలో సీబీఎన్ బ్రాండ్‌తో ప్రగతి పరుగులు పెడుతోందని అన్నారు. వన్ మిషన్, వన్ విజన్ అనే విధానంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు నమ్మకమైన భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ ఉందని అన్నారు. పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుతో పాటు%ా% అతిపెద్ద మార్కెట్‌కు పారిశ్రామికవేత్తలను, కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం చేరువ చేస్తోందని అన్నారు. 550 పారిశ్రామిక పార్కులు ఏపీలో పెట్టుబడుల కోసం సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

## ఇది పశ్చాత్తామా లేక...
# పరివర్తన చెందడమా...?

మొదటి పేజీ తరువాయి

ఐపీఎస్ ఐ ఆర్ ఎస్ జాతికే కళంకితము తెచ్చి పెట్టినట్లు కాదా అన్న ప్రశ్న అటు సివిల్ సర్వీస్ వర్గాల్లో ఇటు సామాన్య ప్రజల్లో ఉత్పన్నమవుతోంది.

ఇదంతా కూడా గత రెండు దశాబ్దాల కాలంలో అత్యున్నతమైన సివిల్ సర్వీస్ అధికారులు అభాసు పాలైన , అవుతున్న వారి తీరును బట్టి చెప్పవలసి వస్తోంది. ఒక సివిల్ సర్వెంట్ అవ్వడానికి కులం, మతం,జాతి అడ్డురాదు కానీ సివిల్ సర్వెంట్ అయ్యాక కులం, మతం,జాతి అనే భేద భావాలు అంట గట్టుకునే దౌర్భాగ్య స్థితిలోకి నెత్తివేయ బడుతున్న తీరు చూస్తే ఇదేనా మన దేశ సార్వభౌమాధికారం కోసం అహర్నిశలు కష్ట పడ్డ తీరు అన్న ఆవేదన అలనాటి పెద్దల నుండి వ్యక్తమవుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో పని చేసిన అత్యంత ప్రతిభ కలిగిన ఐఎఎస్ లు కటకటాల్లోకి వెళ్లారు.బైటికి వచ్చారు.అధికార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇక నవ్యాంధ్రప్రదేశ్ లో రెండవ ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి హయాంలో పనిచేసిన అధికారులు అత్యంత హేయమైన చర్యలు చేసారని లిక్కర్ స్కామ్, అత్యంత పవిత్రమైన ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి లడ్డు కు వాడిన నెయ్యి కల్తీ అయ్యిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న తీరు మరువ ముందే చెప్పుతో కొట్టి గోదానం చేసి అమ్మా నా తప్పు ఒప్పాయిందని గతంలో ఉన్న నానుడి చందాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటే నేనే...నా తరువాతనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఏలుబడి సాగించిన ప్రస్తుత మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ పరివర్తన చెందానని పశ్చాత్తాప ప్రసంగం చూశాక పక్కున నవ్వాలా అయ్యో ఎంత పరిణితి చెందాడని ఆ పలుకులు వినాలో అర్థం కాని పరిస్థితి దాపురించిదని పరి పరి విధాలుగా ప్రజల్లో చర్చ నడుస్తోంది. నేల విడిచి సాము చేసిన చందాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం నే బదిలీ చేసే ఉత్తర్వులు ఇచ్చి,అదే విదంగా అత్యంత భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలు, అధికారులలో సైతం అమ్మో ఈ అధికారం వద్దు అనేలా ఉద్యోగ ఉపాధ్యాయు వర్గాల్లో అలజడి సృష్టించారనే అపవాదు మూటగట్టుకుని ఆ అధికారం పోయాక అయ్యో ఈ పదవి వద్దని అర్ధాంతరంగా స్వచ్ఛంద పదవి విరమణ తీసుకున్న అనేక మాసాలా తరవాత మసాలా కలిపిన చందాన ముత్యపు పలుకులు పలుకుతుతే పక్కున నవ్వి ముక్కున వేలేసుకొంటోంది వెర్రి సమాజం.గత ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడంలో కీలక పాత్ర వహించి ఆనాటి ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు,ఐ ఆర్ ఎస్ అధికారి కాస్ట్ కృష్ణ కిశోర్ ల వ్యవవహారాలలో తప్పు చేసానని పరనింద వేసి పక్కకు తప్పుకుని పరమ పవిత్రంగా ఉండాలని అనుకునే బదులు ఆనాడే ఇది తప్పని పక్కకు ఎందుకు తప్పుకోలేక పోయారో అన్న ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి. మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చి ఉంటె ఆ తప్పులన్నీ నూటికి నూరు శాతం ఒప్పులయ్యేవి.కానీ తాను ఒకటి తలిస్తే దేవుడు ఇంకొకటి తలుస్తాడన్న చందాన అధికారం తారుమారు అయ్యి అనేక మంది జైలు బాట పట్టాక అయ్యో అనాడు వారెవరో చెబితే తప్పు చేశానని తప్పించుకోవడానికి ప్రయత్నించే కార్యక్రమమే ఇదని మేధావి వర్గాలు భావిస్తున్నాయి.ఏది ఏమైనా ఐ ఏఎస్ ల తీరు పట్ల ప్రజల్లో చులకన భావన ఏర్పడిందనేది నిత్య సత్యం గా చెప్పాల్సి వస్తోంది. చూడాలి మరి భవిష్యత్ పరిణామాలు ఎలా ఉండబోతున్నాయనేది.

## యువత వచ్చిన అవకాశాలను
# అందిపుచ్చుకోవాలి



ఏపీ, ఇండియా గర్వపడే విధంగా చేయాలి. ఏపీని కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా తీర్చిదిద్దుతాం. ఈ ప్రయాణంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. హైదరాబాద్ ఈ స్థాయికి రావడానికి 35 ఏళ్ల సమయం పడితే విశాఖ అభివృద్ధికి పదేళ్లు చాలు. మేం అందరం చాలా కష్టపడుతున్నాం. చాలా మంది రాజకీయ నాయకులకు ఒక్క అవకాశమే వస్తుంది. మాకు విశాఖ, అమరావతిని అభివృద్ధి చేసేందుకు రెండు అవకాశాలు లభించాయి. మున్ముందు విశాఖకు అనేక కంపెనీలు తరలివస్తాయి.

**యువత భాగస్వామ్యంతోనే భారతదేశం నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది**

యువత రాష్ట్రంతో పాటు దేశం గర్వపడే విధంగా చేయాలి. ప్రపంచం వికసిత్ భారత్ కోసం పీఎం నరేంద్ర మోదీ గారు విశేషంగా కృషిచేస్తున్నారు. మోదీ గారి నేతృత్వంలో ప్రపంచంలో ఇండియా నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది. దానికి కారణం మీ లాంటి యువతే. విశాఖను ఐటీ కేంద్రగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. వచ్చే పదిహేనేళ్లు మనవే. మన లక్ష్యాన్ని సాధించాలంటే, మనం నమ్ముతున్న అభివృద్ధిని నిజం చేయాలంటే, భారతదేశం నెం.1 ఎకానమీగా ఎదగాలంటే మనలో ప్రతి ఒక్కరికీ ఆ కసి ఉండాలి. ప్రతి ఒక్కరం ఎంతో కష్టపడి పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ కు, భారతదేశానికి గర్వకారణంగా నిలవాలి. అందరూ విశాఖపట్నం బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి. మీలో ప్రతి ఒక్కరూ మీ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలి. ఇక్కడికి వచ్చే తెలుగు ప్రజలు, భారతీయులు.... ఈ అద్భుతమైన కొత్త కంపెనీల్లో పనిచేయబోతున్న వారందరినీ ఆత్మీయంగా స్వాగతించాలి. విశాఖపట్నం పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలి. మన నగరం దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలవాలి. దానికోసం మన వంతు కృషి చేయాలన్నారు.

# టిడిపి సైన్యమే చంద్రగిరి బలం

మొదటి పేజీ తరువాయి



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ రాజన్, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇటీవలి కాలంలో మరణించిన నాయకులు, కార్యకర్తల స్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షుల చేత పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తానని ప్రమాణస్వీకారం చేయించారు.పార్టీ క్రమశిక్షణ, నిస్వార్థ సేవ, అవినీతి–అక్రమాలకు దూరంగా ఉండి పార్టీ ప్రతిష్టను పరిరక్షించే దిశగా అంకితభావంతో పనిచేయాలని నేతలు ఈ సందర్భంగా బాధ్యతలు అప్పగించారు.

**టిడిపికి బలం కార్యకర్తలే... యువతే మూలస్తంభం :ఎమ్మెల్యే పులివర్తి నాని**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపికి బలంగా నిలబెట్టేది కార్యకర్తలే అని, యువత పార్టీ మూలస్తంభమని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో తన విజయం వెనుక ప్రతి కార్యకర్త కృషే ప్రధానమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తారని తెలిపారు.

**దేశంలో సైన్యం లాంటి పార్టీ టిడిపే : తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ%ా% దేశంలో ఎక్కడా లేని విధంగా క్రమబద్ధమైన సైన్యం లాంటి పార్టీ టిడిపి అని భావవ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో చంద్రగిరి నియోజకవర్గంలో 43 వేల ఓట్ల మెజారిటీ రావడం కార్యకర్తల సేవకు నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో చంద్రబాబు, లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా నడుపుతున్నారని తెలిపారు. గూగుల్ డేటా వంటివి రాష్ట్రానికి తెచ్చి ఉద్యోగావకాశాల పథం వేస్తున్నది చంద్రబాబు దూరదృష్టే అని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నాని, తుడా కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్‌లా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఆరు మండలాల్లోనూ టిడిపి జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, ఆరు మండలాల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మార్గం
# పెట్టుబడులు..

**ఏపీ ప్రకృతిసాగులో అగ్రస్థానం... పర్యాటక రంగంలో పెట్టుబడులకు అనుకూలం**

ఆర్గానిక్ ఉత్పత్తిగా అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగిందని, ఆక్వా ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయంలోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. 'ఖనిజాలు, రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో కొత్త టెక్నాలజీలతో పని చేసే సంస్థలతో భాగస్వాములయ్యేందుకు ఏపీ సిద్ధంగా ఉంది. ఏపీలోని సుదీర్ఘ తీరప్రాంతం, గండికోట, అరకు లాంటి ప్రకృతి అందాలు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అనుకూలమైన ప్రదేశాలు. అలాగే కొత్తగా భారతీయ రుచులకు సంబంధించిన రంగాల్లోనూ విస్తృత అవకాశాలు వినియోగించుకోవచ్చు. ఏపీలోని వివిధ ప్రాంతాల్లోని సంప్రదాయాలు, చేతివృత్తులను ప్రోత్సహించేందుకు ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. డేటా లేక్, రియల్ టైమ్ డేటా ద్వారా త్వరితగతిన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. సాంకేతికత సాయంతో అతి తక్కువ నష్టంతోనే ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కుంటున్నాం. నూతన ఆవిష్కరణలు, యువతకు నైపుణ్యాల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు.



**అందుబాటులో 50 వేల ఎకరాలు**


ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు, ప్రాజెక్టుల ఏర్పాటు కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ అందుబాటులో ఉంచామని సీఎం చంద్రబాబు అన్నారు. మానవాళి సంక్షేమం కోసం అంతా కలిసి పనిచేద్దామని దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ మళ్లీ విజయం సాధించిందని, ఎన్డీఏపై నమ్మకం ఉంచిన ప్రజలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సుకు ఆర్మేనియా, సింగపూర్, మారిషస్, నేపాల్, అంగోలా, వెనిజులా దేశాలకు చెందిన మంత్రులు యూఎన్ఓ ప్రతినిధులు కూడా హాజరయ్యారు.



## ప్రజల విశ్వాసం
# మరోమారు రుజువైంది

ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి అభినందనలు తెలిపారు. బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీష్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర వాసులకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. బీహార్‌లో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరిచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకువెళ్లారని కితాబిచ్చారు. ఈ విజయానికి కృషి చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా , బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు చెప్పారు. ఉప ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# 21న
## బంగాళాఖాతంలో అల్పపీడనం!



ఇది వాయుగుండంగా మారే అవకాశం తక్కువగా ఉందని వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం దీని ప్రభావంతో ఈనెల 24, 25, 26, 27 తేదీల్లో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని పేర్కొంది. అల్పపీడనంపై రానున్న రోజుల్లో మరింత స్పష్టత రానున్నట్లు తెలిపింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపిఎస్డిఎంఎ సూచించింది.

## పంజాబ్ తర్న్ తరణ్ ఉప ఎన్నికల్లో ఆప్
# విజయం

చంఢగీఢ్ : బీహార్ ఎన్నికలతోపాటు వివిధ రాష్ట్రాల్లో 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరిగాయి. పంజాబ్‌లోని తర్న్ తరన్ నియోజకర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఆమ్‌ఆద్మీ పార్టీ విజయం సాధించింది.ఈ నియోజకవర్గానికి ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు తన ప్రత్యర్థి శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) అభ్యర్థి సుఖ్వీందర్ కౌర్ రంధ్వాపై 12,091 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ రాష్ట్రంలో ఆప్ పార్టీనే అధికారంలో ఉంది.





# విశాఖపట్నం సీఐఐ సమ్మిట్ సక్సెస్ పై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

## విశాఖపట్నం సీఐఐ సమ్మిట్ లో టూరిజం స్టాల్ ను సందర్శించి ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్



విశాఖపట్నం ప్రజాభూమి ప్రతినిధి

విశాఖ సీఐఐ సమ్మిట్ కు అద్భుత స్పందన వచ్చిందని, కూటమి ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో దాదాపు 70కి పైగా దేశాల నుండి ప్రతినిధులు వచ్చారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐఐ సమ్మిట్ సక్సెస్ పై హర్షం వ్యక్తం చేశారు. సీఐఐ సదస్సు ద్వారా విశాఖ, అమరావతి, తిరుపతిలో పర్యాటక రంగంలో పెట్టుబడులు రానున్నాయని, పర్యాటక రంగంలో దాదాపు 100 అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నామని వెల్లడించారు. సీఐఐ సమ్మిట్ లో భాగంగా టూరిజం స్టాల్ ను మంత్రి కందుల దుర్గేష్ సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టూరిజం స్టాళ్ల వివరాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం



ఎండీ ఆమ్రపాలి, టూరిజం అధికారులు మంత్రి దుర్గేష్ కి వివరించారు. రాష్టంలో ఎక్కడెక్కడ ఏయే పర్యాటక ప్రాంతాలున్నాయో తెలుసుకునేలా టచ్ క్యూ యోస్ మెషిన్ ను మంత్రి దుర్గేష్ ప్రారం భించారు. టెక్నాలజీ ద్వారా పర్యాటకులకు అరకు, గండికోట తదితర పర్యాటక గమ్యస్థానాల అనుభవాలను, సాహస పర్యాటక అనుభవాలను అందించే మెషిన్ ను ప్రారంభించారు. లేపాక్షి హస్త కళలు, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఏపీ క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఖాదీ వస్త్రాలను పరిశీలించి తయారీ విధానం తెలుసుకున్నారు.అరకు కాఫీని టేస్ట్ చేసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా ప్రమోషన్స్ కల్పిస్తున్నామని వెల్లడించారు. బీన్ బోర్డు నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఇండియన్ ఫస్ట్ రోబోటిక్ కేఫ్ ను పరిశీలించి, రోబో పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రీ టూ బార్ చాక్లెట్, ఇంటర్నేషనల్ చాక్లెట్ సెలూన్, కోకోనట్ కేఫ్ సందర్శించి కొబ్బరితో తయారైన సంబంధిత తిను బండారాలను టేస్ట్ చేసారు. మంగళగిరి, పెడన, వెంకటగిరి, ఉప్పాడ, ధర్మవరం, చీరాల తదితర 34 చేనేత వస్త్రాలను పొందుపరిచిన స్టాల్ సందర్శించారు.విభిన్న పర్యాటక ప్రక్రియలను పరిచయం చేస్తూ అన్ని పర్యాటక విభాగాలను సద్వినియోగం చేసుకుంటున్నామని, అన్ని వర్గాల వారికి అందుబాటులో పర్యా టకం ఉంటుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటక రంగం బాగుంటే ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి జరుగుతుందన్నారు.కైలాసగిరి పై త్రిశూల్ ప్రాజెక్టును త్వరలోనే అందుబాటులో తీసుకొస్తామని, దేశంలోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి ని త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.గత ప్రభుత్వం పర్యాటక రంగాన్ని కుదేలు చేస్తే తాము తిరిగి పునరుద్ధరిస్తున్నామన్నారు.విశాఖ సిఐఐ సమ్మిట్ పర్యాటక రంగానికి వేలాది కోట్ల పెట్టుబడులు తీసుకొస్తుందని ఆశిస్తున్నమని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వ తీరుతో నమ్మకం కోల్పోయిన పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదాతో పునరుత్తేజం వచ్చిందని,. నూతన పర్యాటక పాలసీపై ఇన్వెస్టర్స్ ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. త్వరలోనే పర్యాటక రంగం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని భావిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ప్రత్యేక శ్రద్ధతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గడిచిన 15 నెలల కాలంలో పర్యాటక రంగంలో దాదాపు 12 వేల కోట్లు పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. సమ్మిట్ లో భాగంగా మంత్రి దుర్గేష్ కేంద్రమం త్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస్ వర్మలతో పాటు సహచర మంత్రులైన నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనిత, సవిత, సంధ్యారాణి, భరత్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులను కలిశారు.

# గిరిజన రైతుల సంక్షేమ దిశగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలు లో శుక్రవారం పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలు పులివెందు ల,చక్రాయపేట,వేంపల్లి,వేముల,లింగాల మండలా లకు సంబంధించిన గిరిజన గ్రామాల రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కేంద్రంలో ని టెక్నికల్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దుబిడ్డ అయినా మరియు స్వతంత్ర సమరయోధుడు అయినటు వంటి బిర్సా ముండా వారి పేరు మీదుగా కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభి వృద్ధి పథకాన్ని రూపొందించి అన్నారు. గిరిజన ప్రాంతంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం, వ్యవసాయం సమగ్రంగా అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 2వ తేదీన ఈ పథకానికి రూపకల్పన చేయడం జరిగిందన్నా రు. ఇందులో భాగంగా గిరిజన ప్రాంత ప్రజలను, రైతులను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఆయా గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులువిద్యా , వైద్యము, వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకానికి రూపకల్పన చేశారని ఆయన గిరిజ న రైతు ఉద్దేశించి తెలిపారు .అదేవిధంగా ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామాలలో రైతులు పండిం చే వివిధ రకాల పంటలు , వాటి యాజ మాన్య పద్ధతులు అధిక దిగుబడి సాధించడానికి కావాల్సి న



మెలకువల ను వారికి వివరించారు .పంటల సరళి సమగ్ర సస్యరక్షణ విధానాలను ఆధునిక వ్యవసాయ పద్ధతులను జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కృష్ణప్రియ గిరిజన రైతులను ఉద్దేశించి క్లుప్తంగా వివరించారు .ఈ కార్యక్రమంలో పులివెం దుల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతూ గిరిజన రైతుల అభ్యు న్నతి కొరకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా రానున్న కాలంలో రైతులకు వివిధ రకాల సబ్సిడీ యూనిట్లు ఎరువు లు, పురుగుమందులు అదేవి ధంగా విత్తనాలను ఇచ్చే కార్యక్రమానికి నాంది కాబోతుందని ఆ యన తెలిపారు. రానున్న కా లంలో గిరిజన ప్రాంత రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా వివిధ రకాల పనిముట్లు ఇచ్చే అవకా శాలు ఉన్నాయని వీటిని సద్విని యోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావా లని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ రం గంలో గిరిజన రైతు బిడ్డలు ఆదర్శంగా నిలవా లని గిరిజన రైతులను ఉద్దేశించి ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారులు శివశంకర్ రెడ్డి, చెన్నారెడ్డి, రమేషు, ఓబులేసు, చంద్రశేఖర్ రెడ్డి , టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, రైతు సేవ కేంద్రాల సిబ్బంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యం



## తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

## జగ్గయ్యపేటలో అట్టహాసంగా టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

జగ్గయ్యపేట, ప్రజా భూమి ప్రతినిధి

జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన తాగునీటి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గంలో ఉద్యోగ ఉపాధి రంగాల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని ఉక్కుకళావేదిక వద్ద టిడిపి మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, వార్డు, గ్రామ, అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యఅతిథిగా విచ్చేశారు._నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ, ప్రజల సేవనే ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అందరూ టిడిపి వ్యవస్థాపకులు మహానేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకరించడంతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఇటీవలే విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ గా నియమితులైన జొన్నలగడ్డ గ్రామానికి చెందిన మన్నే కళావతి , విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కర్రి శేషగిరిరావు (చిన్న) , వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన చిల్లకల్లు గ్రామానికి చెందిన తాళ్లూరి పార్వతి ని ఎమ్మెల్యే రాజగోపాల్ శాలువాతో సత్కరించి, అభినందించారు.ఈ సందర్భంగా జరిగిన సభలోఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ*నియోజకవర్గంలోని ప్రతి కమిటీ సభ్యుడు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల్లోని ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సాధికార సారధుల నుంచి బూత్ స్థాయి వరకు ప్రతి నాయకుడు సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. గ త కమిటీల సభ్యులు ఎంతో కష్టపడి నియోజ క వ ర్గానికి మంచి మెజారిటీ తీసుకువ చ్చార ని పేర్కొంటూ, కొత్త కార్యవర్గం కూడా అదే తీరులో పార్టీ బలోపేతానికి శ్రమించాలని కోరారు.టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని, పదవులు పొందిన నాయకులు బాధ్యతతో పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% విజయాలు సాధించాలనే లక్ష్యంతో గ్రామ, వార్డు, బూత్ స్థాయిలో శక్తివంతమైన బృందాలను ఏర్పరచాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు , యువ నేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలు కేవలం కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా రాష్ట్ర నాయకుడు నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, యువ నాయకుడు నారా లోకేష్ ఆధునిక ఆలోచనల వల్లే సాధ్యమవుతున్నాయని అన్నారు. పరిశ్రమల పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు, గ్రామీణాభివృద్ధి—ఇవి అన్నీ ఈ నాయకత్వం వల్లే రాష్ట్రానికి చేరువవుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన తాగునీటి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని వేదాద్రి ఎత్తిపోతల పథకం పైపులైన్ల నిర్మాణం చేపట్టనున్నామని, పోలంపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు నిధులు మంజూరు కు కృషి చేస్తున్నట్టు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలో తాగునీటి అవసరాల కోసం 70 కోట్లు నియోజకవర్గంలో గ్రామాల్లో మంచినీటి సరఫరాకు జలజీవన్ ద్వారా 70 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు.గ్రామ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ప్రజలతో ఉండాలని, పార్టీకి తమ వంతు పాత్రను నిజాయితీగా నిర్వర్తించాలని కమిటీ సభ్యులకు సూచించారు.




ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, నేతలుముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతారామయ్య, ధూళిపాళ్ల లక్ష్మణరావు, యానాల గోపీచంద్, గింజుపల్లి రమేష్, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, తోట నాగమల్లేశ్వరరావు, కౌన్సిలర్స్ సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు,ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు మరియు నాయకులు సయ్యద్ అన్వర్, గజ్జి కృష్ణమూర్తి, చిట్టూరి సుభాష్, కాకాని శ్రీనివాసరావు, జిల్లేపల్లి సుధీర్ బాబు, తాటి రామారావు, కృష్ణవేణి, రజిని, కోటేశ్వరి, ఇస్లావతు శ్రీను నాయక్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అట్టహాసంగా యువ నేత సామినేని ప్రశాంత్ బాబు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను, విమల భాను తదితర నేతలు

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను రెండవ కుమారులు సామినేని ప్రశాంత్ బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు. ప్రశాంత్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసంలో అభిమానులు నేతలు కార్యకర్తలు సమక్షంలో ప్రశాంత్ బాబు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను లు పాల్గొని ప్రశాంత్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్ర శాంత బాబుకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. విమల భాను ఆధ్వర్యంలో అన్న సమారాధన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామి నేని ఉదయభాను, విమలభా నుల కుమారుడు సామినేని ప్రశాంత్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సామినేని విమలాభాను పట్టణంలోని ఆనంద సాయి ఆలయంలో అన్న సమారాధన నిర్వహించారు. ప్రశాంత్ జన్మదినాన్ని పురస్కరించుకొని విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను ఆనంద సాయి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనం తరం పేదలకు అన్న సమారాధనను నిర్వహించి విమల భాను స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు.



# తపాలా శాఖ కీలక నిర్ణయం ప్రతి గ్రామంలో ఒక బ్యాంకు ఏర్పాటు


అమరావతి ప్రజాభూమి ప్రతినిధి




తపాలా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఒక బ్యాంకు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని ద్వారా ప్రజలకు బ్యాంకు సేవలు మరింత చేరువ అవుతాయని తపాల శాఖ భావిస్తోంది.పోస్టల్ డిపార్ట్‌మెంట్ స్థాపించబోయేది ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్(ఐపీపీబీ)లు. వీటి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు తపాల బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటికే పలు పట్టణాల్లోని ప్రధాన పోస్టాఫీసుల్లో, గ్రామాల్లోని సబ్, బ్రాంచి పోస్టాఫీసుల్లో బ్యాంకుల మాదిరి సేవలు అందిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే త్వరలోనే వీటిని అన్ని గ్రామాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. అందుకే ప్రతి గ్రామంలో ఒక బ్యాంకు ఏర్పాటు చేసేందుకు రెడీ అయ్యింది.పోస్టాఫీస్ బ్యాంకులో మీకు అకౌంట్ కావాలంటే.. మీరు సమీపంలోని పోస్టాఫీస్‌కు వెళ్లి.. మీ ఆధార్ కార్డ్, మొబైల్ నంబర్ చెప్పి.. రూ.250 చెల్లిస్తే బ్యాంకు తాఖా తెరుస్తారు. ఆ తర్వాత మీకు ఒక క్యూఆర్ కార్డు ఇస్తారు. మీకు అవసరమైనప్పుడు పోస్టాఫీసుకు వెళ్లి ఈ క్యూఆర్ కార్డును వినియోగించి నగదు లావాదేవీలు చేసుకోవచ్చు. దీనిపై మీరు మొబైల్ బ్యాంకింగ్ సేవలు కూడా పొందవచ్చు. ఇందుకోసం మీరు మీ మొబైల్లో.. అకౌంట్ నంబర్, కస్టమర్ ఐడీ, ఫోన్ నంబరు, నాలుగు అంకెల పిన్‌ను ఎంటర్ చేసి.. మొబైల్ బ్యాంకింగ్ సేవలను కూడా పొందవచ్చు.పోస్టల్ బ్యాంకులు అందిస్తోన్నసేవలు...ఐపీపీబీ అనేది పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సేవలందిస్తోన్న ప్రభుత్వ యాజమాన్య పేమెంట్స్ బ్యాంకు. దీనిలో ఖాతా తెరవడం ద్వారా.. మిగత ప్రభుత్వ బ్యాంకుల మాదిరే.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న తల్లికి వందనం, వాహన మిత్ర, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలతో పాటుగా డిజిటల్ ఆర్థిక సేవలను కూడా సులభంగా పొందవచ్చు.ఈ బ్యాంకులో ఖాతా తెరవడం ద్వారా డబ్బును జమచేయడం లేదా విత్ డ్రా చేయడం కూడా చేయవచ్చు. అలానే ప్రధాన తపాల శాఖలు, సబ్ పోస్టాఫీసుల్లో రోజుకు రూ.2 లక్షల వరకు అలానే తపాలా కార్యాలయాల్లో రూ.25 వేల వరకు లావాదేవీలు నిర్వహించవచ్చు. అలానే ఈ ఐపీపీబీ అకౌంట్‌ను పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాకు లింకప్ చేసుకుంటే ఇంటి వద్ద నుంచే అన్న సేవలు పొందవచ్చు. డబ్బులు డ్రా చేసుకోవాలంటే.. మీకు సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లాల్సి ఉంటుంది.ఈ బ్యాంకు ఖాతా ద్వారా మీరు కరెంట్, గ్యాస్, నీటి బిల్లులు చెల్లిండమే కాక.. మొబైల్ రీఛార్జి, డీటీహెచ్ బిల్లు, ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా చెల్లించవచ్చు. అదే పింఛన్ తీసుకునే వారు అయితే ప్రతి సంవత్సరం లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది. దీని ద్వారా వేరే బ్యాంకుల్లో ఉన్న నగదును కూడా రోజుకు రూ.10 వేల చొప్పున తీసుకోవచ్చు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భం గా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బాలల దినోత్సవం ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి కేక్ ని ఉపాధ్యాయులు కట్ చేశారు.ప్రధానోపాధ్యాయులు వెంకట నాయు డు మాట్లాడుతూ నెహ్రూ కి పిల్లలంటే చాలా మక్కువ అని అందువల్ల అయన జన్మదినం పురస్కరించుకొని బాలలదినోత్సవం జరుపుకొంటున్నా రని తెలియచేసారు.

ఎక్కడ అయితే అందం, ఆనందం, ఆహ్లాదం, ఆప్యాయత, అద్భుతం, ఆలోచన లు ఉన్నాయో అక్కడ పిల్లలు ఉంటారని ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర లు తెలియచేసారు. అనంతరం నెహ్రూ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయుడు, సరోజ వాణి, రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, సూరుడు నాయక్, విజయలక్ష్మి, మధుసూదన్ రెడ్డి, నాగరాజు నాయక్, వల్లి సాబ్, శ్రీనివాసులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమ గోదావరి

4

శనివారం 15 ,నవంబర్ 2025


## 126 రకం వరి విత్తనం సాగుకు అనుమతివ్వాలి

-పోతునూరులో జరిగిన రైతుల సమావేశం డిమాండ్.




ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

రబీకి 126 రకం వరి విత్తనం సాగుకు అనుమతి ఇవ్వాలని, 126 వరి విత్తన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం పోతునూరులోని రైతు సేవా కేంద్రం సమీపంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ రబీలో అధిక దిగుబడి నిచ్చే వరి విత్తనం 126ను సాగు చేయవద్దు.. ప్రభుత్వం కొనుగోలు చేయదని అధికారులు ప్రచారం చేయడంతో ప్రత్యామ్నాయంగా మరో విత్తనం లేక అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఖరీఫ్ పంట తుఫాను కారణంగా పంట దెబ్బతిని కౌలు రైతులు, రైతులు నష్టపోయారని చెప్పారు. తక్కువ కాల పరిమితిలో సాగు అయ్యే 126 రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయంగా మరో విత్తనం లేకుండా రైతులు సాగుకు మొగ్గు చూస్తే విత్తనం 126ను సాగు చేయవద్దని చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. 126 రకం వరి విత్తనం సాగుకు అనుమతి ఇచ్చి ఆ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గండి రాజా, పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## కొవ్వలి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ కొవ్వలి నందు బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. జవహర్ లాల్ నెహ్రు జీవిత విశేషాలను ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ మరియు సోషల్ టీచర్ ఆర్ వి వి సత్యనారాయణ విద్యార్థులకు తెలియజేశారు. స్వతంత్ర పోరాటంలో నెహ్రు పాత్ర, స్వాతంత్రం వచ్చిన తదుపరి ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవను తెలియ చేశారు. పంచవర్ష ప్రణాళికలను ఏర్పాటు చేసి ప్రాజెక్ట్ లను నిర్మాణం చేసి లక్షలాది ఎకరాలకు నీరు అందించి ఆహార ధాన్యాల దిగుబడిలో స్వయం సమృద్ధిని సాధించిన తీరు, అలాగే ఉక్కు కర్మాగారాలను స్థాపించి పారిశ్రామికీకరణను ఏవిధంగా ముందుకుతీసుకొని వెళ్ళారో అలాగే ఐఐటి లను స్థాపించి దేశంలో ఉన్నత విద్యను ఏవిధంగా ముందుకు తీసుకొని వెళ్ళారో,అలీన విధానం ద్వారా ఇతర దేశాలతో ఏవిధంగా విదేశాంగ విధానాన్ని అవలంబించారో చక్కగా విద్యార్థులకు వివరించారు.

## గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

-ప్రధానోపాధ్యాయులు వేదుల జనార్ధన్



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, అది పుస్తక పఠనం.. ద్వారానే జ్ఞాన సము పార్జన సాధ్యమని,, అందుకే నేటి విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని,.. వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్దన రావు పిలుపునిచ్చారు. భారత తొలి ప్రధాని, నవభారత నిర్మాత పండిట్ జవహర్లాల్ నెహ్రూ యొక్క ఆశయాలను స్ఫూర్తి గా తీసుకోవాలని కోరారు. నేడు జీలుగుమిల్లి శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం, జాతి నేత పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136 వ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో తొలుత జవహర్లాల్ నెహ్రు చిత్రపటానికి రాచన్నగూడెం హిందీ ఉపాధ్యాయులు టి వెంకటేశ్వరరావు , గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి గణిత ఉపాధ్యాయురాలు టి లక్ష్మి పుష్ప మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులచే "జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతిజ్ఞ"ను జీలుగుమిల్లి శాఖ గ్రంథాలయ అధికారి ఎస్ రామలక్ష్మి చేయించారు. ఈ కార్యక్రమంలో కామయ్యపాలెం గ్రంధాలయ వాలంటీర్ మంచినీళ్ల శ్రీనివాసు, ఉపాధ్యాయులు టి వెంకటేశ్వరరావు, టి లక్ష్మి,.. తదితరులు పాల్గొనగా, శాఖ గ్రంథాలయ అధికారి ఎస్ రామలక్ష్మి కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోలీసు వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడపబడుతున్న

## పెట్రోల్ బంకు సిబ్బందికి యూనిఫాం అందించిన జిల్లా ఎస్పీ

ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పోలీస్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న హిందూస్తాన్, భారత్ పెట్రోలియం బంకులలో పనిచేస్తున్న సిబ్బందికి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,యూనిఫామ్స్ పంపిణీ చేశారు.ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పెట్రోల్ బంకులలో విధి నిర్వహణ చేస్తున్న ఉద్యోగులకు కొత్త యూనిఫామ్‌లను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ బంక్ సిబ్బంది సంక్షేమ కోసం మాట్లాడుతూ, అధికారులకు ముఖ్యమైన సూచనలు ,ఆదేశాలు ఇచ్చారు. బంకుల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికీ భద్రత కల్పించే ఉద్దేశ్యంతో గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఉద్యోగులకు కల్పించే ఇతర వెల్ఫేర్ విషయాలలో ఎలాంటి




లోటుపాట్లు లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు.మెరుగైన సేవలందించాలని సూచన జిల్లా ఎస్పీ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో విధి నిర్వహణ చేసే సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని, వినియోగదారులతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవాలని సూచించారు.కస్టమర్లకు మెరుగైన సేవలను, నాణ్యతను అందించడంలో ఏమాత్రం రాజీ పడకూడదని తెలిపారు.వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందించినటువంటి ఉద్యోగులను తప్పకుండా ప్రోత్సాహకాలతో సత్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.పోలీస్ వెల్ఫేర్ బంక్ సిబ్బందికి యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో ఏఆర్ ఆర్ఐ సతీష్, ఏ ఆర్ ఆర్ ఎస్ ఐ రవీంద్ర, పెట్రోల్ బంకులో ఉద్యోగ నిర్వహణ చేస్తున్నటువంటి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## జీవీఎస్వీఆర్ మున్సిపల్టీ వీఎస్వీఆర్ మున్సిపల్ స్కూల్లో బాలల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్టీ వీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయిన రాయపూడి భవానీ ప్రసాద్ అధ్యక్షతనజాతీయ బాలల దినోత్సవాన్ని కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సంగినీడివెంకట రంగారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉద్దేసించే మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 నుంచి జరుపుతున్నారునీ. పిల్లల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమకు గుర్తుగా దీనిని నిర్వహిస్తున్నారు. పిల్లలే దేశానికి నిజమైన బలం, భవిష్యత్తు అని నెహ్రూ భావించారు. 1964లో ఆయన మరణానంతరం.. నెహ్రూ వారసత్వాన్ని, పిల్లల విద్య, సంక్షేమం కోసం ఆయన చేసిన జీవితకాల అంకితభావాన్ని గౌరవించటానికి భారత ప్రభుత్వం నవంబర్ 14ని బాలల దినోత్సవంగా అధికారికంగా



ప్రకటించింది.బాలల దినోత్సవం ప్రాముఖ్యత పిల్లలపై ప్రేమ, సంరక్షణ, అభివృద్ధికి అవకాశాలు ఇవ్వడంతో పాటు.. పిల్లల మనస్సులను పెంపొందించుకోవాల్సిన ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ఒక దేశ పురోగతి పిల్లల చేతుల్లోనే ఉందని.. వారి విద్య, శ్రేయస్సు చాలా ముఖ్యమని బాలల హక్కులు, విద్య, సమానత్వం, దుర్వినియోగం, బాల కార్మికుల నుంచి రక్షణ వంటి ముఖ్యమైన సమస్యలను దీనిలో భాగంగా పిల్లలు చదువుకోవడానికి, వారిలోని క్రియేటివిటీని ప్రోత్సహించడానికి, వారు అభివృద్ధి చెందడానికి అవసరమైన, సురక్షితమైన సహాయక వాతావరణాన్ని ఇవ్వడంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తారనీ. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు. బిస్కెట్లు పంపిణీ చేయడమైనది. బడి తోటలో పండిన అరటి పండ్లను శుభదిన్ భోజనంలో వడ్డించడమైనది. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. రోజా. లీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి

దెందులూరు బిఆర్ ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో డయాబెటిస్ డే



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో డయాబెటిస్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని ఎం ప్రసన్న మాట్లాడుతూ డయాబెటిస్ ను షుగర్ వ్యాధి లేదా మధుమేహం అని కూడా అంటారు. మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ఒక దీర్ఘకాలిక వ్యాధి .శరీరం ఆహారం నుండి వచ్చిన గ్లూకోజును శక్తి కోసం ఉపయోగించుకోవడానికి అవసరమైన ఇన్సులిన్ అనే హార్మోన్ ను సరిగా ఉత్పత్తి చేయనప్పుడు లేదా ఉపయోగించుకోనప్పుడు ఈ వ్యాధి వస్తుంది. ఇది గుండెపోటు, పక్షవాతం ,చూపు కోల్పోవడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నియంత్రణకు చక్కెర పానీయాలు, స్వీట్లు, చక్కెర కలిసిన ఆహార పదార్థాలను తగ్గించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఇన్సులిన్ ప్రభావం పెరుగుతుంది అని వివరించింది. విద్యార్థులు క్లోమం గ్రంధి యొక్క నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు అభినవ దేవాలయాలు

జడ్పీచైర్మన్ ఘంటా పర్సన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

గ్రంధాలయాలు అభినవ దేవాలయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్. శేఖర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాల వంటివని అన్నారు. విజ్ఞానాన్ని పెంచే జ్ఞాన గనులు పుస్తకాలని అభివర్ణించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంట మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అప్పుడే విద్యావంతులు విజ్ఞానవంతులైన పౌరులుగా ఎదుగుతారని ఆయన సూచించారు. అలాగే జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ భవనాన్ని నిర్మించేందుకు కృషిచేస్తామని ఎమ్మెల్యే చంటి హామీ ఇచ్చారు. తొలుత కళారత్న పార్వతీ రామచంద్రన్ శిష్యబృందం చేసిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీని, ఎమ్మెల్యే బడేటి చంటిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్. విజయ్ కుమార్, వయోజన విద్య ఉప సంచాలకులు జి.సిహెచ్ ప్రభాకర్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, సీనియర్ అసిస్టెంట్ ఎల్. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మనంపాడులో కామినేని శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు గ్రామములో ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు వరి పొలాల్లో వాడే స్ప్రే మెషిన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు రైతులు అధైర్య పడవద్దు ఇప్పుడు వున్నది కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గతంలో మొలకోచ్చిన బియ్యం కొని రైతుకు నష్టం కలగకుండా చుసిన ఘనత ఈ



ప్రభుత్వానిది అని అన్నారు. మిల్లర్స్ అందరూ ధాన్యం కొనుగోలుకు సహకరించాలని మిలర్స్ మరియు అగ్రికల్చరల్ అధికారులు రైతుల వద్ద సహనంతో మెలగాలని దురుసుగా ఉండవద్దని తెలిపారు. అన్నదాత అని పిలుచుకునే రైతును రాజుల చూడాలని అన్నారు. అనంతరం ధాన్యం లోడ్ ట్రాక్టర్ ను రైతులతో మరియు NDA నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రానికి స్వయంగా కామినేని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో NDA నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లను

## ప్రీ స్కూల్ పిల్లలతో బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు

అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలో విలీనం ఆపాలని సిఐటియు అనుబంధం అంగన్వాడి యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు కొంగ నాగలక్ష్మి అన్నారు శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కునూరు మండలం లోని మారేడుబాక ఉప్పేరు అమరవరం పెదరాయ గూడెం కుక్కునూరు సచివాలయంలో అంగన్వాడీలు సిఐటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా కుక్కునూరు ప్రాజెక్ట్ అధ్యక్షులు నాగలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని ఈ కారణం చూపి అంగన్వాడీ సెంటర్లను విలేనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. అంగన్వాడి సెంటర్లలో ప్రీస్కూల్ బలోపేతం చేయాలంటే మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో నమోదు అయ్యేవిధంగా చూడాలని అంగన్వాడి సెంటర్ లోనే ఉండే



విధంగా ప్రవేట్ కాన్వెంట్లకు కూడా జీవో ఇవ్వాలని ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని మెనూ క్వాలిటీని పెంచాలని ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్ టై బెల్ట్ బూట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు అంగన్వాడి పిల్లలకు ఇచ్చే మెనూ బియ్యం 75 గ్రాములు పప్పు 15 గ్రాములు ఆయిల్ ఐదు గ్రాములు ఇస్తున్నారు క్వాంటిటీని పెంచాలి ప్రీ స్కూల్ పిల్లలకు గుడ్లు పాలు భోజనం 12 30 గంటలకే పూర్తి అవుతుంది. పిల్లలందరూ సాయంత్రం నాలుగు గంటల వరకు సెంటర్లోనే ఉంటున్న సందర్భంగా బిస్కెట్స్ అందించాలని అంగన్వాడి సెంటర్లను ప్రీస్కూల్ పిల్లలతో బలోపేతం చేయాలని అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించరాదని తెలిపారు ఆన్లైన్లో వర్క్ తగ్గించాలని ప్రీస్కూల్ పిల్లలకి తల్లికి వందనం అమలు చేయాలని ఎస్ఆర్ఎస్ రద్దు చేయాలని మెనూక్వాంటిటీ పెంచాలని నాగలక్ష్మి కోరారు ఈ ధర్నాలో అంగన్వాడీలు అన్నపూర్ణ కారం వందన రమాదేవి ప్రభామని వీణ దుర్గ లక్ష్మీకాంత భవాని ఆర్వి రమణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలతో మీడియాతో చింతలపూడి ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తి చేస్తాం శనివారం కలెక్టర్ కార్యాలయంలో అన్ని రోడ్లు పూర్తి చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నం ఎమ్మెల్యే దేవులపల్లి నుంచి జంగారెడ్డిగూడెం వరకు రోడ్డు పనులు ప్రారంభిస్తున్నాం ఎమ్మెల్యే త్వరలోనే పెండింగ్లో ఉన్న బ్రిడ్జి పనులను పూర్తి చేస్తాం నియోజకవర్గంలో గ్రంథాలయ కమిటీలు నేటితో పూర్తయ్యాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాం ప్రభుత్వ ఆదేశాలతో నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నాం జంగారెడ్డిగూడెంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ జంగారెడ్డిగూడెం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపడుతోందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు శుక్రవారం జంగారెడ్డిగూడెం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు అనంతరం మీడియా సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాలను




అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు

## గోమాంసం ఎక్సపోర్ట్స్ పై సీబీఐ విచారణ చేయించాలి

-వైసీపీ ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి బడుగు బాలాజీ

ప్రజా భూమి ప్రతినిధి-ఉండి



విశాఖపట్నంలో ఒక గోడౌన్లో దొరికిన గోమాంసం నిల్వలపై సీబీఐ విచారణ జరిపించాలని వైసీపీ ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి బడుగు బాలాజీ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీబీఐ విచారణ చేయించమని కేంద్ర హొంశాఖకి లేఖరాయాలని కోరారు సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నం, తణుకు లో బయటపడిన గోమాంసం ఎక్సపోర్ట్స్ పై స్పందించాలని కోరారు. గోమాంసం ఎక్సపోర్ట్స్ చేస్తున్న నీచులను దుండగులను రాజకీయాలకు పార్టీలకు,మతాలకు అతీతంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

# అన్ని శాఖల భాగస్వామ్యం, సమన్వయం ఎంతో కీలకం

**కలెక్టర్ అర్.మహేష్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

జిల్లాలో ప్రముఖ దేవాలయాలలో భక్తుల రద్దీ నియంత్రణ, దైవ దర్శనానికి క్యూలైన్ల ఏర్పాటు ద్వారా కంట్రోలింగ్ ,శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీసులు, రెవెన్యూ, వైద్యులు, వాలంటీర్లు కలిసి పనిచేసే సమన్వయం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ జిల్లా ఆర్. మహేష్ కుమార్ శాంతి భద్రతల కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా శాంతిభద్రతల కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్తీకమాసం చివరి సోమవారం భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని శివాలయాలు వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఈ నెల 26 వ తేదీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా రాజోలు మండలం కడలి గ్రామంలో వేంచేసియున్న కపోతేశ్వర స్వామి ఆలయంలో షష్టి ఉత్సవాలు ఘనంగా నిర్వహించే అవకాశం ఉందని ఈ సందర్భంగా కూడా శాంతి భద్రతల పరిరక్షణ కమిటీ పూర్తి సమన్వయం వహించి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. భక్తులు భద్రత సురక్షితం,



ఉత్సవాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తాకిడి ప్రదేశాల్లో ప్రమా దాలు, అవాంఛిత సంఘటనలు జరగకుండా పష్ట మైన బందో బస్తు చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీనీ నియంత్రించడం దేవాలయ ప్రవేశ ద్వారాల వద్ద సెక్యూరిటీ చెక్‌లు నిర్వహించడం చేపట్టాలన్నారు.పోలీసు బలగాలు, స్థానిక స్వయం సేవకులు, ప్రత్యేక సామాజిక తనిఖీ బృందాలతో కలిసి పనిచే యాలన్నారు.సీసీటీవీ కెమెరాలు, మెటల్ డిటెక్టర్‌లు, ఇతర సెక్యూ రిటీ సాధనాలను వినియోగించాలన్నారు. ఇటీవల కాలంలో కాశీబుగ్గ లో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని దేవాలయాల వద్ద భద్రతా చర్యలు బలోపేతం చేయాలన్నారు. ప్రమాదాలు లేదా అవాంఛిత సంఘటనలు జరిగితే వెంటనే స్పందించడానికి ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు సూచనలు, సూచన బోర్డు లు, మరియు ప్రచారాల ద్వారా సురక్షితంగా ఉండాలని సూచించాలన్నారు.దేవాలయాల్లో ప్రత్యేక ప్రవేశ మార్గాలు, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం మెడికల్ టీమ్‌లు, ఫస్ట్ ఎయిడ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య అధికారులు ఆదేశించారు

ప్రజల మధ్య సామాజిక శాంతి కోసం సంఘటనలు నివారణకు సంబంధించిన సూచనలు ఇవ్వడంతో పాటుగా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్పందించాలన్నారు.

రద్దీ ఎక్కువగాఉండే ప్రాంతాల్లో ప్రత్యేక బ్యారికేడ్లు ఏర్పాటు,క్యూ లైన్ వ్యవస్థను కఠినంగా అమలు చేయాలన్నారు. అవసరమైతే సీసీ కెమె రాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. అంబులెన్స్, ఫస్ట్‌ఎయిడ్ వంటి వైద్య సేవలు సిద్ధం చేయాలన్నారు. వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ జోన్లు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు నియామకం, వన్‌వే సిస్టమ్ అమలు చేయాలన్నారు. భక్తులకు సౌలభ్యం కోసం షటిల్ బస్ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు త్రాగునీరు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యం కోసం సాని టేషన్ సిబ్బంది నియమించాలన్నారు. భక్తులకు సూచనలు ఇవ్వడానికి పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు మరియు సేవా సిబ్బంది ద్వారా గైడెన్స్ ఇవ్వాలన్నారు.భక్తుల కోసం సమాచారం బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.అత్యవసర స్పందన ప్రణాళిక అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కె మాధవి, పి శ్రీకర్ డి అఖిల జిల్లా స్థాయి ఫీజు కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికెట్ల జారీకి జిల్లా వ్యాప్తంగా శిబిరాల ప్రారంభం

- **నవంబర్ 14 నుండి స్లాట్‌ల విడుదల**
- **డిసిహెచ్ఎస్ డా.ఎం.పద్మ**

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కొత్త సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించేందుకు అవసరమైన స్లాట్‌ల విడుదల నవంబర్ 14తేది 2025 నుండి ప్రారంభమైందని తూర్పు గోదావరి జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ సమన్వయకర్త డా ఎం. పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అలాగే ప్రతి మంగళవారం ఏరియా హాస్పిటళ్లు జిల్లా ఆసుపత్రులు జి జి హెచ్ ల్లో సదరం సర్టిఫికెట్ల కోసం అవసరమైన అసెస్‌మెంట్‌లు మరియు స్క్రీనింగ్‌లు నిర్వహించబడతాయన్నారు.డి ఎస్ హెచ్ అండ్ డి ఎం ఈ ఆసుపత్రుల్లో రెగ్యులర్ స్లాట్‌ల కేటాయింపు జరుగుతాయన్నారు.

సదరం శిబిరాల నిర్వహణ కోసం వివిధ వైకల్యాలకు సంబంధించిన రోజువారీ స్లాట్‌ల ను దిగువ పేర్కొన్న విధంగా కేటాయించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జి జి హెచ్) రాజమహేంద్రవరం లోకోమోటర్ (30) విజువల్ (15) ఈ ఎన్ టి (30) మానసిక వికలాంగ్యం (10) మానసిక అనారోగ్యం (10) ఆయా ఏరియా హాస్పిటల్, అనపర్తి లోకో మోటర్ (30) కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొవ్వూరు విజువల్ (15) డాక్టర్లు సాంకేతిక సిబ్బంది ని రోస్టర్ ప్రకారం డి ఎస్



హెచ్ ఆసుపత్రుల్లో సదరం శిబిరాల రోజున విధులు నిర్వహించాల్సిన దృష్ట్యా విధులను నిర్వర్తించడం జరుగుతోందని ఆమేరకు చర్యలు తీసుకోవ డం జరిగిందన్నారు. ఏరియా హాస్పిటల్ అనపర్తి లోకోమోటర్ డాక్టర్ టి. సతీష్ చంద్ర రెడ్డి సిహెచ్ సి కొవ్వూరు విజువల్ డాక్టర్ కె. శాంతి కమల శ్రీ టి. రాంబాబు, ఆప్తలోమిక్ అసిస్టెంట్జి జి హెచ్ సూపరింటెండెంట్ డాపి వి వి సత్యనారాయణ సూచనలనీ అనుసరించి సదరం శిబిరాల రోజున పిడబ్ల్యూడి దివ్యాంగులకి అసెస్‌మెంట్ మరియు స్క్రీనింగ్ నిర్వహించేందుకు సంబంధించిన వైద్యులు మరియు సాంకేతిక సిబ్బంది రోస్టర్ షెడ్యూల్‌ను రూపొందించి సమర్పించాలని కోరడం జరిగిందన్నారు. ఆమేరకు జనాభాలో దివ్యాంగులైన పౌరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు పారదర్శకంగా వేగంగా అందించేందుకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.

## రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా లాల్ నెహ్రూ జయంతి

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ, పీ.జీ. కళాశాలలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించినారు.ముందుగా కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య ప్రిన్సిపాల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ తో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్య సౌందర్య మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాకముందు నుంచి కూడా నెహ్రూ కుటుంబం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నదని తర్వాత నెహ్రూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి అయ్యారని నెహ్రూ ముందుగా అలహాబాద్ హైకోర్టులో తన తండ్రి వద్ద సహ న్యాయవాదిగా పని చేసే వారిని అందులో పెద్దగా రాణించింది లేదని 1920లో గాంధీ భావాలు, కార్యచరణ నచ్చి యునైటెడ్ ప్రొవిన్స్ లో సహాయ నిరాకరణ ఉద్యమం నిర్వహించి ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెస్ నాయకుడిగా మంచి పేరు సంపాదించారని అలా రాజకీయాల్లోకి ఆయన ప్రవేశించారని విద్యార్థులకు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ మన భారతదేశ మొట్టమొదటి ప్రధాని అయిన జవహర్ లాల్ నెహ్రూ గారికి



గులాబీ పువ్వులు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టం అని ఆయన మరణం అనంతరం భారత దేశ ప్రభుత్వం నెహ్రూ గారి జన్మదినంను బాలల దినోత్సవంగా జరుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పి ఓ దంటు వీర వెంకటరావు, అధ్యాపకులు కీర్తన, ప్రియాంక, సౌజన్య, కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

### వాడపల్లి దేవస్థానానికి

# విక్టరీ సంస్థల అధినేత ఈ-వాహనాలు బహుకరణ

- **కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాం.**
- **విక్టరీ వెంకట్ రెడ్డి అందజేసిన రూ 20 లక్షల విలువైన బ్యాటరీ కార్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకట్ రెడ్డి అందజేసిన రూ.20లక్షల విలువైన బ్యాటరీ కార్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ట్రయల్ రన్ లో పాల్గొన్నారు. దివ్యాంగుల కు, వృద్ధులకు



ఉపయోగపడే బ్యాటరీ కార్లను అందించిన విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకటరెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ప్రధాని మోడీ సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రసాద్ స్కీమ్ లో రూ.96 కోట్ల నిధుల కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానిక పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, దేవాదాయశాఖ, రుడా, ఓఎన్జీసీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. రూ.12కోట్లతో శ్రీనివాసం పేరుతో రూములు, డార్మిటరీల నిర్మాణం జరుగుతుందన్నారు. వాడపల్లి నుంచి రావులపాలెం వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.6 కోట్ల రూపాయలు మంజూరు



చేయడం జరిగిందన్నారు. సంక్రాంతికి వాడపల్లిలో సంక్రాంతి సంబరాలు, గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నామని తెలిపారు. లొల్ల లాకులను అభివృద్ధి చేసి నేషనల్ లెవెల్ బోట్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో వాడపల్లిని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కృషి చేస్తున్నారని, దాతలు కూడా ముందుకు వస్తున్నారని అన్నారు. గత ఆరు నెలలుగా విక్టరీ బజార్స్ ఆధ్వర్యంలో ట్రయల్ రన్ గా ఒక ఉచిత బస్సు నడుపుతున్నారని, ఒక్కో బ్యాటరీ వాహనంలో 14 మంది ప్రయాణించేలా, రెండు బ్యాటరీ వాహనాలు అందజేశారని తెలిపారు. భవిష్యత్తులో సైతం మరింత సహకారం అందిస్తామని వారు తెలిపారని వారికి వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, ముళ్ళపూడి భాస్కరరావు, పాలూరి సత్యానందం, తోట రజిని, ఏపుగంటి రాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భం గా తాళ్లపూడి శాఖా గ్రందాలయం లో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ చేసి జాతీయ గ్రంధాలయ వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా బాలల దినోత్సవం నేపథ్యం లో భారత్ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం ప్రాముఖ్యత, గ్రంథాలయ విశిష్టత అనే అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ సిహెచ్.ఆంజనేయులు, రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు గుండుబోగుల ఆదినారాయణ, చదువరులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రంధాలయ అధికారి ఏ నరేష్ వారోత్సవాల కు విచ్చేసిన అతిథులకు స్వాగతం పలికారు. మండలంలో ని ప్రజలందరూ వారి యొక్క పిల్లలను గ్రంధాలయానికి హాజరయ్యే విధానాన్ని అలవాటు చేయాలని కోరారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానానికి టికెట్ కౌంటర్ బహుకరణ



ప్రజాభూమి ప్రతినిధి-సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి పాలకొల్లు వాస్తవ్యులు వాకాడ అప్పారావు విశాలాక్షి దంపతులు స్వామివారి దేవస్థానం నందు వినియోగించుటకై సుమారు 1,00,000రూ లు విలువగల టికెట్ కౌంటర్ ను బహుకరణ చేయడం జరిగింది. ముందుగా ఆలయ అర్చక స్వాములు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలు చేతుల మీదుగా కౌంటర్లను ప్రారంభించడం జరిగింది. అనంతరం దాతలకు వేదస్వీరచనం అందించి దాతలకు స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదం అందించడం జరిగినది.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు**





ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం దినోత్సవం మధుమేహం ముప్పు అందరికీ ఉందని చెప్పు అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.మధుమేహం చాలా ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ చాలా మందికి ఈ వ్యాధి ఉన్న విషయం కూడా తెలియకుండా పోతుందని, దీని ప్రభావం శరీరంపై పలువురు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించు కోవాలని ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. మధుమేహం నిర్ధారణ అయిన వెంటనే వైద్యులు సూచించిన మందులను నియమితంగా వాడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ప్రైమరీ హెల్త్ సెంటర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో కూడా మధుమేహంపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు సిబ్బందికి షుగర్ పరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి. శ్రీదేవి, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్ డాక్టర్ షమ్మీ కుమార్ డిప్యూటీ డెమో సత్యవతి సి హెచ్ ఓ శర్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డి డి రావు ఆధ్వర్యంలో బాధిత విద్యార్థులకు 37వేలు ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



ఇటీవల జరిగిన ప్రమాదంలో మోటార్ బైక్ వల్ల గాయపడి కాళ్ళు విరిగిన వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక సాయం కొరకు ఏపీటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు వాట్స్ యాప్ సందేశం ఉపాధ్యాయులకు పంపి తన స్టేటస్ లో కూడా పెట్టారు. స్పందించిన ఉపాధ్యాయులు, స్నేహితులు పంపిన 37 వేల రూపాయలను శుక్రవారం బోడపాటి ధరణికి 10వేల రూపాయలు హాస్పిటల్ నందు, గండి శ్రీలక్ష్మికి 14వేల రూపాయలు, మెల్లిమి పోసమ్మకు 12 వేల రూపాయలు బల్లిపాడులో వారి ఇంటి వద్ద ఉపాధ్యా యులతో కలసి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ప్రమాదం బారిన పడ్డ వారికి సాయం చేద్దామని కేవలం వాట్స్ యాప్ ద్వారా తెలియజేసిన వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు, స్నేహితులకు ధన్యవాదములు తెలిపారు. బాధిత విద్యార్థులకు ఉచిత వైద్య సాయం అందించిన హాస్పిటల్ నిర్వాహకులు సుధీర్ మరియు గూడా రాజులు కూడా అభినంద నీయులు అన్నారు. అలాగే హాస్పిటల్ సిబ్బందిని ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్ర మంలో దుర్గారావుతో పాటు మహిళా ఉపాధ్యాయులు శేషాబాయమ్మ, కనకదుర్గ, పద్మావతి, ఉపాధ్యాయులు శంకరం, నాని, రామకృష్ణ, సనపల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రజాభూమి



# ప్రజాగళాన్ని అణచి వేస్తామంటే సహించబోం

- ఎట్టి పరిస్థితుల్లోనూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కానివ్వం
- అధికార పార్టీకి దాసోహమైన పోలీసులకు బుద్ధి చెబుతాం
- ప్రభుత్వం దిగొచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం దిగొచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాగళాన్ని అణచివేస్తామంటే సహించేది లేదని, బంతిని ఎంత గట్టిగా కొడితే అంతే గట్టిగా తిరిగొస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. శుక్రవారం అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎ.నారాయణపురం పంచాయతీ తపోవనం సర్కిల్‌లో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి శిబిరంలో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ, వైఎస్ జగన్ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, 7 కాలేజీలు పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన 10 కళాశాలలను ప్రైవేటీకరణ



చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. రెండు రోజుల క్రితం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ సక్సెస్ అయ్యిందని, అలాగే, ఈనెల 12న అనంతపురంలో నిర్వహించిన నిరసన ర్యాలీకి పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు తరలివచ్చారన్నారు. మరుసటి రోజే ర్యాలీలో పాల్గొన్న వారి ఫొటోలు పెట్టుకుని యువకులను పోలీస్‌స్టేషన్లకు పిలిపించి రౌడీషీట్ తెరుస్తాం అంటూ బెదిరించి బెండోవర్ కోసం సంతకాలు చేయించుకోవడం దురదృష్టకరమన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజాగళాన్ని అణగదొక్కాలని చూస్తే సహించేది లేదన్నారు. అప్రజాస్వామ్య పద్ధతిలో అధికార పార్టీకి దాసోహమైన పోలీసులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అక్రమ నిర్బంధాలు చేస్తే ప్రజలతో పోలీస్‌స్టేషన్లను నింపుతామని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం దిగి వచ్చే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## 19 నుంచి వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్

- నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రత్యేక ప్రతినిధి



ఈ నెల 19 నుంచి 25వ తేదీ వరకు వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ ను షెడ్యూల్ కు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 19వ తేదీన నగరంలోని కలెక్టరేట్ నుంచి పీఎస్కే మ్యూజియం వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించాలని, ఈనెల 20వ తేదీన పిఎస్కే మ్యూజియంలో కాయిన్స్ అండ్ స్టాంప్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. 21వ తేదీన పద్య పఠన పోటీలు, 22వ తేదీన వ్యాసరచనతో పోస్టర్ తయారీ, 23వ తేదీన మినియేచర్ ఆర్ట్ క్రాఫ్ట్, 24వ తేదీన జిల్లా సంప్రదాయ వంటకాలను అనంతపురం పిఎస్కే మ్యూజియంలో, 25వ తేదీన కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేసి వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ ను విజయవంతం చేయాలని ఆదేశించారు. గైడ్స్ ఏర్పాటు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎటర్నల్ అనంత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్కియాలజీ ఏడి స్వామి నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకీర్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ పద్మనాభరెడ్డి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఇంటాక్ మెంబర్లు జూటూరు షరీఫ్ రియాజుద్దీన్, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, డిస్కవరి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖ్య అతిథిగా శంషాద్ బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్ చాంద్ బాష మాట్లాడుతూ.. నవంబర్ 14వ తేదీన పండిత్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. నేటి బాలురే రేపటి పౌరులంటూ అని పేర్కొన్నారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చాంద్ భాషా, హెడమాస్టర్ పి. నాగ భూషణం, అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పట్టణంలోని సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మణేసముద్రంలో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి కళాశాల ఏవో బి. గంగిరెడ్డి ర్యాలీకి ముందు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులను చైతన్య చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలోపర్యావరణం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులనుచేతపట్టి దోమతెరలను వాడండి, దోమ కాటు నివారించండి, చెత్తబండికే చెత్త ఇవ్వండి,ఆరోగ్యమే మహాభాగ్యం,ఇంటింటా చెట్టు ఊరురా వనం, ప్లాస్టిక్ వాడకం నివారించండి, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ప్రోగ్రాం ఆఫీసర్ కేశవరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలోని సానేవారిపల్లి సచివాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. హౌస్ టాక్స్ ఆన్లైన్లో చెల్లించాలని, స్వర్ణ పంచాయతీ లో భాగంగా శానిటేషన్, ప్రభుత్వ పథకాల పైనా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రైస్ కార్డుల పంపిణీ పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ సమయపాలన పాటించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ చేసే సందర్శించి పరిశీలించారు. అక్కడే గ్రామ ప్రజలతో నీరు, విద్యుత్తు, రోడ్లు తదితర వాటి సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సీఈఓ వెంట ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బాబ్జాన్ ఉన్నారు. జడ్పీ సీఈవో వచ్చిన విషయం తెలుసుకున్న మలక వేమల క్రాస్ ప్రజలు, కూటమి నాయకులు మల్లికార్జున, గుత్తా సురేంద్ర నాయుడు మదాసు గంగాధర, గుప్తా సూరి రోడ్డు సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

# వైభవంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో సందడి

## విజేతలకు బహుమతులు పంపిణీ






ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండల వ్యాప్తంగా బాలల దినోత్సవం శుక్రవారం పండగలా జరిగింది. ముదిగుబ్బ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు సహా దొరిగల్లు, కొడవలపల్లి, మల్లేపల్లి, ఎనుములవారిపల్లి హైస్కూళ్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు ఆటలు, పాటలు, నృత్యాలతో సంబరాల్లో తేలిపోయారు. ఇదేవిధంగా ముదిగుబ్బలోని పివిఎస్ పాఠశాల, విశ్వభారతి, శ్రీ సాయి స్కూళ్లలోనూ బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. పివిఎస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎంఈఓ వెంకటాచలపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని దేశ నిర్మాణంలో నెహ్రూ సేవలు అపారమని, విద్యార్థులు నెహ్రూ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని సూచించారు. ఎంఈఓ వెంకటాచలపతి మాట్లాడుతూ బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో అందమైన దశ అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మనీషా పిఈటి జ్యోతి యాదవ్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




ముదిగుబ్బ బాలికల హైస్కూల్లో చాచా నెహ్రూకు ఇష్టమైన గులాబీ పువ్వు ఆకారంలో విద్యార్థినీల ఆకట్టుకునే ప్రదర్శన ఇచ్చారు. ఈ వినూత్న ప్రదర్శన విద్యార్థులు, ఉపాధ్యాయుల నుండి విపరీతమైన ప్రశంసలను అందుకుంది. వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులను అందజేయడం తో పాటు అందరి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంఈఓ రమణప్ప, ముదిగుబ్బ, కొడవాండ్లపల్లి, దురిగల్లు ప్రధానోపాధ్యాయులు గోపాల్, లక్ష్మీనారాయణ, రామానాయుడు, రమాదేవి, ఉపాధ్యాయులు నారపరెడ్డి, సైపుల్లా, షబ్బీర్, శ్రీనివాసులు, సూర్యనారాయణ చారి, నాగలక్ష్మి, గంగరాజు, శ్రీలక్ష్మి, భార్గవి, మురళినాయుడు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాలలతో పాటు మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లోను బాలల దినోత్సవాన్ని ఆనందంగా నిర్వహించారు. చిన్నారులు పాటలు పాడుతూ, ఆటల్లో పాల్గొంటూ తల్లిదండ్రుల హృదయాలను హత్తుకున్నారు. ముదిగుబ్బ మండలం అంతా బాలల దినోత్సవం సందడితో మార్మోగింది. విద్యార్థుల కళలు, ఆటపాటలు, ఉపాధ్యాయుల ప్రేమాభిమానాల మధ్య ఈ వేడుకలు పిల్లల బాల్యాన్ని మరింత ఆనందమయంగా మార్చాయి.

# నేటి నుండి మూడు రోజులపాటు ఎమ్మెల్యే పర్యటన

## -అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ శనివారం నుండి మూడు రోజులపాటు హిందూపురం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా శనివారం ఎమ్మెల్యే బాలకృష్ణ చిలమత్తూరు మండలం కొడికొండ నుండి సోమఘట్ట వెళ్లే దారిలో ఉన్న కొడికొండ హిల్స్ గెస్ట్ హౌస్ లో అధికారులు, నాయకులతో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఆదివారం ఉదయం 9 గంటలకు హిందూపురం మండలం మలుగూరులో రూ.26. 5 లక్షలతో నిర్మించిన పశువుల ఆసుపత్రిని ప్రారంభిస్తారన్నారు. 9.45 గంటలకు వాల్మీకి దేవాలయ సందర్శన, 10.30 గంటలకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. 11.30 గంటలకు హిందూపురం మున్సిపాలిటీ లో రూ.92.50 కోట్లతో పట్టణ వ్యాప్తంగా నిర్మించనున్న రహదారులు, మురికి కాలువల కోసం బాలాజీ సర్కిల్ లో పైలాన్ ఎమ్మెల్యే ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం గుర్నాథ్ సర్కిల్ లో కనకదాసు విగ్రహం వద్ద జయంతి వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. అలాగే 12.45 గంటలకు ముద్దిరెడ్డిపల్లి లో చౌడేశ్వరి కల్యాణమండపంలో హ్యాండ్ లూమ్స్ , టెక్స్టైల్స్ ఆధ్వర్యంలో సబ్సిడీ కింద మంజూరు అయిన చేనేత పరికరాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని చెప్పారు. భోజనం విరామం తర్వాత సోమందేపల్లి లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గారి విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే హాజరవుతారన్నారు. ఇకపోతే 17వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు తన నివాసం వద్ద ఎమ్మెల్యే 38 మందికి రూ.45 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తారన్నారు. 10 గంటలకు పట్టు పరిశ్రమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## భక్తజన సందోహం మధ్య అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

### -పూజా కార్యక్రమంలో ఎంపీ అంబికా

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట గురుస్వామి నాగరాజు శిష్య బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆరున్నర గంటలకు తర్పహోమము, కళాహోమం, కళావాసన, ధేను దర్శనం, దీప దర్శనం, దర్పణ దర్శనం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి 10 లోపు ధనుర్ లగ్నము నందు అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హోమ పూర్ణాహుతి జరిగింది. అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహానికి కుంభాభిషేకము, పంచామృతాభిషేకం, అలంకార సేవ పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బాలయ్య పిఏలు సురేంద్ర, బాలాజీ, హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ , టిడిపి నేత నాగరాజు ,రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, చంద్రశేఖర్ గౌడ్, నాగలింగారెడ్డి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, అంగన్వాడి రాష్ట్ర నాయకురాలు వెంకటలక్ష్మి, వైకాపా కన్వీనర్ నిస్సార్ అహ్మద్, వైస్ ఎంపీపీ ఆంజన రెడ్డి లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## కాకతీయ విద్యా నికేతన్ నందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు ....

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలాదేవి, డైరెక్టర్ పద్మ కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. నిర్మలాదేవి, పద్మ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన జవహర్లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. పిల్లలు అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అని పేర్కొన్నారు. పిల్లలతో ఉన్నప్పుడు మనసు హాయిగా ఉంటుంది. నేటి బాలలే రేపటి పౌరులు ఈ సమాజాన్ని ఉన్నత రీతిలో ముందుకు నడిపించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి మంచి నడవడికతో ముందుకు సాగాలని వారు సూచించారు. నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టం అందుకని ఆయన జన్మదినాన్ని పిల్లల పండుగగా బాలల దినోత్సవం గా జరుపుకుంటారని డైరెక్టర్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు నెహ్రూ వేషధారణలో ముచ్చట కొలిపారు. వివిధ రకాల వినోద కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, శెట్టిపి పద్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# బాలల దినోత్సవం వేడుకల్లో మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

జాతీయ బాలల దినోత్సవం నవంబర్ 14 సందర్భంగా. కృష్ణ శారద డిగ్రీ కళాశాల యందు. ఘనంగా. పండిట్ జవహర్లాల్ నెహ్రూని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరెస్పాండెంట్ .పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి మరియు మాజీ ప్రభుత్వ సలహాదారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని ఆయన 1889 నవంబర్ నెల 14వ తారీఖున తండ్రి మోతిలాల్ నెహ్రూ. తల్లి స్వరూప రాణి.లకు జన్మించడం జరిగింది. భారతదేశపు స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ప్రముఖులలో ఒకరు పండిట్ జవలాల్ నెహ్రూ. భారతదేశ నికి 17 సంవత్సరాలు ప్రధానిగా పని చేస్తూ ప్రాణాలు వదిలారు.దేశం కోసం అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని. నేటి బాలురే రేపటి పౌరులని ఆయన అన్నారు. అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతున్నదని. ఆయన తర్వాత కుమార్తె ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారని వారి త్యాగాలను భారత ప్రజలు ఎన్నడు మరువలేరని. నేడు మన భారతదేశంలో అల్లర్లను విధ్వంసాలను . మానవ బాంబులను తయారుచేసి మన దేశాన్ని విచ్ఛిన్నం చేసే దానికి మన పక్కనున్న . పాకిస్తాన్ మొదటి నుండి తీవ్రవాదులను పెంచి పోషిస్తూ మన దేశంలోకి అక్రమంగా పంపడం జరుగుతుంది. పహల్గాం. మరియు. ఢిల్లీలో జరిగిన మరణ హోమం. భారత్లో డాక్టర్లుగా పనిచేస్తూ మానవ బాంబులుగా .తయారై మనుషులను చంపడం. విష ద్రవ్యాన్ని తయారుచేసి వేలాది మంది అమాయక ప్రజల ప్రాణాలను తీసేదానికి భారీ కుట్ర జరిగిందని దీన్ని వెంటనే ప్రభుత్వం వర్గాలు గుర్తించి విఫలం చేశాయని. దేశంలో భిన్న భాషలు .భిన్న సంస్కృతులు. భిన్న మతాలు.భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన భారతదేశం అని. మన దేశంలో ఉన్న స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రపంచంలో ఎక్కడా లేవని. ప్రపంచంలోని ముస్లిం దేశాలలో. షియాలు. సునీలఅని వాళ్లు వాళ్లే ఆధిపత్యం కొరకు.ఏళ్ల తరబడి పోరాటం చేస్తూ లక్షలాదిమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని. నేటి యువత .ఈ దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా. నేను ఈ దేశానికి ఏం చేశాను అని గుర్తుంచుకోవాలని. యువత తప్పుడు మార్గంలో నడవకుండా దేశ రక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని. పండిట్ జవహర్లాల్ నెహ్రూ కోరిక కూడా అదేనని నాగార్జునరెడ్డి అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టెట్ మరియు సిపిఎస్ ను రద్దు చేయాలి

## - ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి




ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఉపాధ్యాయ లోకాన్ని గందరగోళానికి గురి చేస్తూ, లక్షలాదిమంది భవిష్యత్తుకు ప్రమాదకరంగా పరిణమించిన టెట్ మరియు సిపిఎస్ ను రద్దు చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఎస్టియు అనుబంధ జాతీయ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఏఐఎఫ్ఇటిఓ( ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్) జాతీయ ప్రధాన కార్యదర్శి సుధాకర్ సావంత్ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి



మాట్లాడుతూ, ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా టెట్ పాస్ కావలయునన్న సుప్రీంకోర్టు ఉత్తర్వుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూడడం తగదన్నారు.వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టంలో సవరణలు చేసి 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపునివ్వాలన్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. పదవీ విరమణ తర్వాత ఉపాధ్యాయుల కుటుంబాలను నడిరోడ్డు పాలు చేసే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరణ మరియు కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలన్నారు.విద్యకు కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలన్నారు. ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన బోధనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులనుప్రారంభించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57ను వర్తింపజేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఏఐఎఫ్ఇటిఓ అనుబంధ సంఘాలతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల యందలి ఉపాధ్యాయ సంఘాలు,సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాచపల్లి జడ్పీ హైస్కూల్లో ఆరోగ్య అవగాహన- విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యానికి పెద్దపీట

## మలేరియా సబ్ యూనిట్ అధికారి ఐ సుబ్బరాయుడు




ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, రాచపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కీటక జనిత వ్యాధులు, చేతుల పరిశుభ్రత, క్యాన్సర్ నివారణ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఇ. సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.సుబ్బరాయుడు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్య వంటి వ్యాధుల నివారణలో పరిసరాల పరిశుభ్రత కీలకంగా మారిందని విద్యార్థులకు వివరించారు.



ప్రతి కుటుంబంలోనూ సాయంత్రం తర్వాత దోమతెర తప్పనిసరిగా వాడాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, వేపాకు పొగ ద్వారా దోమలను తరిమే సంప్రదాయం ఇంకా మంచి ఫలితాలు ఇస్తుందని చెప్పారు తంబాకు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు యువత మరియు విద్యార్థుల్లో విస్తరిస్తున్న గుట్కా, పాన్ పరాగ్, బీడీ, చుట్ట, సిగరెట్, తంబాకు పదార్థాల వినియోగం క్యాన్సర్‌కు ప్రధాన కారణమని సుబ్బరాయుడు స్పష్టంచేశారు. అలాంటి హానికర అలవాట్ల నుండి పూర్తిగా దూరంగా ఉండాలని ఆయన విద్యార్థులను హెచ్చరించారు. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఇప్పుడే సరైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు డ్రైడే ఫ్రైడే తప్పనిసరి %–% సూపర్‌వైజర్ భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గ్రామాల్లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిబద్ధతతో పాటించాలని ప్రజలకు సూచించారు. దోమల పెరుగుదలను అరికట్టడానికి నీటి నిల్వలను తొలగించడం, పాత టైర్లు, కూలర్లు, కుండీలు మొదలైన వాటిని పూర్తిగా శుభ్రం చేయడం తప్పనిసరిగా చేయాలని పిలుపునిచ్చారు అశుభ్ర ప్రదేశాల గుర్తింపు %–% ఏఎన్ఎం యాప్ ద్వారా అప్లోడ్ సూపర్‌వైజర్ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతూ ప్రతి సోమవారం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో అశుభ్రమైన ప్రదేశాలను గుర్తించి ఏపీ–ఏఎన్ఎంయాప్ ద్వారా అప్లోడ్ చేసే వ్యవస్థను క్రమం తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఈ విధానం వల్ల గ్రామాల్లో పరిశుభ్రత నిలబడడంతో పాటు వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు శాలాధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జమాల్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, సి హెచ్ ఓ అక్ష, ఏ ఎన్ ఎం ఎస్ నాగరాణి, శశికళ, ఆశా కార్యకర్తలు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూచనలు అందించారు. విద్యార్థులు కూడా ఈ అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగారు.

# పులివెందులలో వరుస కేబుల్ వైర్ దొంగతనాలు

## భయాందోళనలో రైతన్నలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల చుట్టూ ప్రాంతాలలో కేబుల్ వైర్ దొంగలు విజృంభిస్తున్నారు. కేబుల్ వైర్ చోరీలతో రైతులకు నిద్ర లేకుండా పోతుంది. రాత్రిళ్ళు రైతులు తోటల వద్ద కాపలా ఉండే పరిస్థితి పులివెందుల లో చోటుచేసుకుంది. వెంకటాపు రం,వెలమారి పల్లె గ్రామాలలో వరుసగా కేబుల్ వైర్ దొంగలు విరుచుకుపడుతున్నారు. తాజాగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెలమవారి పల్లె రింగ్ రోడ్డు పక్కనే ఉన్న బాదుల్లా అనే రైతు తోటలో గురువారం రాత్రి మోటర్ వద్దనున్న కేబుల్ వైర్ కట్ చేసుకుని దొంగలు ఎత్తుకెళ్లారు. తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అలా నష్టపోతుంటే ఇలా దొంగలు తీవ్ర నష్టం చేస్తున్నా రని వాపోతున్నారు.ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి కేబుల్ దొంగలపై నిఘా ఉంచి దొంగతనాలు అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

# సేవాఆశ్రమం నిర్వాహకులను సన్మానించిన బద్వేల్ బిజెపి కో కన్వీనర్ పండరి




ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పండరి ద్వితీయ కుమార్తె పల్లంశెట్టి లక్ష్మీ దీపిక మొదటి వర్ధంతి సందర్భంగా కాశినాయన మండలం ఓబులాపురం ఏటి ఒడ్డున వివేకానంద సేవాశ్రమం నందు అనాధలకు అల్పాహారము వడ్డించి అక్కడ సేవే మార్గంగా జీవితాన్ని అంకితం చేసినటువంటి రామకృష్ణారెడ్డి దంపతులను సన్మానించి ఆశ్రమంలో పని చేస్తున్న మహిళలకు వస్త్రాలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శారీరక శ్రమ లేకపోవడం మధుమేహానికి కారణం

## మధుమేహంకు వయసుతో సంబంధం లేదు

## డిప్యూటీ హెచ్ ఈ ఓ ప్రసన్న లత




ప్రజాభూమి,పులివెందుల

శారీరక శ్రమ లేకపోవడమే మధుమేహానికి కారణ మని, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మధుమేహం వస్తుందనినగరి గుట్ట పరి ది లోని రవీంద్రనాథ్ హైస్కూల్లో పిల్లలను దయాబెటి క్ పేషెంట్స్ ను ఉద్దేశించి డిప్యూటీ హెచ్ ఈ ఓ ఆర్ ప్రసన్న లత అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈ సంవత్సరం తీమ్ మధు మేహం ముప్పు అందరికి ఉందని చెప్పు అని మధుమేహం వయసు తో నిమిత్తం లేదు ఇప్పుడు అందరికి వస్తుంది అని ఆమె అన్నారు. మధు మే హ రకాలు రెండు టైపు1, టైప్ 2 మనదేశంలో ఇలాంటి వ్యాధి గ్రస్తులు పెరగడానికి కారణం ఆహారపు అలవాట్ల లో మార్పు, ఒత్తిడి జీవన విధానం శారీరక శ్రమలేక పోవడంవంటివి కారణాలు కావచ్చునని ఆమె తెలియజేశారు. వ్యాధిగ్రస్తులు తక్కువ ఆహారంఎక్కువ సార్లు తీసుకోవడం, ఫైబర్ ఫుడ్ వంటివి,ఆకుకూరలు వంటివిఎక్కువగా తీసుకో వడం, రోజువారి వ్యాయామం, ఫ్రీక్వెంట్ గా పరీక్ష లు చేసుకోవడం. క్రమం తప్పకుండ మాత్రలు వేసుకోవడం వంటివి చేయడం వల్ల వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు చిలకమ్మ, సునీత ఆశా కార్య కర్త లు రమీజ, రామాంజులమ్మ , క్లాస్ టీచర్ భూలక్ష్మిదేవిపాల్గొన్నారు.

# రూ. 38 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో మైథిలి, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రూ.38 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు వారి యొక్క పనుల కోసం ఇతర గ్రామంలో ఉన్న సచివాలయానికి వెళ్లకుండా వారి గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకునేందుకు నూతన సచివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పనులు వేగవంతంగా చేసి అతి త్వరలో గ్రామ సచివాలయ సేవలు ప్రజలకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పుల్లయ్య,ఉపాధి హామీ ఎపిఓ జయరాములు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్ బాల గురువిరెడ్డి, సర్పంచ్ చిన్న ఖాజావలి, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, పీరావలీ, కొండారెడ్డి, రోషిరెడ్డి , వెంకటరామిరెడ్డి, రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన టిడిపి మండల అధ్యక్షులను సన్మానించిన మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి





ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల టిడిపి మండల అధ్యక్షుల నియామకం ఏకగ్రీవంగా గురువారం జరిగింది.. వారు బద్వేల్ శ్రీ బీజేపీలో వీరారెడ్డి కళాశాల సభా ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా మండల అధ్యక్షులుగా నియమితులైన బి.కోడూరు మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, బద్వేల్ మండల అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి, కలసపాడు మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్, అట్లూరు మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి లను బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారిని అభినందించారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.


# సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి 30 వేలు విరాళం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం లోని వైయస్ జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల దారి సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న భవన నిర్మాణం లో భాగంగా సోమవారం నుండి మొదలు పెడుతున్న స్లాబ్ పనుల కొరకు న్యాయ వాది కరుణాకర్ రెడ్డి 30 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని శుక్రవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు భవన నిర్మాణం ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా సీనియ ర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న విద్య, వైద్య, పర్యావరణ కోవిడ్ ప్రకృతి విపత్తు లలోను, ఉచిత కోచింగ్,నేత్రదానం లాంటి అన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతిఒక్కరు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పుట్టిన రోజు, వివాహం లాంటి ఏ శుభ కార్యక్రమాలు గాని జ్ఞాపకార్థాలు, ఆత్మీయ కలయిక సమావేశాలు లాంటి సందర్భంగా అయినా విరాళాలు అందజే యవచ్చు అని కోరారు.ఈ భవన నిర్మాణం లో భాగంగా స్లాబ్ పనులకు చేయూత అందించిన సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన స్వగృహంలో ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలోని పలు సమస్యలు ఆయన అడిగి తెలుసుకున్నారని. తెలియజేశారు. నియోజవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే నా దృష్టికి కానీ కడప ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దృష్టికి కానీ తీసుకొస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ముందుగా ఆయనను మర్యాదగాపూర్వ కలిసి పూల బొకే అందజేసి వచ్చామని తెలియజేశారు.

## సౌభాగ్య గంగమ్మకు సారె సమర్పణ

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సౌభాగ్య గంగమ్మతల్లి ఆలయ మహా కుంబాభిషేకం, అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు





చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంటి నుంచి సారె సమర్పించారు. చెవిరెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి చేతన్‌రెడ్డిలు సారెను తీసుకువెళ్లి



సమర్పించారు. అమ్మవారికి తీసుకువచ్చిన సారెకు స్థానిక మాజీ ఎంపీటీసీ పద్మతో పాటు స్థానిక మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, ఎంపీటీసీ నాగభూషణమ్మ, వైఎస్ఆర్‌సీపీ నేతలు శశిధర్‌రెడ్డి, కరమల వల్లీలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో టీడీపీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి

### తమ సమస్యలు వెల్లడించిన కెవిబి పురం మండల ప్రజలు



ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం
తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సతేవేడు నియోజకవర్గ పారీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కె.వి.బి పురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి కె.వి.బి పురం మండల క్లస్టర్ 5 ఇంచార్జి మునస్వామి యాదవ్ అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ప్రజలు పెద్దాఎత్తున విచ్చేసి తమ సమస్యలను చెప్పిన వెంటనే కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ప్రకాష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు సర్పంచ్ దొరబాబు నాయుడు, బి.జె.పి అధ్యక్షుడు బాబు యాదవ్, బి.జె.పి శేఖర్ రాజా రెడ్డి, మునికృష్ణయ్య, లోకయ్య నాయుడు, పలేకర్ కన్వీనర్ వెంకటకృష్ణయ్య, సురుటుపల్లి డైరెక్టర్ చంద్రశేఖర్ , ఎస్సీ సెల్ సాధు, సురేష్ నాయుడు, మాజీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, లోకేష్ నాయుడు, సర్పంచ్ సురేష్ చౌదరి, తెలుగు యువత వాసు నాయుడు, అఖిల్, మూర్తి, ముఖేష్ నాయుడు, రాము నాయుడు, మునికృష్ణ , మోతిలాల్ , చందు పాల్గొన్నారు

## కేవిబి పురం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం
బాలల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కెవిబిపురం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ , జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ గౌరీ శంకర్ రావు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఎఫ్ ఏ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన







విద్యార్థుల చేత మాట్లాడించడం జరిగింది. విద్యార్థులు పదవ తరగతిలో 600 మార్కులువచ్చే విధంగా టార్గెట్ చేసుకోవాలన్నారు. వీరందరికీ కూడా డిక్షనరీలను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలతూరు, పాత పాలెం గ్రామాలలో వరద వల్ల బాధిత విద్యార్థులకు విద్యాసామగ్రి స్టూడెంట్ కిట్లను సమగ్ర శిక్ష మరియు పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ డైరెక్టర్ కింగుట్ల రమేష్ నాథ్ ఆధ్వర్యంలో రెండు లక్షల విలువచేసే విద్యార్థులకు కావలసిన భోజనం ప్లేటు ,రైటింగ్ పాడ్స్ , పెన్ ,స్కెచ్ లు ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయ సంఘం శ్రీకాళహస్తి నుండి ఒక జత దుస్తులను అందరి విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్లు ఏఎంఓ శివ శంకరయ్య, సిఎంఓ సురేష్, ఏఎస్ఓ సారధి, జిసిడిఓ పుష్ప, ఏ ఏ ఎల్ ఎస్ సి ఓ మీనాక్షి, ఏపిఓ సుధాకర్, ఏ పి ఓ భువనేశ్వరి, ఐటి సెల్ ధనంజయలు నాయుడు,తెలుగు టీచర్ దేవరాజులు, ఎంఈఓ లు లక్ష్మీపతి,రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూలుగంటి.నరసింహులు మనవడు నామకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని జూలుగంటి నరసింహులు మనవడి నామకరణలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,



దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో జూలుగంటి సుబ్బారావు, జూలుగంటి.గోపి, కుటుంబ సభ్యులు శ్రీవారి సురేష్, కంట.ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, జూమ్లేష, పుట్టం రాజా ముదిరాజ్, బుల్లెట్ జయశ్యామ, ఆవుల.శ్రీనివాసులు, బాల గౌడ్, ప్రసాద్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు...

## వైఫల్యాలను స్వీకరించినప్పుడే విజయాలు సొంతం

### శ్రీ సుకృతానంద స్వామీజీ

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
విజయాన్ని సాధించాలంటే ముందుగా వైఫల్యాన్ని స్వీకరించే ధైర్యం ఉండాలని, ప్రతి వైఫల్యం ఒక పాఠంతో కొత్త మార్గాన్ని చూపుతుందని తిరుపతి రామకృష్ణ ఆశ్రమ సెక్రటరీ 'సుకృతానంద స్వామిజీ అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం మొదటి సంవత్సరం బి. ఫార్మసీ, ఫార్మా. డి విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ సుకృతానంద స్వామిజీ మరియు గౌరవ అతిథిగా రామచంద్రాపురం సబ్- ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భక్తవత్సలం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తవత్సలం మాట్లాడుతూ ఫార్మసీ రంగం




భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా కీలక పాత్ర పోషించనుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో



కళాశాల ప్రిన్సిపాల్ సిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల స్పష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకొనిఆ దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, పరీక్షల నియంత్రణాధికారి సతీష్ కుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.






## వయసుతో సంబంధం లేకుండా మధుమేహం

### • ప్రపంచ మధుమేహ దినోత్సవం • కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
ప్రజలలో మారుతున్న జీవనశైలి కారణంగా మధుమేహం ఇప్పుడు అన్ని వయస్సుల వారిని, ముఖ్యంగా యువతను ఎక్కువగా ప్రభావితం చేస్తోంది అని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. నవంబర్ 14న నిర్వహించే ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మధుమేహంపై అవగాహన, నివారణ, నియంత్రణ కోసం చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి బాలకృష్ణ నాయక్ ఆదేశాలమేరకు స్క్రీనింగ్ క్యాంప్ ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో మధుమేహ బాధితుల సంఖ్య 10.1 కోట్లకు చేరిందన్నారు. కాబట్టి ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకుంటే ముఖ్యంగా సరైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మరియు బరువును నియంత్రించడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు అని తెలియజేసిన్నారు. డాక్టర్ పి రెడ్డి ప్రసాద్ జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ మధుమేహాన్ని నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలు చాలా అవసరమని ముఖ్యంగా కుటుంబంలో మధుమేహం చరిత్ర ఉన్నవారు, తమ రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. మధుమేహం ఉన్నవారు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలన్నారు. సరైన ఆహార నియమాలు, వ్యాయామం మరియు వైద్యుల సలహాలతో వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చున్నారు. మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కంటి




చూపు మరియు నరాలు దెబ్బతినడం వంటి తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయి తెలియజేసిన్నారు. ఈ ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా, ఈ వ్యాధిని నియంత్రించడానికి, మెరుగైన ఆరోగ్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏఓ డాక్టర్ పి రెడ్డి ప్రసాద్, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ ఎస్ నజ్మా అస్మా, మౌనిక, డిప్యూటీ డెమో షేక్ ఖాజావలి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన యజమానులు జాగ్రత్తగా ఉండండి

### -జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
దేశవ్యాప్తంగా జరిగే సంఘ విద్రోహక ఉగ్రవాద కార్యకలాపాలకి ముఖ్యంగా గుర్తు తెలియని వాహనాల్ని ఉపయోగిస్తున్నారు. ఈ సందర్భంలో వాహన యజమానులు వారి వాహనాలు దుర్వినియోగపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. ముఖ్యంగా పాత కార్లు మరియు ఇతర వాహనాలు ఉగ్రవాద కార్యకలాపాలకు గురవుతుండటంపై అప్రమత్తమై జాగ్రత్త వహించవలసిందిగా వాహన యజమానులకు సూచించడమైనది. చాలామంది వాహన యజమానులు వాహనాలు అమ్మిన తర్వాత, వాటి పేర్లు మరల వారి పేరు నుంచి రిజిస్టర్ అయి ఉన్నాయా లేదా అనే విషయం గురించి అవగాహన



రికార్డులలో యజమానిగా ఎవరి పేరు ఉంటే వారిపై బాధ్యత ఉంటుందని విషయాన్ని గమనించాలి. కావున,మీరు అమ్మిన వాహనాలన్నీ వెంటనే సంబంధిత వాహన రిజిస్ట్రేషన్ అధికారులతో సంప్రదించి, యజమాన్య బదిలీ అయ్యిందో లేదో నిర్ధారించుకోగలరు.బదిలీ చేయని వాహనాల పేరును తక్షణమే బదిలీ చేయించుకోండి.వాహన రిజిస్ట్రేషన్ బదిలీ చేయడంలో సాయం లేదా సమాచారం కావాలంటే, నివేదికకు సమీప ఆర్టీవో కార్యాలయాన్ని సంప్రదించండి.ఈ చర్యలు తీసుకోవడం వల్ల వాహన యజమానులు భవిష్యత్తులో ఆందోళన పడకుండా,వారి వాహనాలు దుర్వినియోగపడకుండా ఆవశ్యకమైన భద్రత తీసుకొన వచ్చును. ప్రజలు మంచి

లేకపోవడం మరియు యాజమాన్య బదలాయింపు జరిగినట్లు తెలుసుకోకపోవటము వలన సమస్యలు ఎదురవుతుండటంతో వాహన యజమానులు అందరినీ జాగ్రత్తగా ఉండమని కోరుతున్నాము.మీ వాహనాలు, మీరు అమ్మిన తరువాత కూడా మీ పేరున ఉంటే, వాటి ద్వారా సంఘవిద్రోహక చర్యలు మరియు ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగపడే అవకాశం ఉంది. రవాణా శాఖ

సహకారంతో మరియు బాధ్యతాయుతంగా సరైన చర్యలతోనూ సమాజంలో జరగబోయే కొన్ని దుష్పరిణామాలకు అడ్డుకట్ట వేయవచ్చని , ఎక్కడైనా చిరకాలంగా పార్కింగ్ చేసిన వాహనాల సమాచారం తక్షణము అందించాలని రవాణా శాఖ వారు కోరడమైనది. సమాజంలో జరిగే నేర కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా సహకరించాలి.

## విద్యుత్ ప్రమాద బాధితుడి ని పరామర్శించిన శంకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం
కేవిబిపురం మండలం కాట్రపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఇశ్రాయిల్ అనే యువకుడు గురువారం విద్యుదాఘాతానికి తీవ్రగాయాలై చికిత్స పొందుతున్న బాధితుడిని సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ శ్రీ కూరపాటి శంకర్ రెడ్డి పరామర్శించారు. శ్రీకాళహస్తిలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితుడి బంధువులు ప్రజాదర్బార్ లో విన్న వించుకోవడం, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరడంతో వెంటనే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన యువకుడు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం చేసేందుకు సిద్ధం చేయాలని మండల తెలుగుదేశం నాయకులకు శంకర్ రెడ్డి ఆదేశించారు



## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఆయనకు ప్రీతిపాత్రమైనటువంటి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు. తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశనికి



తొలి ప్రధానిగా సేవలందించిన టువంటి జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ అభివృద్ధి కొరకు ప్రభుత్వ రంగ పరిశ్రమలు, మరియు ఇస్రో అంతరిక్ష సంస్థ, సైన్స్ మరియు టెక్నాలజీ లకు పెద్దపీట వేస్తూ ఆయన చేసినటువంటి సంస్కరణలు నేటి భారత దేశ అభివృద్ధికి బీజాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, చరణ్, నాగరాజు, మహేష్, ప్రతాప్, జోసఫ్, సారధి, అల్లావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు...



# రోడ్లపై పశువుల స్వైరవిహారం చేస్తే "యజమాని" పై కఠిన చర్యలు

- కోట మండల పరిషత్ అధికారి దిలీప్ కుమార్ నాయక్ హెచ్చరిక
- రోడ్ల పై పశువుల స్వైరవిహారం పై స్పందించిన ఎం.పి.డి.వో దిలీప్ కుమార్ నాయక్
- రోడ్ల పై పశువులు సంచరిస్తే ఉపేక్షించేది లేదు
- కోట, కొత్తపాళెం, అగ్రహారం, జరుగుమల్లి గ్రామాల్లో దండోరా
- మూడు రోజుల్లో ఎవరి పశువులను వాళ్ళ ఇళ్ళకి తోలుకొని పోవాలి
- ఇంక ఎప్పుడు కూడా రోడ్ల పై పశువులను వదలకూడదు
- మూడు రోజుల లోపు పశువులను తీసుకోని పోకపోతే టీటీడీ గోశాలకు తరలింపు
- పశువులు యజమాని పై కేసులు నమోదు
- రోడ్ల పై పశువులు, పందులు సంచరిస్తే కఠిన చర్యలు - ఎంపిడివో









ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట ప్రధాన రహదారిలో దర్జాగా పశువులు సంచరిస్తుండడంతో వాటిని నియంత్రించేందుకు స్థానిక పంచాయతీ, ఆర్అండ్‌బి, మండల పరిషత్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. రోడ్ల పై పశువులు సంచరిస్తే ఉపేక్షించేది లేదని సాక్షాత్తు కోట మండల పరిషత్ అధికారి దిలీప్ కుమార్ నాయక్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత యజమానులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం, వాటి నియంత్రణ వైపు అడుగులు వేయాల్సిన ఆయా శాఖల అధికారులు వ్యవరిస్తున్న తీరు పై పట్టణ ప్రజలతో పాటు, ప్రధాన రహదారి పై రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు, బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధాన రహదారిలో పశువులు సంచరించడమే కాక రహదారి పై ఉన్న వ్యర్థాలను చిందర వందర చేస్తున్నాయి. పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద అవి తిష్ట వేయడంతో పాదచారులు, వాహనచోదకులకు, ట్రాఫిక్‌ను నియంత్రించే పోలీస్ సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తూ పలు సందర్భాల్లో ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులు పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా వీటి యజమానులకు చీమకుట్టైన లేకపోవడం గమనార్హం. తిరుపతి జిల్లా కోట మండల పరిషత్ అధికారిగా మొదటి సారిగా బాధ్యతలు చేపట్టిన దిలీప్ కుమార్ నాయక్ కోట పట్టణ సందర్శనలో భాగంగా ప్రధాన రహదారిపైనే పశువుల సంచారం ఉండడం గమనించారు. షోషల్ మీడియా, పత్రికల్లో, మీడియాలో పదే పదే కథనాలు వస్తు ఉండడంతో దీంతో మండల పరిషత్, ఆర్ అండ్ భి, పంచాయతీ అధికారులకు వాటిని నియంత్రించే దిశగా చర్యలు చేపట్టమని అప్పట్లో ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారి పై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు ఇప్పటి వరకు కార్యాచరణ చేపట్టకపోవడం అధికారుల పని తీరు పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కొత్తగా కొలువు దీరిన కూటమి ప్రభుత్వంలో ఎంపిడివో గా బాధ్యతలు చేపట్టిన దిలీప్ కుమార్ నాయక్ రోడ్ల పై పశువుల సంచారాన్ని సంబంధిత అధికారులు నియంత్రించాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. రోడ్ల పై ఉన్న పశువుల సంచారంపై దృష్టి పెట్టకపోవడమేమిటని పట్టణ ప్రజలతో పాటు రోడ్ల పై రాకపోకలు సాగించే పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు, భారీ వాహనదారులు సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్ల పై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**రోడ్ల పై పశువులు, పందులు సంచరిస్తే కఠిన చర్యలు - ఎంపిడివో**

కోట పంచాయతీ పరిధిలో గల ప్రధాన రహదారితో పాటు వార్డుల్లో ఉన్న రహదారుల పై పశువులు, పందులు సంచరిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపిడివో దిలీప్ కుమార్ నాయక్ పశువులు, పందుల పెంపకందారులను హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ..పట్టణ ప్రధాన రహదారి గోపాల్ రెడ్డి విగ్రహం, క్రాస్ రోడ్డు, గాంధీ బొమ్మ, ఆర్టీసీ సర్కిల్ మార్కెట్ రోడ్డు పైన పశువులు, పందుల సంచారంతో స్థానిక ప్రజలతో పాటు పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు భారీ వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని దీని వల్ల ప్రమాదాలు సంభవించి పలువురు గాయాలపాలు పాలవుతున్నారని అన్నారు. ప్రధాన రహదారి పై పశువులు, పందులు సంచారం నిషేధించడం జరిగిందని వీటిని రహదారి పై రాకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటికే సచివాలయ శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలు సంబంధిత యాజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. పంచాయతి, మండల పరిషత్ నిబంధనలు బేఖాతరు చేసిన సంబంధిత యజమానులకు అపరాధ రుసుంతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపిడివో హెచ్చరించారు.

**మూడు రోజులు గడువు - టీటీడీ గోశాలకు పశువులు తరలింపు**

కోట ప్రధాన రహదారులు పై స్వైరవిహారం చేస్తున్న పశువులను సంబంధిత యజమాని వాళ్ళ ఇళ్లకు తీసుకోని వెళ్లి శాశ్వతంగా ఇళ్ల వద్దే పెట్టుకోవాలని మూడు రోజుల్లో పశువులను తీసుకోని పోకపోతే టీటీడీ గోశాలకు అధికారికంగా తరలించడం జరుగుతుందని కోట మండల పరిషత్ అధికారి దిలీప్ కుమార్ నాయక్ హెచ్చరించారు. కోట, కొత్త పాళెం, అగ్రహారం, జరుగుమల్లి గ్రామాల్లో దండోరా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. రోడ్ల పై పశువులు వదిలి పెట్టిన యజమాని పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎంపిడిఓ హెచ్చరించారు...

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

- మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని ప్రక్రియ పై శిక్షణ ఇచ్చిన చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి
- మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని వేగవంతం చేయండి
- మున్సిపల్ కమీషనర్, జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

2002, 2025 ఓటర్ల జాబితా లో నమోదు అయి ఉన్న ఓటరుకు వారి యొక్క సంతాన ఓటర్లను అనుసంధానం చేసే ప్రక్రియ (మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని) లపై చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి శుక్రవారం ఉదయం సి.ఈ.ఓ కార్యాలయం విజయవాడ నుండి వివిధ జిల్లాల్లోని ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, సూపెర్వైసోర్స్, బి ఎల్ ఓ ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా తిరుపతి నుండి మున్సిపల్ కమీషనర్ మరియు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య సంబందిత అధికారులతో కలసి హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు 2002వ సంవత్సరంలో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నాటి ఓటర్ల జాబితాలో గల ఓటర్లను 2025వ సం.లో 35 సం.ల వయస్సు పైబడిన ఓటర్లోతో వెరిఫై చేసి ప్రస్తుత ఓటర్ల జాబితా నందు గుర్తించబడిన నాటి ఓటర్లకు వారి యొక్క వారసులును ( కుమారుడు, కుమార్తె, మనవడు, మనవరాలు) ప్రస్తుత ఓటర్ల జాబితాలో నమోదై వుంటే వీరిని వారితో మ్యాపింగ్ చేసే విధానం పై శిక్షణ ఇచ్చారు. అనంతరం 167-తిరుపతి నియోజకవర్గ ఈఆర్ఓ, మున్సిపల్ కమీషనర్, జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య తిరుపతి జిల్లాలోని బి.ఎల్.ఓ లు , సూపర్వైజర్ లతో 2002 మరియు 2025 ఓటర్ల జాబితా లో నమోదు అయి ఉన్న ఓటరు కు వారి కుటుంబంలో గల వారి సంతాన ఓటరు ను అనుసంధానం చేసే ప్రక్రియ పై (మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని) రివ్యూ నిర్వహించారు. తక్కువ పురోగతిలో ఉన్న బి.ఎల్.ఓ లు రాబోయే 4 రోజులలో ఇంటింటా తిరిగి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అమరయ్య, తిరుపతి అర్బన్ తహాశీల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డిటి సుధాకర్ నాయక్, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ లు, సూపర్వైజర్లు, బి.ఎల్.ఓ లు, డేటా ఆపరేటర్లు జ్ఞాన, జస్వంత్, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగరమాల రహదారుల నిర్మాణంలో అదనపు సౌకర్యాల కోసం రూ.98 కోట్లు

**- తిరుపతి ఎంపీ గురుమూర్తి**



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి


చిల్లకూరు క్రాస్ రోడ్ నుంచి తుర్పుకనుపూర్ వరకు, అలాగే తుర్పుకనుపూర్ నుంచి పోర్ట్ సౌత్ గేట్ వరకు నిర్మిస్తున్న సాగర మాల రహదారుల నిర్మాణానికి అవసరమైన అదనపు రహదారి సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రహదారుల నిర్మాణం జరిగే ప్రాంతాలలోని సమస్యలని స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఆయనకి వివరించారు. ఎన్ హెచ్ -516 డబ్ల్యూ పై ప్యాకేజ్ పరిధిలో 4-లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి గతంలో ఆమోదం లభించింది. ఇందులో భాగంగా జాతీయ రహదారి-16 వద్ద 1.050 కిమీ పొడవులో 6-లైన్ల ఫ్లైఓవర్ మరియు దానికి సంబంధించిన అప్రోచ్ రోడ్లు కూడా నిర్మాణంలో ఉన్నాయి. ఈ మొత్తం పనులను హైబ్రిడ్ అన్యుయిటీ మోడ్‌లో చేపడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉత్పన్నమైన సమస్యల పరిష్కారం కోసం, పలు అదనపు సౌకర్యాల కల్పన కోసం కోసం రూ.98.07 కోట్లు కేటాయిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీ గురమూర్తి తెలిపారు. ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాను కోరిన అదనపు సదుపాయాలను వెంటనే పరిగణలోకి తీసుకుని ఆమోదం ఇచ్చినందుకు ఎంపీ గురుమూర్తి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

## ర్యాగింగ్ ఘటన పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**ఓ.బి.సి విద్యార్థి సంక్షేమ సంఘం**

**ఎస్వీయూ డైరెక్టర్ కి వినతిపత్రం అందజేత**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నేర విభాగం



ఎస్.వి.యూ ఇంజనీరింగ్ కాలేజ్ విశ్వతేజ బ్లాక్ హాస్టల్‌లో ఇంట్రక్షన్ క్లాసెస్ పేరుతో జరిగిన ర్యాగింగ్ ఘటన పై ఓ.బి.సి విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షులు విజయ్ ఉత్తరాది శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ అప్పారావుకి వినతిపత్రం సమర్పించారు. రాత్రి 9:30కి జూనియర్ విద్యార్థులను ఒకే గదిలోకి పిలిచి ఫార్మల్ డ్రెస్సులో రావాలని ఒత్తిడి చేయడం, లైన్‌గా కూర్చోబెట్టి సూచనలు పేరుతో మానసిక ఒత్తిడి కలిగించడం. ఇవి అన్నీ స్పష్టమైన ర్యాగింగ్ చర్యలేనని ఓ.బి.సి సంఘం నేత విజయ్ ఉత్తరాది వివరించారు. రెండు రోజుల క్రితం యూనివర్సిటీ యాంటీ - ర్యాగింగ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ స్.వి.యు ఇంజినీరింగ్ కాలేజీ విశ్వతేజ బ్లాక్ హాస్టల్‌లో ఇలాంటి ఘటన జరగడం తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొన్నారు.ఈ ఘటన పై వెంటనే విచారణ జరిపి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని హాస్టల్‌ల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఓ.బి.సి సంఘం నేత విజయ్ ఉత్తరాది కోరాడు...

# బాలల దినోత్సవం వేడుకలు

**- జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత బాయి**

**- అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు**




ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట:

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు రాస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రేణిగుంట మండలం తారకరామా నగర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత బాయి మాట్లాడుతూ పిల్లలకి అమలు చేయబడిన ప్రధానమైన నాలుగు హక్కులు జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి హక్కు, పాల్గొనే హక్కు గురించి వివరించడం జరిగింది. పిల్లల రక్షణ కొరకు జిల్లాస్థాయిలో బాలల రక్షణ విభాగం ఏర్పాటు చేయబడడం జరిగిందని, పిల్లలకి ఎటువంటి సమస్యలు ఉన్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలియపరిచారు. మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి గారు మాట్లాడుతూ పిల్లలందరూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని ఆశించడం జరిగింది. ఈ రోజుల్లో పిల్లలకు చదువుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని, టెక్నాలజీని దుర్వినియోగం కాకుండా మంచి విషయాల కోసం వాడాలని పిల్లలకు హితబోధ చేయడం జరిగినది. డిసిపిఓ శివశంకర్ మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి సమస్యలు ఉన్నా రక్షణ కొరకు 1098 డిసిపియు వ్యవస్థ పని చేయడం జరుగుతుందని, బాల కార్మికులు, బాల్య వివాహాలు, దూషణలు జరుగుతున్న, అలాంటి సమాచారం తెలియపరచాలని, పిల్లలందరూ సురక్షితమైన వాతావరణంలో ఎదుగుతూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని దేశాభివృద్ధికి తోడ్పడాలని చెప్పడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు శుక్రవారం తమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది దేవయాని గారు రాస్ కోఆర్డినేటర్స్ భారతి, శైలజ, ఐసిడిఎస్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.



# టీటీడీకి రూ.కోటి విరాళం



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

విజయవాడకు చెందిన మోనిష్ వెంకట సత్య ప్రకాష్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున ప్రతినిధి భూషణ్ తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

# వేద విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

తిరుమలలోని ధర్మగిరిలో ఉన్న వేద విజ్ఞానం పీఠంలో వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి శుక్రవారం వస్త్రాలను పంపిణీ చేశారు. సంవత్సరానికోసారి వేద పాఠశాలలోని విద్యార్థులకు టీటీడీ వస్త్రాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా 4 పంచెలు, ఒక దుప్పటి చొప్పున 380 మంది విద్యార్థులకు అదనపు ఈవో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ శివ సుబ్రహ్మణ్య అవధాని, వేద పండితులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం మతబోధకులకు సీఎం ఉపశమన నిర్ణయం...

**-గౌరవ వేతనాల కోసం రూ.90 కోట్లు విడుదల**

**-రాష్ట్ర ప్రభుత్వంపై సంతోషం వ్యక్తం చేసిన మైనారిటీ నేతలు**



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

ఇమామ్‌లు, మౌజన్‌ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ముస్లిం మతబోధకులకు గౌరవ వేతనాల కోసం రూ.90 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మైనారిటీల సంక్షేమానికి అంకితభావంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి షాకీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది అని పేర్కొన్నారు. నెలకు రూ.15,000 చొప్పున గౌరవ వేతనాల చెల్లింపుకు ఆమోదం తెలపడం ముస్లిం మతబోధకులకు పెద్ద ఆదరణగా నిలుస్తుందని తెలిపారు. తాజా నిర్ణయంతో 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతో పాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేయబడినట్లు షాకీర్ అలీ తెలిపారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక విలువలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్న వేలాది ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇది ఎంతో ఉపశమనం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మైనారిటీ శ్రేయస్సు పట్ల చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని షాకీర్ అలీ పేర్కొన్నారు. మైనారిటీల పథకాలు కొత్త దిశలో సాగుతున్నాయని, ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూస్తూ పనిచేసే నాయకుడు చంద్రబాబేనని కొనియాడారు. నారా లోకేష్, మంత్రి ఫరూక్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు అర్హులందరికీ సకాలంలో చేరేలా స్వయంగా పర్యవేక్షిస్తానని షాకీర్ అలీ స్పష్టం చేశారు. ప్రతి ఇమామ్, మౌజ్జిన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు.

ప్రజాభూమి


## పిఎన్ఆర్ కన్వెన్షన్ హాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కోనేరు బాబు అగ్రహారం నందు పుత్తూరు.నాగేశ్వరరావు నిర్మించిన పి.ఎన్.ఆర్ కన్వెన్షన్ హాలు ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో షేక్ సిరాజ్ బాషా, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, కంట ఉదయ్ కుమార్, గోర, బుల్లెట్ జయశ్యామ, కొల్లూరు హరినాథ్ , ఆవుల.శ్రీనివాసులు, షేక్ అస్లాం, బాల గౌడ్, ప్రసాద్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని వెలసిన శ్రీ శ్రీ పార్వతి, లక్ష్మి, సరస్వతి, స్వరూప చిరకమహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర తారక శ్రీనివాసులు. దేవాలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చిలుకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం కమిటీ సభ్యులు చంద్రశేఖర్ నాయుడు, రఘు నాయుడు, రమణ రెడ్డి, లోకేష్ నాయుడు, శ్రీవారి సురేష్, బుల్లెట్ జయశ్యామ, ఆవుల.శ్రీనివాసులు, మణి, బాలగౌడ్, సుధీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీకాళహస్తీశ్వర స్వామి నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన పథకానికి శ్రీకాళహస్తి చెందిన బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప చంద్రప్ప కళ్యాణి దంపతులు రూ.50,000 విరాళాన్ని సమర్పించారు. విరాళం అందజేసిన దంపతులకు ఆలయ అధికారులు అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.

## మరొకసారి అభివృద్ధికే పట్టం కట్టిన బీహార్ ఓటర్లు..


### తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

బీహార్ రాష్ట్రంలో ఎన్.డి.ఏ కూటమి విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చంద్ర కొనియాడారు. శ్రీకాళహస్తి శ్రీ రామ్ నగర్ కాలనీ 109వ పోలింగ్ బూత్ నందు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు కండ్రిగ ఉమా, తిరుపతి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు అరుణ, బిజెపి కార్యకర్తలు పాల్గొని బాణాసంచా కాల్చి ప్రజానీకానికి స్వీట్లు పంచి పెడుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు...

## రాష్ట్ర స్థాయి డిస్క్ త్రో పోటీలకు ఎంపికైన పాకం.గౌతమ్ కు మెడల్ తో సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోటలోని ఏవీ.కేఆర్ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న పాకం.గౌతం ఇటీవల నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన డిస్క్ త్రో పోటీలలో జిల్లా మొదటి స్థానం సొంతం చేసుకొని రాష్ట్ర స్థాయిలో జరిగే డిస్క్ త్రో పోటీలకు ఎంపికైన బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణంలో హెడ్మాస్టర్ సురేంద్ర రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాకం.గౌతమ్ కు మెడల్ తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా మొదటి స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ప్రోత్సాహం ఇచ్చారు...

## మధుమేహం ముప్పు -అందరికి ఉందని చెప్పు

### -తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

మధుమేహం ముప్పు, అందరికి ఉందని చెప్పు అనే విషయాన్ని తెలుసుకోని, ప్రతి కుటుంబము ఆరోగ్యంగా ఉండాలని తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి తెలిపారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినంను తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల ప్రాంగణంలో తల్లుల కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్ ఎం ఓ డా. రామనారాయణ రెడ్డి సివిల్ సర్జన్ ఆధ్వర్యంలో డా. ప్రమీలదేవి, సూపరింటెండెంట్ అధ్యక్షత వహించడం జరిగినది. ఈ సందర్భంగా డా.ప్రమీల దేవి మట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ%శీ% తెలియ చేసిన థీమ్ మధుమేహం ముప్పు–అందరికి ఉందని చెప్పు అనే విషయాన్ని తెలుసుకోని, ప్రతి కుటుంబము ఆరోగ్యంగా వుండాలంటే , మధు మేహం బారిన పడకుండా వుండాలంటే, శారీరక శ్రమతో పాటు, ఆహార నియమాలను పాటించడం, పరిమితంగా తినడ%శీ%, పీచు కలిగిన పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు అధికంగా భుజించడం, తక్కువ పరిమాణంలో ఎక్కువ సార్లు భుజించడం. ముఖ్యంగా గర్భవతులలో కొందరికి గర్భకాలంలో గెస్టేషనల్ డయాబెటిక్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గర్భవతి ప్రతి 3 నెలలకు ఒకసారి, లేదా వైద్యుల సలహా సూచనలు మేరకు రక్త పరీక్షలు చేసుకొని, మధుమేహం లేదని నిర్ధారణ చేసుకోవాలని, కుటుంబ సభ్యులు ఎల్లవేళలా గర్భవతికి తోడు, నీడగా ఉండి వారు సుఖ ప్రసవం అయ్యేవరకు జాగ్రత్తగా వారి ఆరోగ్యాన్ని కాపాడాలని విన్నపం చేశారు. డా, రామ నారాయణ రెడ్డి సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ మాట్లాడుతూ జీవన సరళి విధానం లో మార్పులు తీసుకున్నట్లయితే మధు మేహాన్ని నివారించవచ్చునని, ప్రతి రోజూ అరగంట నడక, వ్యాయామం, మానసిక ఒత్తిడికి ధ్యానం చేయువలెనని, అధిక కొవ్వు కలిగిన పదార్థాలు, వేపుల్లు తీసుకో రాదనీ, తగ్గించాలని ప్రజలకు తెలియచేసారు. డా. నిర్మలమ్మ, లెక్చరర్ ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఈ కార్యక్రమం గురించి, ప్రభుత్వం తెలిపిన నాణుడి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని, మధుమేహం రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, కుటుంబంలో ఎవరికైనా, అధిక దాహం, అధిక ఆకలి, తరచూ మూత్ర విసర్జన, బరువు తగ్గుట, విపరీతమైన అలసట, ఏదైనా గాయం త్వరగా తగ్గక పోవుట లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించి, వ్యాధి నిర్ధారణ చేసుకొని చికిత్స తీసుకోవాలని తెలియ చేశారు. ప్రతి రోజూ భుజించే ఆహారంలో పోషక విలువలున్న ఆహారం గురించి క్షుణ్ణంగా తెలిపారు, సాధారణ మనిషి రోజుకు మూడు పూటలా 2200 కాలరీలు, పనిచేసే వ్యక్తి కాస్త ఎక్కువ, గర్భవతి 2800 కాలరీలు, బాలింత 3200 కాలరీలు గల పోషక విలువలు కలిగిన పదార్థాలను ఆహార%శీ%గా తీసుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జలజాక్షి హెడ్ నర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, తల్లుల పాల్గొన్నారు

## సామాన్యుడి పై దాడికి పాల్పడి గాయపరిచిన పోలీసులు

### -గాయపరిచిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి:

మంగళవారం 11వ తేదీ అర్ధరాత్రి 11 గంటల ప్రాంతంలో సామాన్య ఆటో డ్రైవర్ అయిన మధును దవడ ఎముక విరిగేలా కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్ క్లబ్ లో బాధితులతో పాటు సిపిఎం నేతలు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రహ్మణ్యం, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ అర్ధరాత్రి అకారణంగా ఆటో డ్రైవర్ పై స్టీల్ బాటిల్ తో దాడికి పాల్పడి తీవ్ర గాయాలకు కారణమైన వెస్ట్ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న మధు పై అకారణంగా వెస్ట్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ స్టీల్ బాటిల్ తో దాడికి పాల్పడడం వాళ్ళ దవడ ఎముక విరిగిందని ఒళ్లంతా తీవ్రంగా గాయపరిచారని అనంతరం పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి దారుణంగా కొట్టారని ఇది సరైన విధానం కాదని ప్రశ్నించారు. ఏ తప్పు చేయని సామాన్యులపై పోలీసులు దౌర్జన్యాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ ఘటన పట్ల జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మధుకీ విరిగిన దవడ ఎముక ఆపరేషన్ కు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేశారని ఆ వివరాలు డాక్టర్ ఇచ్చిన రిపోర్టులు స్కానింగ్ కాపీలను మీడియాకు చూపారు. స్విమ్స్ ఆసుపత్రిలో మధు తల్లి డయాలసిస్ చేయించుకుంటున్నది. డబ్బులు అవసరమై మధు తన స్నేహితులకు ఫోన్ చేసి డబ్బులు అడగగా వాళ్ళు తీసుకుని రుయా హాస్పిటల్ వద్దకు వచ్చి ఫోన్ చేసి మధు ని పిలిచారు. అక్కడికి వెళ్లి డబ్బులు తీసుకుని తిరిగి వచ్చే క్రమంలో పోలీసులు మఫ్టీ లో వచ్చి ఎవరు మీరు ఇక్కడ ఏమి చేస్తున్నారని వారిని ప్రశ్నించారని దానికి వారు డబ్బులు తీసుకోవడానికి వచ్చాను ఆసుపత్రిలో తన తల్లి బెడ్ మీద ఉందని తెలియజేసిన పోలీసులు వినకుండా మధుని జీపులో బలవంతంగా తీసుకెళ్లారు. చరణ్ అనే కానిస్టేబుల్ స్టీల్ వాటర్ బాటిల్ తో మధు దవడపై గట్టిగా కొట్టడంతో దవడ ఎముక విరిగింది. అంతటితో ఆగకుండా పోలీస్ స్టేషన్కు తీసుకుని వెళ్లిన తర్వాత మధు షర్టు పట్టి బలవంతంగా పైకి తీసుకుని వెళ్లి విచక్షణారహితంగా కొట్టారు. అర్ధరాత్రి 11 గంటలకు తీసుకుని వెళ్లిన పోలీసులు ఉదయం 3 గంటలకు విడిచిపెట్టారు. దెబ్బలు ఓర్చుకోలేని మధు రుయా ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. ఉదయం కుటుంబ సభ్యులు ప్రైవేట్ హాస్పిటల్లో చూపించగా ఎముక విరిగింది పళ్ళు ఒకటి తీసివేయాలని ప్లేట్లు పెట్టాలని దానికి భారీగా ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. తల్లి ఆసుపత్రిలో ఉన్నదని చెప్పిన కనికరించకుండా దాడి చేసినటువంటి వెస్ట్ పోలీసులపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో బాధితులు మధు అతని భార్య భార్గవి ఆయన పిల్లలు వారితో పాటు సిపిఎం నేతలు ఎన్ మాధవ్, పి బుజ్జి, ఎం నరేంద్ర, ఎం జయంతి, ఎం రాజు, ఈ సుజాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ లో అఖండ విజయంతో అంబరాన్ని అంటిన బీజేపీ శ్రేణుల సంబరాలు

### శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించిన బిజెపి నేతలు

### బీహార్ ప్రజల హృదయాలను గెలిచిన మోడీజీ - కోలా ఆనంద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

బీహార్ రాష్ట్ర ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మరియు ఎన్డీయే కూటమి పార్టీలు విజయ దుందుభి మోగించిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోలా.ఆనంద్ మాట్లాడుతూ..బీహార్ లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అతి భారీ స్థాయిలో విజయం సాధించిందని తెలిపారు. ఈ విజయానికి కారణం బీజేపీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజారంజకమైన సుపరిపాలన అందించడం అనేది ఒక అంశమైతే కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు చేస్తున్న వికృతచేష్టలు వలన ఎన్డీయే కూటమికి అతి భారీ ఎత్తున 200 పైగా సీట్లతో విజయ ద ం ద ం బి. మోగించడంతో పార్టీ ఆఫీసు దగ్గర టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకుని మోదీ..మోదీ.. బీజేపీ జిందాబాద్, ఎన్డీయే కూటమి ఐక్యతా వర్ధిల్లాలి అని నినాదాలతో హోరెత్తించి సంబరాలు నిర్వహించి ఎన్డిఏ కూటమికి శుభాకాంక్షలు తెలుపుతూ..ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన ఎన్నికల సమయంలో ఉగ్రదాడులు జరిపి బిజెపి మీద నెపం వేద్దామనుకున్న ఉగ్ర మూకల ఆటలు చెల్లకుండా బీహార్ ప్రజలు బీజేపీ వైపు నిలబడ్డందుకు బిజెపి తరుపున బీహార్ ప్రజలకు శ్రీకాళహస్తి అసెంబ్లీ తరుపున ధన్యవాదాలు కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం.సుబ్రమణ్యం రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు చిలకా రంగయ్య, పిల్లారు.బతినయ్య, గరికపాటి రమేష్ బాబు, సొట్ట.సుకుమార్, ఇమ్మిడిశెట్టి.మోహన్, మద్దు వాసు యాదవ్, లింగాబత్తిన.గోపాల్, కన్నా.వెంకటేశ్వర్లు, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, గోవర్ధన్, రవిచంద్ర, బొక్కిసం.కిరణ్, గదిపాకుల యతీష్, మారీ, హరీష్, ధనుష్, కృష్ణా రెడ్డి, తులసి, నాని, చెంచురెడ్డి, అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే విజయశ్రీ అధ్వర్యంలో పెళ్లకూరు మండలంలో ప్రజా దర్బార్







ప్రజాభూమిప్రతినిధి – పెళ్లకూరు

సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డా. నెలవల విజయశ్రీ శుక్రవారం పెళ్లకూరు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రజల సమస్యల పరిష్కారార్థం 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, వినతులను నేరుగా ఎమ్మెల్యేకు సమర్పించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు అక్కడికక్కడే సూచనలు జారీ చేశారు. మొత్తం 40 అర్జీలను స్వీకరించి, వెంటనే పిజిఆర్ఎస్ లో ఆన్‌లైన్‌గా నమోదు చేయడం జరిగింది. మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నమోదు చేసి, అవసరమైనచోట తక్షణ చర్యలు తీసుకునేందుకు దిశానిర్దేశాలు అందుకున్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు తక్షణమే స్పందించడం, అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపడం మా ప్రభుత్వ విధానం. ప్రజా దర్బార్లు ప్రజలకు అందుబాటులో ఉండడానికి అత్యుత్తమ వేదిక అని పేర్కొన్నారు.

### బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో సమావేశం

ప్రజా దర్బార్ అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెళ్లకూరు హై స్కూల్‌లో విద్యార్థులతో సమీక్షాత్మక సంభాషణ నిర్వహించి, వారికి పుస్తకాలు మరియు అధ్యయన సామగ్రిని పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, వారి భవిష్యత్ లక్ష్యాలపై దృష్టి పెట్టడం విషయాల్లో ఎమ్మెల్యే ప్రేరణాత్మక స్వరంలో మాట్లాడారు. ప్రజా దర్బార్ బాలల దినోత్సవ కార్యక్రమాల్లో అధికారులు, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
శనివారం 15 నవంబర్ 2025

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిరంకుశ వైఖరి పై నిరసన

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో -కార్యక్రమంలో దేశాండి అరుణాచలం, రమేష్

ప్రజాభూమి ప్రతినిధి -సత్యవేదు:

సత్యవేదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ద్వితీయ సంవత్సరం, చివరి సంవత్సరం విద్యార్థుల పరీక్ష ఫీజులను కట్టించుకోకుండా వేధిస్తున్న ప్రిన్సిపాల్ తీరుకు నిరసనగా శుక్రవారం రాస్తారోకో కార్యక్రమం చేపట్టనున్నట్లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘము జిల్లా దేశాండి అరుణాచలం, సిపిఎం మండల కార్యదర్శి రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా దేశాండి అరుణాచలం, రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యాను అభ్యసిస్తున్న ద్వితీయ, చివరి సంవత్సరం విద్యార్థుల పరీక్ష ఫీజులను కట్టించుకోకుండా వేధిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష ఫీజులు కట్టించుకోవడానికి శుక్రవారం చివరి రోజు కాగా ఇంతవరకు ద్వితీయ, చివరి సంవత్సర విద్యార్థుల పరీక్ష ఫీజులను కట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ డిగ్రీ కళాశాలలో సుమారు 170 మంది విద్యను అభ్యసిస్తుండగా ఇందులో రెగ్యులర్గా కళాశాలకు హాజరవుతున్న 100 విద్యార్థులలో తనకు అనుకూలంగా ఉన్న కొంత మంది వద్దే ఫీజులు కట్టించుకోవడం తగదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టే ప్రయత్నం విద్యాచట్టనీకి వ్యతిరేకం అనీ వ్యాఖ్యానించరు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇష్టారాజ్య వ్యవహార శైలిని ప్రశ్నించినందుకే కక్షపూరితంగా ఫీజులు కట్టించుకోకుండా తన చుట్టూ తిప్పించుకుంటూ కాలయాపన చేస్తున్నారు అని విద్యార్థులు ఆవేదన వేక్తం చేసినట్టు తెలిపారు. గత విద్యా సంవత్సరానికి కూడా ఈ ప్రిన్సిపాల్ ఇలాగే వ్యవహరించినట్లు విద్యార్థులతో పాటు అధ్యాపకులను కూడా ఇబ్బందులకు గురి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా సత్యవేదు చుట్టుపక్కల పల్లెటూరు నుండి ఈ కాలేజీకి వస్తూ ఉంటారు బస్సులు సరైన సమయానికి రాకపోయినా పది నిమిషాలు విద్యార్థులు లేట్ అయినా మీరు వెళ్లి శ్రీ సీటీ కంపెనీ లో పని చేసుకోండి కాలేజీకి రా వద్దని గతంలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసినట్లు అలాగే పరీక్షలు పూర్తయి ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్ ఇష్యూ చేసేటప్పుడు కూడా ప్రతి విద్యార్థిని నాలుగైదు రోజులు కాలేజ్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి గతంలో కూడా ఉండేదని ఆరోపించారు. తిరుపతి జిల్లా సత్యవేదు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై పలువురు విద్యార్థులు ఆందోళనకు దిగారు. పరీక్ష ఫీజు చెల్లింపు గడువు శుక్రవారం ముగియడంతో దీనిపై సంబంధిత ప్రిన్సిపాల్ వైఖరి భిన్నంగా ఉన్న నేపద్యాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెయిన్ గేటు ఎదుట భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు. పైగా ఫీజులు చెల్లింపుకు గడువు యూనివర్సిటీ ఒక వారం ఇచ్చిన నోటీసు బోర్డులో సమాచారమే లేదని ఆరోపించారు. దీంతో పరీక్ష ఫీజు గడువు శుక్రవారంతో ముగుస్తుండడంతో సమాచారం తెలుసుకున్న విద్యార్థులు ఆందోళనకు గురయ్యారన్నారు. పైగా ఫీజులు చెల్లించడానికి కార్యాలయానికి వెళ్లిన ప్రిన్సిపాల్ లేకపోవడంతో సిబ్బంది వద్ద చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో ఆందోళనకు గురైన విద్యార్థులు ధర్నాకు దిగారు అన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నట్టు సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై రామస్వామి తమ సిబ్బందితో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. విద్యార్థులు ఆందోళన విరమించాలని సర్ది చెప్పిన ససేమిర అనడంతో ఎస్సై రామస్వామి డిగ్రీ కళాశాలలోని అధ్యాపకులతో ఈ వివాదంపై చర్చించారు. తదనంతరం ఎస్ఐ రామస్వామి పరీక్ష ఫీజులు చెల్లింపు విషయంపై ఆర్జెడితో మొబైల్ ఫోన్ ద్వారా మాట్లాడి విద్యార్థుల ఆందోళన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ సుజాతతో మొబైల్ ఫోన్లో ఇక్కడ చోటు చేసుకున్న సంఘటనను వివరించడంతోపాటు పరీక్ష ఫీజు వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. అయితే దీనిపై ప్రిన్సిపాల్ సమాధానం ఇస్తూ నిబంధన మేరకు విద్యార్థుల హాజరు శాతం 50 శాతం ఉంటేనే పరీక్ష ఫీజులు చెల్లింపుకు అవకాశం ఉంటుంది తప్ప, జీరో శాతం హాజరు ఉండే విద్యార్థుల నుంచి ఫర్స్ ఫీజు తీసుకోలేమని స్పష్టం చేసినట్టు సమాచారం. కానీ 50 శాతం హాజరు ఉన్న విద్యార్థులు అందరితో పరీక్ష ఫీజు సొమ్ము తీసుకొని ఆన్లైన్లో నమోదు చేయాలని ఇంచార్జి ప్రిన్సిపాల్ అరవిందు ప్రిన్సిపాల్ సుజాత సూచించారు. అయితే జీరో శాతం హాజరు ఉన్న విద్యార్థుల నుంచి కూడా పరీక్ష ఫీజు తీసుకోవాలని విద్యార్థి సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.





# ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామ పంచాయతీ రాజుల కండ్రిగ ఆదర్శ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం రాజుల కండ్రిగ గ్రామంలో పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొని ఘనంగా జాతీయ బాలల దినోత్సవం జరపడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ బాల సరస్వతి మాట్లాడుతూ..అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరమని అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమలించిన పువ్వులని అందుకు సూచకంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటున్నారన్నారు. కడివెళ్ళ.సాంబశివరాజు మాట్లాడుతూ..మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని నెహ్రూకు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటున్నామన్నారు. టీచర్ రత్నకుమార్ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలు అంటే చిరునవ్వులు చిందిస్తూ హృదయానికి హత్తుకొనేలా ఇల్లంతా సందడి చేస్తూ..లోపల ఏది దాచుకోకుండా దైవత్వం ఉట్టిపడేలా రోజంతా చూస్తూ ఉండాలనిపించే ఎటువంటి బాధ కలిగిన నవ్వుతూ ఉన్న పిల్లలను చూస్తే సంతోషంగా ఉంటుంది అన్నారు. విద్యా కమిటీ చైర్మన్ మంజుల మాట్లాడుతూ.. అందమైనది..అద్భుతమైనది మళ్లీ రానిది మళ్లీ మళ్లీ కావాలనుకునేది బాల్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు అరుణ్ కుమారి, తేజా, సుభాషిణి, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు..



# కూటమి ప్రభుత్వ లక్ష్యం కొరత లేని యూరియా

## పారదర్శకంగా రైతులకు యూరియా అందించిన ఆర్.బి.కె అధికారి పద్మ



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం పంచా యతీలో రైతులకు అండగా నేనున్నాను అంటూ యూరియా సకాలంలో రైతులకు అందేలా బత్తులవల్లం టీడీపీ సీనియర్ నాయకుడు కామిరెడ్డి.నిరంజన్ మరియు పంచాయతీ ఆయకట్టు చైర్మన్ జయరామయ్య చొరవ తీసుకొని దగ్గరుండి రైతుల అందరికి అందేలా 500బస్తాలనుఆర్.బి.కె అధికారిని పద్మతో కలసి పారదర్శకంగా పంపిణీ చేపించడం జరిగింది. వ్యవసాయ సహకారసంఘ అధ్యక్షుడు జయరామయ్య అందరికి దగ్గర ఉంది అందేలా పర్యవేక్షిస్తూ కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా రైతు సోదరులకు అందించడంలో చొరవచేసుకున్నారు. అధికారులు సైతం సకాలంలో స్పందిస్తూ ఆర్.బి.కె పద్మ అందరికి యూరియాను కొరత లేకుండా చేయడం అభినందనీయం అంటూ కొనియాడిన పంచాయతీ రైతు సోదరులు, ఈ కార్యక్రమంలో ఆయకట్టు చైర్మన్ పి.జయరామయ్య, కామిరెడ్డి.నిరంజన్ రెడ్డి, కువ్వాకుల్లి. సుబ్రహ్మణ్యం యాదవ్, రాఘవరెడ్డి, విట్టయ్యపాలెం అంకయ్య, సతీష్, మహేష్, కోప్పుల.రవి తదితరులు పాల్గొన్నారు...

# రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రైతులు యూరియా బాధలను తీర్చడానికె కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం కడూరు పంచాయతీలో రైతులకు అండగా నేను న్నాను అంటూ యూరియా సకాలంలో రైతులకు అందేలా కడూరు సొసైటీ చైర్మన్ ఆణి ముత్యం. నందకిషోర్ రెడ్డి చొరవ తీసుకొని దగ్గరుండి అందరికి అందేలా గురువారం రోజు 500 బస్తాలను పంపిణీ చేపించడమే కాకుండా మరలా నేడు శుక్రవారం రోజున జిల్లా అధికారులతో మాట్లాడి మళ్ళీ మరో 500 బస్తాలను తెప్పించి అందరికి అందేలా దగ్గరుండి పర్యవేక్షిస్తూ కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా రైతు బాధ రైతులకే తెలుస్తుంది అనే నానుడి గుర్తుకు వచ్చేలా రైతు బిడ్డ సింగిల్ విండో చేస్తున్న సేవలకు రైతులు సైతంహర్షం వ్యక్తంచేస్తున్నారు.. అధికారులు సైతం సకాలంలో స్పందిస్తూ చైర్మన్ అడిగిన వెంటనే మాట్లాడి చేసిన నందకిశోర్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు...

# గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ


ప్రజాభూమి ప్రతినిధి
కెవిబి పురం



తిరుపతికి చెందిన గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగూట్ల ఆధ్వర్యంలో కళత్తూరు వరద ముంపు విద్యార్థులు 400మందికి నోటు పుస్తకాలు ఫ్యాడ్లు పెన్ను బ్యాగు యూనిఫారం బట్టలు తదితర వస్తువులను జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ గారి ఆధ్వర్యంలో కే వి బి పురం జడ్పీ హైస్కూల్ లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి కుమార్ హై స్కూల్ హెడ్మాస్టర్ సురేష్ తిరుపతి వేమాన విజ్ఞాన కేంద్రం ట్రస్టు కార్యదర్శి నాగార్జున జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రెడ్డప్ప ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు రామ్కీ రాంకి కలత్తూరు హరిజనవాడ దళితవాడ పాతపాలెం దళితవాడ కలెక్టర్ గ్రామ ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ స్కూల్ జడ్పీ హైస్కూల్ పాల్గొన్నారు.

# కల్లూరు సచివాలయాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ కల్లూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. పరిశీలనాంతరం సంబంధిత సచివాలయం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి సర్వేలను సకాలంలో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని,ఎటువంటి అవకతవకులు లేకుండా సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. విధులు పట్ల ఎటువంటి అలసత్వం వహించకుండా హాజరు పట్టిక నందు క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అనంతరం కల్లూరు గ్రామంలో ఉండేటటువంటి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి పిల్లలతో కాసేపు సరదాగా ముచ్చటించి,అలాగే రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన మెనూ ప్రకారం సరియైన పౌష్టిక ఆహారం పిల్లలకి అందుతుందో లేదో అని పిల్లలని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ మరియు పిల్లలు అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు.ఎంపీడీవో తో పాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శి సి.హెచ్ సురేష్ బాబు సచివాలయ సిబ్బంది అంగన్వాడి ఉపాధ్యాయురాలు పి.భారతి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని కలిసిన నాయుడుపేట ఎన్ఎస్ఆర్ కాలనీవాసులు

## - రైల్వే గేట్ సమస్యపై వినతిపత్రం అందజేత



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటరూరల్

నాయుడుపేట పట్టణం ఎన్ఎస్ఆర్ కాలనీ, విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో గుత్తేదారులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కి వినతి పత్రం అందించి మా సమస్యలను తీర్చాలని ఎమ్మెల్యేని వేడుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీలో పరిధిలో ఎన్ఎస్ఆర్ కాలనీ నందు గల 78 ఆ నెంబర్ రైల్వే గేటు ఉన్నది అక్కడ గత నెల (26/8/2025) నుండి ఇప్పటివరకు మరమతుల పేరుతో గేట్లు మూసి వేయడం జరిగింది. ఆ గేటు ద్వారా ఎంతో మంది ప్రజలు 150 పైచిలుక కుటుంబాలు ఆ గేటు ద్వారా వాళ్ళ రాకపోకలు సాగిస్తున్నారు. అదేవిధంగా ఉదయం నిద్ర లేచి కూలిపోయిన కూలీ వాళ్లు స్కూలుకి కాలేజీకి వెళ్లే విద్యార్థిని విద్యార్థులు మరో దివ్యాంగులు వాళ్ల పని నిమిత్తం వెళ్లడానికి మరియు ఎవరైనా చనిపోతే వారి సవాన్ని తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రస్తుతం వస్తున్న దారిని మూసేయడం వల్ల విద్యార్థులు సుమారు ఐదు కిలోమీటర్లు నడిచిపోవాలని కూలీలు పనికి పోవాలన్న ఏదైనా ప్రమాదం జరిగి హాస్పిటల్ కి వెళ్ళాలన్నా దివ్యాంగులు వృద్ధులు హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న టౌన్ కి వెళ్లాలన్న ప్రజలు అన్నారు. అంతే కాక మా 500 కుటుంబాలు ఎవరైనా చనిపోయిన మా స్మశానం పాత ఎమ్మార్వో ఆఫీసు వెనకాల ఉన్న స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్నందున మా శెవలను సుమారు 5కీ.మీ నడిచి పోవాలి అన్నారు. అలాగే మా ఆడబిడ్డకు చాల మంది పరిశ్రమలకు వెళ్లే వాళ్ళు ఉన్నారు వారు రాత్రి సమయం లో వస్తున్నారు. వారు ఆ సమయంలో దారిలో రావడం చాలా ప్రమాదకరమని ఆ దారిలో ఎంతోమంది తాగుబోతులు అక్కడ మద్యం సేవిస్తూ ఉంటారు ఆ సమయంలో ఆడబిడ్డలు ఆ దారిలో రావాలంటే చాలా ప్రమాదకరమని వారు అన్నారు. కావున మా యందు దయవుంచి మా సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలో పరిష్కరించాలని వారు కోరారు. ఎమ్మెల్యే విజయశ్రీ స్థానికులంగా స్పందించి మీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడుకు చందు, గోవిందు శ్రీనివాస్, జడవెంకటేష్ ,కప్పలమునస్వామి,దార శేఖర్, మోహన్, అశోకు, వెంకటేశ్వర్లు, పెంచలయ్య పాల్గొన్నారు.

# గూడలి గ్రామంలో యూరియా పంపిణీకి శ్రీకారం-ఏఎంసీ చైర్పర్సన్ దారా.ప్రమీల

**రైతు అభివృద్ధే లక్ష్యం. గూడలిలో యూరియా పంపిణీ కార్యక్రమం విజయవంతం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో రైతులకు నేరుగా యూరియా అందజేత దారా.ప్రమీల ఆధ్వర్యంలో గూడలి గ్రామంలో రైతులకు భారీగా పంపిణీ**

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా గూడలి గ్రామంలో యూరియా పంపిణీ కార్యక్రమం ఘనంగా ఏఎంసీ చైర్పర్సన్ దారా ప్రమీల చేతుల మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దారా.ప్రమీల మాట్లాడుతూ..రైతులకు నేరుగా లబ్ధి వ్యవసాయం పురోగతి లక్ష్యంగా ఎరువుల పంపిణీ వేగవంతం సంతోషంగా ఉందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను సమయానికి అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు వ్యవసాయంలో వెనుకబడకుండా పంట దిగుబడులు పెరగాలనే ఉద్దేశంతో యూరియా పంపిణీని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమకు అందించిన యూరియా పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి, దారా.సురేష్, లక్కు.రఘునాథరెడ్డి, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు...

# శ్మశాన స్థల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన జనసేన నాయకులు

**గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి వినతి పత్రం అందించిన తీగల.చంద్రశేఖర్ రావ్**

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం కోగిలి గ్రామంలో హరిజనవాడ శ్మశానంకు వెళ్ళే రోడ్డును అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ కు జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తీగల.చంద్రశేఖర్ రావు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పలు సమస్యల పై వినతిపత్రం అందచేశారు. కోగిలి గ్రామంలో మృతి చెందిన వారిని శ్మశానంకు తీసుకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగా లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే చిన్నపాటి వర్షానికి శ్మశానం కు వెళ్ళే దారిలో నడుము లోతు నీరు నిలబడడం ఆ నీటిలోనే మృతదేహాన్ని తీసుకు వెళ్ళాల్సి వస్తుందన్నారు. స్మశానానికి ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. ఎస్.ఆర్.ఏ టాకీస్ నుండి విందూరు పోయే రోడ్డు మార్గం గతుకులమయంగా మారిందన్నారు. గూడూరు మండలం చవటపాలెం నుంచి దివిపాలెం వెళ్లే మార్గంలో రోడ్డును గత ప్రభుత్వం అభివృద్ధి పరచకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారనీ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లు అభివృద్ధి కొరకు కృషి చేయాలని జనసేన పార్టీ తరపున వినతి పత్రం అందచేయగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విందూరు రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అలాగే కోగిలి శ్మశాన స్థలం అభివృద్ధి పరుస్థామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయ్, సాయికిరణ్, నవీన్ కుమార్, కార్తీక్, రవి, సునీల్, లతీఫ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యా హక్కు చట్టాన్ని సవరించండి

**ఎమ్మెల్సీకిఎస్టీయు కడప జిల్లాశాఖ నాయకుల వినతి**

ప్రజాభూమి,పులివెందుల

విద్యా హక్కు చట్ట సవరణ ద్వారా ఇన్ సర్వీసు టీచర్లను టెట్ నుండి మినహాయించేలా కృషి చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ని ఎస్ టి యు కడప జిల్లాశాఖ అధ్య క్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి సంఘ పులివెందుల ప్రాంతీయు నాయకులు ఆయన స్వగృహంలో కలిసి వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 నుంచి 30 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో సర్వీస్ కలిగిన వారు కూడా నేడు మరల టెట్టు పరీక్ష రాసి అర్హత నిరూపించు కోవాల్సిన అవసరం ఏముందని ఆయనకు తెలి పారు.

విద్యా హక్కు చట్టంలోని 23వ సెక్షన్ ను సవరించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి లక్ష ఇరవై వేల మంది ఉపాధ్యాయుల సమస్యను తీసుకెళ్లాలని ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ సుప్రీం కోర్టులో వేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామని ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు చట్టసభల్లో పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని ఎస్టియు నాయకులు ఎమ్మెల్సీని కోరారు. అలాగే అశాస్త్రీయమైన లోపబోయిష్టమైన విధానంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో



ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని ప్రదం అనే ఎన్జీవో ఈ ప్రశ్న పత్రాలు తయారు చేయడం వలన పాఠ్యపుస్తకాల లోని కంటెంట్ కు ప్రశ్నాపత్రాలకు సంబంధమే లేదని ఒకటి రెండు తరగతుల విద్యార్థికి 8 పేజీల ప్రశ్నాపత్రం 80 మార్కులకు ఇచ్చి రెండున్నర గంటలో రాయమ నడం ప్రతి ప్రశ్న అప్లికేషన్ అప్లికేషన్ మెథడ్ లో ఉండటం పాఠ్యపుస్తకాలలోని అంశాలు కాకుండా ఇతర అంశాలు పరీక్షలకు రావడం ఫలితంగా విద్యార్థికి పరీక్షలపై నమ్మకం పోతుందని ఆయనకు తెలిపారు. పరీక్షలు అంటే ఒక భయావత్వాత వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని ఉపాధ్యా యులకు కూడా ఇది విపరీత పని ఒత్తిడిగా ఫలితం లేని పనిగా మారిందని రాబోవు విద్యాసం వత్సరానికైనా అసెస్మెంట్ పుస్తకాలను పక్కన పెట్టాలని మూల్యాంకన విధానాన్ని సవరించేలా విద్యా శాఖకు సూచన చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం నేతలు ఎమ్మెల్సీని కోరారు.

ఆప్షనల్ హాలిడేల విషయంలో కూడా విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రభుత్వ కార్యాలయాల మాదిరి కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు ఆప్షనల్ హాలిడేని పాఠశాల మొత్తానికి ప్రకటించాలని కోరారు.

ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇన్సర్విస్ టీచర్లకు టెట్ నిర్వహణపై ఉపాధ్యా యులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని దీనికి ఒక పరిష్కారాన్ని ప్రభుత్వం చూ పి స్తుందని అలాగే లోపభూయిష్టమైన పరీక్ష విధానంపై సమీక్షించి సవరణలు చేపట్టేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు బండి సుధాకర్ రెడ్డి, మునిబాబు, ఏ వి సుధాకర్ రెడ్డి, అంగడి నాగేంద్ర,దాదా పీర్ మహేశ్వర్ రెడ్డి కె.వి భాస్కర్ రెడ్డి జి శివారెడ్డి,పి. అలీబాబా, పి. వి. పద్మనాభ రెడ్డి,శ్యాం కుమార్ రెడ్డి బి. రాజారెడ్డి,ఐ. శివశంకర్ రెడ్డి బాలచంద్రారెడ్డి, ఎస్ ధర్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, వై భాస్కర్ రెడ్డి గోవిందు,జనార్దన్ రెడ్డి, కుళ్లాయ్ బాబు, మహబూబ్ బాషా,బి. మహే శ్వర రెడ్డి, గౌతమ్, సురేష్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**క్షేత్రస్థాయిలో ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ప్రజాభూమి ప్రతినిధి, నందివాడ:

ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం ఆయన నందివాడ మండలం, నందివాడ గ్రామంలోని ఆక్వా చెరువులను క్షేత్రస్థాయిలో సందర్శించి ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆన్లైన్లో ఒక్కొక్క దరఖాస్తు చేయడానికి ఎంత సమయం పడుతుందన్న అంశాన్ని అధికారులు ఆచరణాత్మకంగా చేసి చూపించారు. సంబంధిత సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నుంచి విద్యుత్ రాయితీలు, ఇతర పథకాలు వంటి ప్రయోజనాలను పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ఎక్కువమంది సిబ్బందిని వినియోగించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ క్రమంలో ఆయన ఆక్వా సాగు రైతు సుబ్బరాజుతో ముఖాముఖి మాట్లాడి సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, మత్స్య శాఖ జిల్లా అధికారి అయ్యా నాగరాజా, మండల తహసిల్దారు గురుమూర్తి, మత్స్య అభివృద్ధి అధికారులు, తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, ఆక్వా రైతులు తదితరులు ఉన్నారు.

# నెహ్రూ వంటి మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న సామినేని విమలభాను**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



బాలల దినోత్సవ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను పాల్గొని చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గయ్య పేట నియోజకవర్గం వత్సవాయి మండలం మక్కపేటలోని శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ నందు జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో విమల భాను పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేకును కట్ చేసి బాల బాలికల కు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారికి పిల్లలంటే అమితమైన ప్రేమని ఆయన జయంతి రోజున బాలల దినోత్సవం కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నమన్నారు. అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు మంచి ఉన్నత స్థానాలలో రావాలని సూచించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం చాలా అందుబాటులోకి వచ్చిందని దానిని సరైన మార్గంలో వినియోగించుకొని మన సమాజాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సెంచరీ హై స్కూల్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, విశ్వభారతి కళాశాలల కే పద్మ శేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు

**మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**



జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి

ఢిల్లీలో సైతం ఆంధ్ర ప్రదేశ్ లో జరుగుతున్న అభివృద్ధి గురించి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి గురించి మాట్లాడుకుంటున్నా రని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఉక్కు కళావేదికలో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల పట్టణ క్లస్టర్ యూనిట్ బూత్ వార్డ్ గ్రామ అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సులో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీ లో జరిగిన జాతీయ సదస్సులో తనకు పాల్గొనే అవకాశం వచ్చిందని ఆ సదస్సులో సైతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి జాతీయస్థాయి నేతలు సైతం ప్రశంసలు కురిపించారని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాజకీయ నేతగా కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఈవోగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని జాతీయ సదస్సుకు వచ్చిన మేధావులు ప్రముఖులు ప్రశంసించారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రానున్న రోజుల్లో సింగపూర్ కంటే అభివృద్ధి చెందుతుందని పలు వురు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేసినట్టు తెలిపారు. విజయవాడకు సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దిష్టమైన లక్ష్యంతో అడుగులు వేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు .

**జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి 100 కోట్లకు పైగా నిధులు**

జగ్గయ్యపేట పట్టణం మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన 40 సంవత్సరాలలో ఎన్నడూ రానని నిధులు ఈ ఏడాది పట్టణ అభివృద్ధికి మంజూరు అయ్యాయని మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఈ సమావేశంలో వివరించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన మంచినీటి పైపులైన్ మార్పుకు 65 కోట్లు మంజూరు అయ్యాయని, అలానే వివిధ అభివృద్ధి కార్యక్రమాల కింద కోట్లాది రూపాయల నిధులు పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కృషితో మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినట్లు చైర్మన్ రాఘవేంద్ర వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రాజంపేట, శుక్రవారం: ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు అర్జీదారుల వివిధ సమస్యలను ఓపికగా విన్న ఆయన, వాటి పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడైనా తమ వంతు సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ,"ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నాం. అర్జీల స్వభావాన్ని బట్టి వాటిని సంబంధిత అధికారులకు పంపించడంతో పాటు పరిష్కారం అయ్యేలా నిరంతరం ఫాలోఅప్ చేస్తాం" అని అన్నారు అతను మాట్లాడుతూ అత్యధికంగా వచ్చిన అర్జీలు భూ ఆక్రమణలు, భూమి ఆన్లైన్ సమస్యలు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించేవేనని పేర్కొన్నారు. తదుపరి వారం కూడా ప్రజా దర్బార్ తప్పకుండా నిర్వహించనున్నట్లు తెలియజేస్తూ, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బరాజు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెద్దకొత్తపల్లి ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట, పెద్దకొత్తపల్లి: భారతదేశ భవిష్యత్తు నిర్మాణంలో ప్రతి చిన్నారి కీలక పాత్ర పోషిస్తాడని నమ్మిన దేశ తొలి ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు, శాంతి దూత పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పెద్దకొత్తపల్లి MPP పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎల్. గీత, ఎన్. హరినాథ్ రెడ్డి పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ చిన్నారులపై చూపిన ప్రేమ, దేశ అభివృద్ధిలో విద్య పాత్రపై వారు ప్రసంగిస్తూ, బాలల దినోత్సవం అనేది పిల్లల ప్రతిభను వెలికితీసే వేదికగా ప్రతి పాఠశాలలో జరుపుకోవాల్సిన అవసరాన్ని వివరించారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ,"పిల్లలు దేశానికి అస్తిత్వం, అభివృద్ధికి బాటలు వేసే శక్తి. వారి ప్రతి కలను గౌరవించి, మంచి పౌరులుగా తీర్చిదిద్దడం మన బాధ్యత" అని పేర్కొన్నారు.తరువాత విద్యార్థులు నెహ్రూ జీవిత చరిత్రను స్మరించుకునే గీతలు, పాటలు, చిన్న ఉపన్యాసాలతో కార్యక్రమాన్ని సందడి చేశారు. పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవం ఉత్సాహభరితంగా సాగింది.ఉపాధ్యాయులు చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్య, క్రమశిక్షణ, దేశభక్తి విలువలను అలవర్చుకోవాలని సూచించారు.

# హోంగార్డు కుటుంబానికి రూ.30 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ ధీరజ్

**ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా**

ప్రజా భూమి ఒంటిమిట్ట:

అన్నమయ్య జిల్లా రాయచోటి, విధుల్లో ఉన్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు బి. ఈశ్వర్ నాయక్ (HG-323) కుటుంబానికి రూ. 30 లక్షల ప్రమాద బీమా చెక్కును జిల్లా ఎస్పీ ధీరజ్ శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అందజేశారు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఈశ్వర్ నాయక్, గత ఆగస్టు 18న ముదివేడు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ ధీరజ్, వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులు తెలుసుకుని ధైర్యం నూరిపోశారు ఎస్పీ మాట్లాడుతూ,"అంకితభావంతో పనులు చేసే హోంగార్డుల సేవలు పోలీసు శాఖకు ఎంతో విలువైనవి. ఈశ్వర్ నాయక్ అకాల మరణం చాలా బాధాకరం. హోం గార్డు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలబడటం పోలీసు శాఖ బాధ్యత" అని పేర్కొన్నారు కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొనడం ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులు—కౌంటర్ హెడ్ ప్రదీప్, మదనపల్లి బ్రాంచ్ మేనేజర్ అబ్దుల్ రవూఫ్, గవర్నమెంట్ ఆర్ఎం రాజేష్, శాలరీ అకౌంట్ మేనేజర్ హరినాథ్ పాల్గొన్నారు అలాగే హోంగార్డు ఇంచార్జి ఆర్ఎస్ఐ శ్రీను, ఏఆర్ఎస్ఐ బాలాజీ, హెచ్-1 క్లర్క్ గణేష్, పలువురు హోంగార్డులు, బాధితుని కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



# పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ పలు రికార్డులు పరిశీలన

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన దిశగా పాఠశాలకు హాజరుకావాలని అలసత్యం చేస్తే కఠినమైన చర్యలు చెప్పవని మండల విద్యాశాఖ అధికారి నాగరత్న(ఎఫ్ఎసి) హెచ్చరించారు సిద్ధవటం మండలంలోని సాయి నగర్ గ్రామంలో శుక్రవారం సాయి నగర్ఓరియంట్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీలు చేపట్టి పలు రికార్డులు విద్యార్థుల హాజరుపట్టిక తనిఖీలు చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ నాగరత్నం మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, మరియు ఎయిటేడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం ఉంటే కఠినమైన చర్యలు తప్పని ప్రతి ఉపాధ్యాయులు సమయపాలన దిశగా తమ విధులకు హాజరుకావాలని విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కొరకై ఉపాధ్యాయులు అంకితభావంతో చదువు నేర్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాఘవయ్య పాల్గొ న్నారు.

# ఓటర్ జాబితా పై బిఎల్ఓ లు అవగాహన కలిగి ఉండాలి: ఆర్డోఓ చిన్నయ్య



ప్రజాభూమి,పులివెందుల ఓటర్ల జాబితా పై బిఎల్ఓ లు అవగాహన కలిగి ఉండాలని ఆర్డీవో చిన్నయ్య బిఎల్ఓ లకు సూచించారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని సభా భవనంలో ఆర్డీవో చిన్నయ్య అధ్యక్ష తన ఓటర్ జాబితా పై బిఎల్ఓ లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సియల్ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోరల్ రూల్స్ 2026 ట్రైనింగ్ లో భాగంగా ఓటర్ల జాబితాపై పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటిం టికి సర్వే చేసి ఒకరికి రెండు ఓట్లు ఉన్నా ఓటర్లను అలాగే మరణించిన వారి ఓట్లను తొలగింప చేయా లని ఆయన సూచించారు.అలాగే ఓటర్ మ్యాపిం గ్ పై ఏ విధంగా చేయాలి.చేర్పులు మార్పులు ఏ విధంగా చేయాలి అనే దానిపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముడు, డిప్యూటీ తహసిల్దార్ వెంకటరెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, చక్రాయపేట , వేంపల్లి పులివెందుల, తొండూరు మండల బిఎల్ఓ లు ఉన్నారు.

# కార్తీక సోమవారం రోజున లేపాక్షి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్**

ప్రజాభూమి, లేపాక్షి:






ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు. సోమవారం రోజున ఏడు పడగల నాగేంద్రునకు విశేష అభిషేకార్చనలు నిర్వహిస్తామన్నారు. స్వామివారికి పంచామృతాభిషేకం, శత రుద్ర అభిషేకం, ద్రవ్యాభిషేకము, అన్నాభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా దుర్గాదేవి, వీరభద్ర స్వామి, పాపనాశేశ్వర స్వాములకు ప్రత్యేక అలంకరణతో పాటు విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.


# డిజిటల్ పంట నమోదు వివరాలు సరి చూసుకోండి

**మండల వ్యవసాయ అధికారి కాత్యాయని**

ప్రజాభూమి, పుట్లూరు



ఖరీఫ్ 2025 డిజిటల్ పంట నమోదు పూర్తి-పంట వివరాలు సరి చూసు కోవాలని మండల వ్యవసాయ అధికారి కాత్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపుట్లూరు మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఖరీఫ్ 2025 సీజన్ కు సంబం ధించిన అన్ని సర్వే నంబర్లను డిజిటల్ పంట నమోదు లోనికి తీసుకురావడం జరిగిందని రైతు సాగు చేసిన అన్ని పంటలు, బీడుగా ఉన్న భూములు అన్ని కూడా నమోదు చేయడం జరిగినది. ఈ జాబితా మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు పొందుపరచడం జరిగినది. కావున రైతులందరూ తమ సర్వే నంబర్లను పంట వివరాలను సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని తెలియజేయడమైనది. మీ వివరాలు ఏవైనా తప్పుగా నమోదు అయి ఉంటే, మూడు రోజులలో తెలియజేస్తే మీ వివరాలు సరి చేయడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకో వాలని ఆమె తెలిపారు.




Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం, పట్నంలో ఆర్ఆర్బీ హెచ్ ఆర్ జూనియర్ గవర్నమెంట్ కాలేజీలో శుక్రవారం నవంబర్14 బాలల దినోత్సవం కార్యక్రమము ఘనంగా, ఆనందోత్సాహాలతో జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ కళాశాల వి. కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, భారత తొలి ప్రధాన మంత్రి, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం నెహ్రూ సేవలు, బాలలపై ఆయన చూపిన ప్రేమను స్మరించుకున్నారు.కార్యక్రమంలో ప్రసంగించిన ప్రిన్సిపాల్ వి.కేశవరావు మాట్లాడుతూ, "పిల్లలు దేశ భవిష్యత్తు మాత్రమే కాదుదేశ ప్రగతికి పునాది. మీరు పెద్ద లక్ష్యాలు పెట్టుకుని, ఆత్మ విశ్వాసంతో చదువుకోవాలి. జ్ఞానం, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం మిమ్మల్ని జీవితంలో ఎక్కడికైనా తీసుకెళ్తాయి" అని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశం ఇచ్చారు.అలాగే ఆయన విద్యార్థులు బాధ్యతాయుతంగా ఉండాలని, నెహ్రూ చూపిన విలువలైన ప్రేమ, శాంతి, సేవా భావం, సమానత్వం వంటి గుణాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కళాశాల అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళాశాలలో వ్యాస రచన, ఉపన్యాసం మరియు దేశభక్తి గేయాల పోటీలు నిర్వహించబడ్డాయి.వ్యాసరచన పోటీ ప్రథమస్థానంలో బి.అజయ్ , ద్వితీయస్థానంలో కె. దేవి బైపీసీ తృతీయ స్థానంలో ఇ. సత్యవేణి, బహుమతులు అందుకున్నారు. ఉపన్యాస పోటీలో ప్రథమస్థానంలో బి.అజయ్ ద్వితీయస్థానంలో జె. వెంకట సందీప్ ఎంపీసీ. తృతీయ స్థానంలో ఇ. సత్యవేణి, బహుమతులు అందుకున్నారు.దేశభక్తి గేయాల పోటీలో ప్రథమస్థానంలో ఇ. సత్యవేణి, ఈ ద్వితీయ స్థానంలో ఏ .రాకేష్ బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాస్థాయి లో జరిగిన బాక్సింగ్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి నేషనల్స్ కు ఎంపికైన బైపిసి విద్యార్థిని పల్లా మహాలక్ష్మి.ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వి.కేశవరావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కాష్ ప్రైజ్ మరియు మెడల్ తో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డి కాశీ విశ్వనాథం, శోభన్ బాబు, లెక్చరర్స్ డాక్టర్ .శారద, ఓ లక్ష్మీనారాయణ, ఏ జి ఎం సి షేక్ హుస్సేన్ మోహియుద్దీన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లా సురేష్.ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

-కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. భారీ సంఖ్యలో ప్రజలు హాజరై వినతులు, పిర్యాదులు అందజేశారు. అందరి సమస్యలు ఓపికగా వింటూ ఎమ్మెల్యే వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానన్నారు. ప్రజా దర్బార్ వేదికను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 274 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి ప్రసాద్, కొనాల అంబేద్కర్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య అందజేయటమే నెహ్రూజీకి నిజమైన నివాళి.

-లయన్ డాక్టర్ జి.వి.రావు



ప్రజాభూమి ప్రతినిధి –రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యా సంస్థలలో శుక్రవారం బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు నెహ్రూజీ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ బాలలకు అత్యంత ఇష్టమైన నాయకుడిగా నెహ్రూజీ పేరు పొందారని కొనియాడారు. చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందజేయటమే నెహ్రూజీకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. నెహ్రూజీ ఆశయసాధనకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నెహ్రూజీ దేశభక్తి, పరిపాలనా దక్షత చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెహ్రూజీ గొప్పతనాన్ని వర్ణిస్తూ ఆలపించిన గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మోడరన్ స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిచేరు గ్రామంలో స్వామిత్వ గ్రామసభ నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – వెలిచేరు గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీలో స్వామిత్వ కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారి, ఎంపీడీవో బి కె ఎస్ ఎస్ వెంకట రమణ ముఖ్యఅతిథిగా హాజరై స్వామిత్వ యోజన యొక్క లక్ష్యాలు, భూ– యాజమాన్య హక్కుల ప్రాధాన్యత గురించి గ్రామస్తులకు విపులంగా వివరించారు. సభ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ వేములు శ్రీనివాస్, ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి సత్యనారాయణ, కొప్పుల వెంకట రామకృష్ణ, గంటా శివరామకృష్ణ, వరద సూరిబాబు, కొప్పుల ప్రసాదు, మలసాని సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి యామిని, కట్టుగా పంచాయతీ కార్యదర్శి యూత్ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎంపీడీవో స్వామిత్వా పథకం ద్వారా గ్రామస్తులకు కలిగే ప్రయోజనాలు వివరించడంతోపాటు డ్రోన్ సర్వే ద్వారా కచ్చితమైన భూమి మ్యాపింగ్, పక్కా ప్రాపర్టీ కార్డుల జారీ రుణాలు పొందడంలో సులభతరం, ఆస్తి వివాదాలు తగ్గించటం వంటి అంశాలను ప్రజలకు తెలియజేశారు.

గ్రామసభ అనంతరం నిర్వహాకులు ఎంపీడీవో సబ్ సెంటర్ ఆరోగ్య ఉపకేంద్రం సందర్శన, పంచాయతీ కార్యాలయం పరిశీలన, కొత్తగా వెల్నెస్ సెంటర్ నిర్మించుటకు స్థల పరిశీలన ఇతర కార్యక్రమాలలో పాల్గొని అధికారులకు సంబంధిత సిబ్బందికి పలు సూచనలు మార్గదర్శకాలు ఇవ్వడమైనది. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నపిల్లల్లో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను ప్రారంభం దశలోనే గుర్తించాలి

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సివిల్ జడ్జ్ ఎన్ శ్రీలక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని జిల్లా సత్వర చికిత్స కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న బాలలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. చిన్నపిల్లల్లో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సమయానుకూలమైన వైద్య సేవలు అందిస్తే వారు ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపగలరని ఎన్. శ్రీలక్ష్మి పేర్కొన్నారు.జిల్లా సత్వర చికిత్స కేంద్రం అందిస్తున్న వైద్య సేవలను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పీడియాట్రిక్స్ విభాగ హెచ్ఓడి డాక్టర్ మోహనకృష్ణ ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్ జిల్లా సత్వర చికిత్స కేంద్రం పీడియాట్రిషన్ డాక్టర్ ఇంద్రజ వారి బృంద సభ్యులు పీఎల్‌వీలు పాల్గొన్నారు.

## లక్షపత్రి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – మండలంలోని ఆవిడి గ్రామంలో శ్రీ పార్వతి కైలాసేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన లక్షపత్రి పూజా కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమ్మిరెడ్డిపాలెం శ్రీ తాళ్లమ్మా అమ్మ వారి గుడి వద్ద జరిగిన వన సమారాధన, అంబాజీపేట కోర్లపటివారిపాలెం నందు జరిగిన కాపు వన సమారాధన లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, రెడ్డి రామకృష్ణ, సూరవారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేదిరేశ్వరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – మండలంలోని వేదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ 136వ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వి.మురళీకృష్ణ మాట్లాడుతూ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చేసేదే బాలల దినోత్సవం అని ముఖ్యంగా నెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టమని రోజువారిలో కొన్ని గంటలు పిల్లలతో సమయం గడిపేవారని, అంతేకాకుండా ఆయన మన భారతదేశానికి ఎన్నో సౌకర్యాలను కల్పించారన్నారు. అదేవిధంగా స్కూల్ చైర్మన్ ఎం.సుబ్బాయమ్మ మాట్లాడుతూ మనకి స్వతంత్రం వచ్చిన తర్వాత మన భారతదేశ మొదటి ప్రధానమంత్రి నెహ్రూని బ్రిటిష్ వారు భారతదేశాన్ని నిర్మాణస్యంగా చేసి వెళ్లిపోయారని అటువంటి పరిస్థితిలో భారతదేశంలో ఉన్న ప్రజలకి ఏది అవసరమో వాటిని త్రాగునీరు, ఆహారం, విద్య, వైద్యం, కరెంట్ సౌకర్యాలు కల్పించారని చెప్పారు. బాలల దినోత్సవ సందర్భంగా శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ రావులపాలెం వేదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ కు వెళుతున్న 20 మంది విద్యార్థులకు 10,000 రూపాయలు విలువచేసే స్పోర్ట్స్, గేమ్స్ సంబంధించిన డ్రెస్సులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, శ్రీకాశి అన్నపూర్ణదేవి సేవా సంస్థలో ఉన్న సభ్యులకు అభినందనలు తెలియజేశారు. తదుపరి పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.రాంప్రసాద్, కె.ఈశ్వర్ రెడ్డి, సర్వరాయుడు, పి ఈ టి వై ప్రసాద్ పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌ని ఘనంగా సత్కరించిన చింతకాయల విజయ్.



ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

నర్సీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ లో వివిధ పదవులు పొందిన నాయకులందరితో ప్రమాణస్వీకారం మహెూత్సవం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారులు నర్సీపట్నం నియోజకవర్గం యువ నాయకులు, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో జ్యోతుల నవీన్ గారిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించారు.

## శ్రీవినాయక, సుబ్రహ్మణ్యేశ్వర సహిత అయ్యప్ప స్వామి ఆలయంవద్ద మహాఅన్నదాన వితరణ



ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేటలో గుర్రప్పాలెం వెళ్లే రోడ్డులో ఉన్న శ్రీ వినాయక, సుబ్రహ్మణ్యేశ్వర,అయ్యప్ప స్వామి గుడి వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ భక్తులకు అన్నం వడ్డించారు. ముందుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్తీకమహా అన్న ప్రసాద స్వీకరణకుభక్తులు జగ్గంపేట, రామవరం, గుర్రం పాలెం, వంటిపరిసర గ్రామప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చారు.అందరూ సౌకర్యవంతంగా భోజన ,ప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్ళారని నిర్వాహకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, సత్తి సోమరాజు,శ్రీమన్నారాయణ, గోకేడ రమణ తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్

ప్రజా భూమి ప్రతినిధి– అమలాపురం




పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలో గొలుసు దొంగతనాలకు పాల్పడే సాధనాల వెంకటేష్ (35) అనే వ్యక్తిని శుక్రవారం స్థానిక వెంకటాయపాలెం వంతెన వద్ద అరెస్టు చేసినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాహుల్ మీనా తెలిపారు. వెంకటేష్ పై ద్రాక్షారామం మరియు వేరే పోలీస్ స్టేషన్ నందు గతంలోనే ఆరు కేసులు నమోదయ ఉన్నాయని ఆన్లైన్ బెట్టింగ్ లో నగదును కోల్పోయిన వెంకటేష్ ఈజీగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో స్కూటీలపై వెళ్లే మహిళలును టార్గెట్ చేస్తూ వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలిస్తూ పరారీలో ఉన్నాడన్నారు. అలా దొంగిలించిన వస్తువులను తన అమ్మమ్మ ఇంటిలో దాచేవాడని అన్నారు. తనని అరెస్ట్ చేసిన సమయంలో ఇతని వద్దనుండి ఏపీ జీరో ఫైవ్ డిబి 1709 అనే నెంబర్ గల గ్లామర్ బైక్ను 112.784 గ్రాముల ఐదు బంగారపు గొలుసులు, 10 గ్రా.ముక్కుపుడకను స్వాధీనం చేసుకున్నామన్నారు. 2023 2025 మధ్యలో కాకినాడ, కరప,ద్రాక్షారామం, వెంటూరు, ప్రాంతాల్లో ఆరు చైన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఇతని అరెస్ట్ చేయడానికి అయిదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని సుమారు 250 సీసీటీవీ కెమెరాల నువ్వు పరిశీలించామని, తని అరెస్టులో రామచంద్రపురం సిఐ ద్రాక్షారామం ఎస్ఐ క్రైమ్ పార్టీ సిబ్బంది చురుకుగా పని చేశారని వారికి క్యాష్ రివార్డు ప్రకటిస్తున్నామని ఎస్పీ రాహుల్ మీనా అన్నారు.

## శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### హాజరైన మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు.



ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు అధ్యక్షతన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిజగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు,జే వి ఆర్ గ్రూప్స్ అధినేత జీను మణి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తొలుత పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగబాబు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో నెహ్రూ పాత్ర కీలకమైనదనీ,గాంధీజీ కి తోడుగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహనీయుడని,బాలలతో ఎక్కువ సమయాన్ని గడిపేవారని అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని నాగబాబు తెలిపారు. మణిబాబు మాట్లాడుతూ క్రమ శిక్షణతో ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి కి వెళ్లాలని పుట్టిన దేశానికి మంచి పేరు తీసుకురావాలని బాలలకు తెలియజేశారు .అనంతరం చిన్నారుల ప్రదర్శించిన ప్రాజెక్టులు, వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను, తల్లిదండ్రులను ఆకర్షించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జీను మణిబాబు ,విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి,స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ఇంచార్జీలు కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపా ఆనంద్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి పలు తీర్మానాలు



ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు

దెందులూరు నియోజకవర్గం ముఖ్య కేంద్రమైన దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో చర్యలు తీసుకుంటున్నామని దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి అన్నారు. శుక్రవారం దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ సుందరబాబు అధ్యక్షతన అభివృద్ధి కమిటీ బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు పిఎస్సి గా ఉన్న ఆసుపత్రిని సిహెచ్సిగా మార్పు చెందినందుకు ఒక తీర్మానాన్ని, 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు మరో తీర్మానాన్ని,24 గంటలు వైద్యులు ఉండే విధంగా మరో తీర్మానాన్ని ఆసుపత్రిలో రోగులు వారి కోసం వచ్చే సహాయకులు సౌకర్యార్థం ఆస్పత్రిలో మినిమం 50 మందికి భోజన ఏర్పాట్లు లో భాగంగా అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేసేందుకు మరో తీర్మానాన్ని చేయడం జరిగిందని దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి తెలిపారు.

## సింగరాయపాలెం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం షష్టి మహోత్సవాల సమీక్ష సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి–ముదినేపల్లి

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామములో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దేవస్థానం నందు ఈ నెల 26న షష్టి సందర్భంగా జరిగే ఉత్సవాల గురించి ఏలూరు అచ్యుత అంబరీష్ మరియు వివిధ శాఖల అధికారులతో మరియు ఆలయ సిబ్బందితో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని నాణ్యతలో ఎక్కడ రాజి పడవద్దని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చెయ్యాలని పోలీస్ శాఖవారు మరియు విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేస్తా.

### –టిడిపి నగర బీసీ సెల్ అధ్యక్షులు మనోహర్....

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



వెనుకబడిన తరగతుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షులు తంగేటి మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షులుగా తంగేటి మనోహర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మనోహర్ మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి నేటి వరకు బీసీలు వెన్నుముఖగా ఉన్నారని తెలిపారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని బీసీల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనకు తోడుగా ఉన్న కార్యకర్త లకు అండగా ఉంటానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## కాకినాడ - భావ్‌నగర్ ట్రైనుకి ఏలూరు స్టేషన్‌లో హాల్టు ఇవ్వండి

- రైల్వే డీఆర్ఎంకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లేఖ.
- స్పందించిన విజయవాడ డీఆర్ఎం. ఎడ్విన్



ప్రజాభూమి ప్రతినిధి– ఏలూరు జిల్లా

ఏలూరు నియోజకవర్గ ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని కాకినాడ - భావ్‌నగర్ ట్రైనుకి (రైలు నంబర్ 12755/12756) ఏలూరు స్టేషన్ లో హాల్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ కు లేఖ రాశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు నుంచి సూరత్ మరియు షోలాపూర్‌లకు ఎక్కువగా ప్రయాణించే వ్యాపార వర్గాలతో పాటు, అహ్మదాబాద్ మరియు చుట్టుపక్కల ఉన్న ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలకు ఉన్నత చదువుల కోసం ఏలూరు నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరచుగా ప్రయాణిస్తుంటారని, ముఖ్యంగా ఈ ప్రాంత భక్తులు శ్రీ స్వామినారాయణ మందిర్, శ్రీ తక్తేశ్వర్ ఆలయం, ఇస్కాన్, శ్రీ ద్వారకాధీష్ ఆలయం, బెట్ ద్వారకా ఆలయం మొదలైన యాత్రా స్థలాలను సందర్శించుకుంటుండటం తో నిరంతరం డిమాండ్ ఉందనే విషయాన్ని రైల్వే శాఖ దృష్టికి తీసుకువచ్చారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

కాకినాడ - భావ్‌నగర్ మధ్య వారానికోసారి నడిచే ఈ ట్రైనుకి రాజమండ్రి తర్వాత విజయవాడ వరకూ హాల్ట్ లేకపోవడం ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని చెబుతూ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ మేనేజర్ కు రాసిన లేఖలో వివరించిన ఎంపీ, ఏలూరులో హాల్టు ఏర్పాటును పరిశీలించాల్సిందిగా కోరారు. ఏలూరు నియోజకవర్గం తయారీ మరియు వ్యవసాయ కేంద్రంగా ఉందని, ముఖ్యంగా వస్త్ర, తోలు వస్తువులు, తివాచీలకు కేంద్రంగా, మరియు ఆయిల్ పామ్, బియ్యం, పొగాకు మరియు చక్కెరకు ప్రముఖ వ్యవసాయ ప్రాంతంగా కూడా ఉందని అందువల్ల ఏలూరులో హాల్టు ఏర్పాటు అన్ని వర్గాల ప్రజలకూ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు.

**స్పందించిన డీఆర్ఎం..**

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాసిన లేఖకు రైల్వే అధికారులు స్పందించారు. కాకినాడ - భావ్‌నగర్ ట్రైనుకి ఏలూరులో హాల్టు ఇచ్చే విషయంపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెబుతూ ఎంపీకి రాసిన ప్రత్యుత్తరంలో సమాధానమిచ్చారు విజయవాడ అడిషనల్ డీఆర్ఎం ఎడ్విన్.

## పేదల సొంతింటి కళ నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి

### కలెక్టర్ నాగరాణి



ప్రజా భూమి ప్రతినిధి–ఆకివీడు

పేదవాడి సొంత ఇంటి కల నిజం చేసే దిశగా కూటమిప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పీఎంఏవై గృహప్రవేశాలు లో భాగంగా మండలం లోని తాళ్లకోడు 74 ఎకరాల లేఅవుట్ లో గృహప్రవేశాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశాలు చేసి వారికి నూతన వస్త్రాలను అందించారు అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జిల్లాలో ఆరువేల ఇల్లుమంజూరయ్యాయని తెలిపారు. వాటిలో ఇప్పటికే 600 పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వాటిని గృహప్రవేశం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఇల్లుమంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చయ్య, డిఈ పి.శివరామరాజు, ఏఈలు కె.నాగేంద్ర, ఎమ్.ఎస్ అభితేజ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కె. శ్రీనివాసరావు, కుప్పనపూడి గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ, ఆకివీడు ఎక్స్ ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి ప్రసాద్, ఉండి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, కోపల సాయిబాబా,గంధం ఉమా, టిడిపి నాయకులు మద్దిశెట్టి త్రిమూర్తులు, బిజెపి నాయకులు కట్ రెడ్డి ఏడుకొండలు, కూటమి నాయకులు జన్ను గోపిరాజు, బండి కొండ, వెలగపల్లి అప్పులు,, అల్లాడి బాలాజీ శాఖ డిఈ, ఏఈలు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పెదపాడులో గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు



పెదపాడు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మరియు భారతదేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు బాల దినోత్సవం సందర్భంగా పెదపాడు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్,ఎంపీపీ స్కూల్ హెచ్ఎం పి అంజనీదేవి,ప్రభుత్వ కాలేజీ లైబ్రేరియన్ జి పుల్లయ్య నాయుడు, శ్రీ కృష్ణ గురుకులం పాఠశాల కరస్పాండెంట్ బి వంశీ మోహన్, పెదపాడు ఏఎస్ఐ ఎం గజపతిరావు లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటమునకు పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా గుత్తా అనిల్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలను విద్యార్థిని విద్యార్థులు కుల,మతాల భేదం లేకుండా అందరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాల ని,పుస్తక పఠనం చేయాలని,తద్వారా జ్ఞాన సముపార్జన చేసి అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని కోరినారు. ఈ ప్రారంభోత్సవమునకు హై స్కూల్ మాస్టర్లు యు వి సత్యనారాయణ, ఎం వీరబాబు ,శ్రీకృష్ణ గురుకులం పాఠశాల మాస్టర్లు ఎస్ వెంకటేశ్వరరావు, జి అంజిబాబు పాల్గొనినారు.ఈ కార్యక్రమంనకు హై స్కూల్ సోషల్ మాస్టర్ బి నాగరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగు గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు విరివిగా పాల్గొని గ్రంథాలయంలో నిర్వహించు వివిధ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరినారు. ఈ కార్యక్రమమునకు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు.పాల్గొని వారికి బిస్కెట్ ప్యాకెట్లు,చాక్లెట్లు అందించారు .ఈ కార్యక్రమం విజయవంతం చేసి ప్రారంభించిన ఆహ్వానితులకు, గ్రంథాలయ అధికారి డి జాన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర కార్మిక సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్గా ఎంపిక చేసినందుకు అభినందనలు తెలియజేసిన చలపతి

ప్రజా భూమి ప్రతినిధి–కలిదిండి



కలిదిండిలో శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు నల్లగోపుల వెంకట చలపతి తన మీద నమ్మకంతో కష్టాన్ని గుర్తించి రాష్ట్ర లేబర్ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలానే తమ స్వగ్రామం కలిదిండి మండలం అగ్రహారం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి నూతన ఆలయమునకు టిటిడి శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏడు లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు దేవాలయం పంతులు బుజ్జి తో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

### నిరసన కార్యక్రమం చేపట్టిన అంగన్వాడీ సిబ్బంది.




ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ బుట్టాయగూడెం మండలంలో అంగన్వాడీ సిబ్బంది అన్ని సచివాలయంలలో నిరసన తెలియజేసి, అనంతరం సచివాలయ సెక్రెటరీకు వినతిపత్రం అందించారు. అంగన్వాడీ సిబ్బంది శుక్రవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లల తగ్గిపోతున్నారనే కారణంతో అంగన్వాడి కేంద్రాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని ప్రీస్కూల్ చేయాలంటే 3 నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో నమోదు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని, మెనూ క్వాలిటీ పెంచాలని, ప్రి స్కూల్ పిల్లలకు యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ పిల్లలకు మెనుగా బియ్యం 75 గ్రాములు, పప్పు 15 గ్రాములు, ఆయిల్ ఐదు గ్రామాలు ఇస్తున్నారని, ఈ పరిమాణాన్ని పెంచాలని, ప్రిస్కూల్ పిల్లలకు గుడ్లు, పాలు, భోజనం 12. 30 గంటలకి పూర్తవుతుందని, పిల్లలందరూ సాయంత్రం నాలుగు గంటల వరకు సెంటర్లోనే ఉంటున్నారని, వారికి సాయంత్రం స్నాక్స్, బిస్కెట్లు ప్రభుత్వం అందించాలని అన్నారు, అంగన్వాడి సెంటర్లను ప్రీస్కూల్ పిల్లలతో బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు కె.పుష్ప, నాగరత్న, తెల్లం రామలక్ష్మి, రామయమ్మ,, సీత, జ్యోతి, సుధ, కృపమణి, నూర్జహాన్, ఆకాశమ్మ, వెంకయమ్మ, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రీవెన్స్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి–కొయ్యలగూడెం

మండలం మార్కెట్ యాడ్ నందు గ్రీవెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన కూటమి నాయకులు. ఈ కార్యక్రమనికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు వారి సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి సమస్యలను తీర్చడమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని ప్రజా సమస్యలను వెంటనే తీర్చాలంటూ వెంటనే అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగిందని చెరువుపై పనులు మరమ్మతులు చేపట్టాలి, ప్రజా సౌకర్యార్థం సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,గ్రావెల్ రోడ్లు,మండలంలోని కళింగ పేటలో 11 కేవీ కరెంటు సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామని అదేవిధంగా గవరవరం గ్రామంలో రెవిన్యూ సమస్యలు కొయ్యలగూడెం పెన్షన్ సమస్యలకు పరిష్కరిస్తామని అదేవిధంగా అశోక్ నగర్ కి చిందిన పూర్తి మానసిక వికలంగురలు ఎస్కే అలీషా కి సదరం సమస్యతో ఇబ్బంది పడుతున్న ఆమెకు మానసిక రోగి వారు పూర్తి వికలాంగురాలికి సదరంలో నూరు శాతం ఇవ్వాలనీ ఆయన అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు మడకం కన్నపరాజు, పెండ్యాల రమాదేవి, నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకట నారాయణ,పారెపల్లి రామారావు, బొబ్బర చిన్నరాజు,నిమ్మగడ్డ రవీంద్ర, పొట్ట రామారావు,జారం చాందిని, ఆకుల అరుణ,గవరవరం సొసైటీ అధ్యక్షులు దుగ్గిరాల బోస్, కన్నాపురం సొసైటీ అధ్యక్షులు ఎం.వీర్రాజు,మంగిన కొండ,పారెపల్లి నరేష్,పివివి సత్యనారాయణ, చాపల చిన్నబాబు, ఎంపీటీసీ షేక్ బాజీ,తేజ,తిలక్ గార్లు తదితరులు పాల్గొన్నారు

## చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి పుస్తకావిష్కరణ పోస్టర్లు విడుదల

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.



ఈనెల 19వ తేదీన చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి పుస్తకావిష్కరణ సభ జయప్రదం చేయాలంటూ గోడ పత్రికలను బుట్టాయగూడెంలో విడుదల చేశారు. స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం కామ్రేడ్ రామ నరసయ్య భవన్లో శుక్రవారం హైదరాబాదులో ఈనెల 19వ తేదీన జరుగు చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి పుస్తక ఆవిష్కరణ సభ ను జయప్రదం చేయాలంటూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు కారం రాఘవ మాట్లాడుతూ విప్లవోద్యమ నిర్మాణతలలొ ఒకరైన చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన హైదరాబాద్, సౌందర్య విజ్ఞాన కేంద్రంలో జరుగు పుస్తకావిష్కరణ మరియు సదస్సులను జయప్రదం చేయాలని పార్టీ కేంద్ర కమిటీ ప్రచురించిన పోస్టర్లను బుట్టాయిగూడెంలో ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం విప్లవకారులు అనేక పోరాటాలు చేశారని, దాని ఫలితాలు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీల నేటికీ అనుభవిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అటవీ సంపదను, అటవీలో ఉన్న ఖనిజ సంపదను ఆదానికి దోచిపెట్టడం కోసం విప్లవకారులపై, ఆదివాసీలపై తీవ్రమైన దాడులు చేస్తున్నదని విమర్శించారు కగార్ ఆపరేషన్ పేరుమీద ఏకపక్షంగా విప్లవకారులను చంపేస్తున్నారని అమాయక ఆదివాసి ప్రజలను కూడా చంపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిలో ఆదివాసీలకు జీవించే హక్కులు లేకుండా సైన్యాన్ని దింపి దాడులు చేస్తున్నారని, ఆదివాసి చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా దేశభక్తియుత పోరాటాలకు భారత ప్రజానికం సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి రమణ మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 1944 నుండి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, రాసిన అనేక పుస్తకాలు అందుబాటులో లేనందున, వాటిని మరల నేడు ముద్రించి పుస్తకాలుగా తీసుకు వస్తున్నారని అన్నారు. ఈ పుస్తక ఆవిష్కరణకు సిపిఐ ఎంఎల్ కేంద్రం నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు,ప్రధాన వక్తులుగా వీకే పటోలే, వేములపల్లి వెంకటరామయ్య,పి ప్రసాద్, జె వి చలపతిరావు బి ప్రదీప్ చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు,టి సుధాకర్, తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజల హాజరవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ఈ భూషణం, ఐ ఎఫ్ టి యు నాయకులు మొల్లేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం




మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిలు ఎల్. సత్యనారాయణ అధ్యక్షతన మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జహార్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 న బాలల దినోత్సవాన్ని జరుపుతున్నారని, పిల్లల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమకు గుర్తుగా దీనిని నిర్వహిస్తున్నారన్నారు. పిల్లలే దేశానికి నిజమైన బలం, భవిష్యత్తు అని నెహ్రూ భావించారని, 1964లో నెహ్రూ మరణానంతరం ఆయన వారసత్వాన్ని, పిల్లల విద్య, సంక్షేమం కోసం ఆయన చేసిన జీవితకాల అంకితభావాన్ని గౌరవించటానికి భారత ప్రభుత్వం నవంబర్ 14న బాలల దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిందన్నారు.

**బాలల దినోత్సవం ప్రాముఖ్యత**

పిల్లలపై ప్రేమ, సంరక్షణ, అభివృద్ధికి అవకాశాలు ఇవ్వడంతో పాటు,పిల్లల మనస్సులను పెంపొందించుకోవాల్సిన ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందని అన్నారు.ఒక దేశ పురోగతి పిల్లల చేతుల్లోనే ఉందని,వారి విద్య, శ్రేయస్సు చాలా ముఖ్యమని బాలల హక్కులు, విద్య, సమానత్వం, దుర్వినియోగం, బాల కార్మికుల నుంచి రక్షణ వంటి ముఖ్యమైన సమస్యలను దీనిలో భాగంగా పిల్లలు చదువుకోవడానికి, వారిలోని క్రియేటివిటీని ప్రోత్సహించడానికి, వారు అభివృద్ధి చెందడానికి అవసరమైన, సురక్షితమైన సహాయక వాతావరణాన్ని ఇవ్వడంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.లక్ష్మీకాంతం, శ్రీనివాస్, హరిబాబు, సురేష్, భవాని, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 15
శనివారం 15, నవంబర్ 2025

# నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై చర్యలు

- మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే
- మధ్యాహ్న భోజన బియ్యం పక్కదారిపట్టించే సంబంధింత అధికారులపై చర్యలు
- నూరుశాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనం స్వీకరించాలి
- మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు
- ఎట్టిపరిస్థితులలో భోజన నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- మధ్యాహ్న భోజనంపై అధికారులు, ఎంఈఓ లతో
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీ లపై, సక్రమంగా పర్యవేక్షించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో బోజన పథకం అమలులపై సంబంధిత శాఖల అధికారులు, ఎంఈఓ లతో శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులలో పౌష్టికాహార లోపం లేకుండా ఉండేలా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ను అమలు చేస్తున్నదని, అటువంటి పథకాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో నిర్దేశించిన మెనూ ప్రకారమే భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల లోను రాజీ పడవద్దని, నాణ్యమైన బియ్యం, కూరగాయలు, ఆహార తయారీ పదార్థాలు నాణ్యతో ఉండేలా చూడాలని, భోజనం తప్పనిసరిగా పూర్తి శుచి , రుచిగా ఉండాలన్నారు. కొన్ని పాఠశాలల్లో భోజనం రుచిగా లేని కారణంగా కొంతమంది విద్యార్థులు భోజనం స్వీకరించడం లేదని, అందుకుగల కారణాలు, లోపాలను గుర్తించి నూరుశాతం మంది విద్యార్థులు భోజనం స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న బొజనంపై విద్యార్థులు, తల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. నాణ్యమైన బియ్యం మాత్రమే వినియోగించాలని, భోజనం తయారీ పదార్థాలు పరిశీలించాలని, ఏజెన్సీ వారు రుచిగా వండేలా చూడాలని, లేనిపక్షంలో ఏజెన్సీ ని మార్చాలన్నారు. మధ్యాహ్న భోజనానికి వినియోగించే బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని, మధ్యాహ్న భోజనం తయారీ కిచెన్, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉండాలని, ఎంఈఓ లు తరచూ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, నాణ్యత సక్రమంగాలేని వాటిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సక్రమంగా పాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించని ముసునూరు, పెదవేగి, పెదపాడు, ఉంగుటూరు ఎంఈఓ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలనీ కలెక్టర్ డీఈఓ ని ఆదేశించారు. ఇటీవల ఆహార కమిషన్ సభ్యులు తనిఖీలో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, మహిళలకు అందించే ఆహారం నాణ్యత లేకపోవడం, నూనె, గుడ్లు వంటి స్టాక్ సక్రమంగా లేనట్లుగా గుర్తించారని, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఇంత అధ్వాన్న పరిస్థితులలో ఉండడంపై ఐసిడిఎస్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపి ఓ లు సరైన పర్యవేక్షణ, తనిఖీలు లేక పోవడంతో ఎటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపి ఓ లు అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు చేసిన వివరాలను తనకి సమర్పించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి శారద, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మూర్తి, డిఎస్ ఓ విలియమ్స్, ఎంఈఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పవర్ పేట యూపీ హెచ్సీలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జాన్ అమృతం తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం గురించి మాట్లాడుతూ మధుమేహం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ మరియు వచ్చిన తర్వాత ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో ఆమె వివరించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 14న నిర్వహిస్తారన్నారు. మధుమేహ (షుగర్ వ్యాధి) నియంత్రణకు అవసరమైన ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టినరోజు జ్ఞాపకార్థం ఈ తేదీని ఎంపిక చేశారన్నారు. ఈ దినోత్సవం మధుమేహం గురించి, దాని వల్ల వచ్చే ప్రమాదాల గురించి మరియు దానిని నివారించడం, గుర్తించడం, చికిత్స చేయడం ఎంత ముఖ్యమో ప్రజల్లో అవగాహన పెంచడానికి ఉద్దేశించబడిందన్నారు. అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో 1991లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించారన్నారు.

**మధుమేహం**

మధుమేహం అనేది దీర్ఘకాలికంగా ఉండే ఒక జీవనశైలి వ్యాధి. ఇది శరీరంలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడం లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్‌కు శరీరం సరిగా స్పందించకపోవడం వల్ల రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయిలు పెరగడానికి దారితీస్తుంది. దీర్ఘకాలం పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో లేకపోతే, గుండె సమస్యలు, కిడ్నీ




జబ్బులు, దృష్టి లోపం, నాడుల దెబ్బతినడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

**నివారణ మరియు నియంత్రణ**

మధుమేహాన్ని నియంత్రించడానికి లేదా దాని ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం:

**ఆహార నియమాలు:**

పండ్లు, కూరగాయలు మరియు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలను తీసుకోవడం. తీపి, కొవ్వు పదార్థాలు, మైదా వంటి వాటిని తగ్గించడం.

**వ్యాయామం:** ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవడం లేదా వ్యాయామం చేయడం.

**బరువు నియంత్రణ:** ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం.

**పరీక్షలు:** క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవడం.

కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. నరేంద్ర కృష్ణ, ఏవో డాక్టర్ గంగాభవాని , డా. పూజా, డా. ట్వింకిల్, యూపీఎస్సీ డా. గౌతమ్ రాజు, డా. భార్గవి, డిఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది మరియు యూపీహెచ్సీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 2026, 2027 సంవత్సరాలకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ

## మీడియా సంస్థల వివరాలు పోర్టల్ లో పొందుపరిచేందుకు సంబంధిత వివరాలు విజయవాడ డైరెక్టర్ కార్యాలయంనకు అందించాలి

## జిల్లా సమాచార, పౌర సంబందాల అధికారి యు. సురేంద్రనాద్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పనిచేస్తున్న పాత్రికేయులకు రెండు సంవత్సరాల (2026, 2027) కాలపరిమితికి సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్ లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు. సురేంద్రనాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 రెండు సంవత్సరాలకు జారీ చేసే అక్రిడిటేషన్స్ కు నిబంధనల మేరకు అర్హత కలిగిన పాత్రికేయుల దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా స్వీకరిస్తారన్నారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ ఏడాది నవంబర్ 30 నాటికి ముగుస్తున్నందున నూతన అక్రిడిటేషన్స్ జారీ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దరఖాస్తుల నమోదుకు ముందుగా మీడియా సంస్థల వివరాలు పోర్టల్ లో పొందుపరచవలసి ఉన్నందున సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి మరియు జిరాక్స్ కాపీలను డైరెక్టర్ వారి కార్యాలయం, సమాచార, పౌర సంబంధాల శాఖ, పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, రెండవ అంతస్థులోని విజయవాడ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం పాత్రికేయులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ https://mediarelations.ap.gov.in లో సూచించిన విధంగా సంబంధిత వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలి

- రుణాలు చెల్లించని లబ్ధిదారుల వాహనాలు జప్తు చేయడం జరుగుతుంది
- ఎస్సీ కార్పొరేషన్ ఈడి ముక్కంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

స్వచ్ఛత ఉద్యమి యోజనలో భాగముగా NSKFDC పథకపు నిధులతో స్వచ్ఛంధ్రా కార్పోరేషన్ మరియు యస్.సి కార్పోరేషన్ సమన్వయముతో మురుగు శుద్ధి వాహనములను 5 గురు గ్రూపు సభ్యులకు ఒక వాహనమును చొప్పున మునిసిపల్ కార్పోరేషన్, ఏలూరునకు 4 మురుగు శుద్ధి వాహనములు మంజూరు చేసి 2024వ సం.లో పంపిణీ చేయుట జరిగినదని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. ముక్కంటి చెప్పారు.కాని, 4గురు మురుగు శుద్ధి వాహనముల లబ్దిదారులు యస్.సి కార్పోరేషన్ కార్యాలయమునకు చెల్లించవలసిన నెలవారి వాయిదాలు సక్రమముగా చెల్లించకపోవుట, వాయిదాలు చెల్లించు విషయములో ఈ కార్యాలయము సిబ్బంది చరవాణి ద్వారా పలుమార్లు తెలియజేసినపట్టికి, నోటీసులు జారీ చేసినను



బహు అలసత్వము ప్రదర్శించినందున, .217, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తేది.12-08-2025 నిబంధనల మేరకు మరియు శ్రీయుత మేనేజింగ్ డైరెక్టరు, జూమ్ కాన్ఫరెన్స్ ఆదేశముల ననుసరించి పై తెలిపిన మురుగు శుద్ధి వాహనములను కార్యనిర్వాహక సంచాలకులు వారి సిబ్బంది మరియు మునిసిపల్ సిబ్బంది సహాయముతో ది.14-11-2025వ తేది ఉదయం స్వాధీనము చేసుకోనడమైనదన్నారు. . 48 గం.లోగా యస్.సి కార్పోరేషన్, ఏలూరునకు బకాయి పడిన సొమ్ము చెల్లించినచో సదరు వాహనములను తిరిగి లబ్దిదారులకు అప్పగించబడును. బకాయి పడిన సొమ్ము చెల్లించుటలో విఫలమైతే సదరు వాహనములను 217, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తేది.12-08-2025 నియమ నిబంధనల ననుసరించి ఆసక్తి కలిగిన అభ్యర్ధులకు జాయింట్ కలెక్టరు, ఏలూరు వారి అనుమతితో ఇతరులకు కేటాయించబడునన్నారు. అదేవిధముగా చింతలపూడి, జంగారెడ్డిగూడెం మరియు నూజివీడు మునిసిపాలిటీల పరిధిలో ఒక్కొక్క వాహనమును కేటాయించడమైనది. సదరు లబ్దిదారులు కూడా సక్రమముగా నెలవారి వాయిదాలు యస్.సి కార్పోరేషన్, ఏలూరునకు చెల్లించనిచో వారి వాహనములను స్వాధీనము చేసుకొనుటకు అవకాశము కలదన్నారు.

# కాస్మో కల్చరల్ సంస్థ సామాజిక సేవలు స్ఫూర్తిగా నిలిచాయి

## మాజీ శాసనసభ్యులు ప్రసాద్ రాజు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ సంస్థ క్రీడలను ప్రోత్సహిస్తూ, స్వర్గీయ బుద్ధవ కారం రాజు పేరుతో నిర్వహించడం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నరసాపురం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలో ముగింపు మరియు బహుమతి ప్రధానోత్సవ సభ కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ సంస్థ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సభలో మాజీ శాసనసభ్యులు ప్రసాద రాజు, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ రావులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో గాంధీ భగవాన్ రాజు ఆధ్వర్యంలో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని



ప్రసాదరాజు కోరారు. మరో ముఖ్య అతిథి పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కరరావు మాట్లాడుతూ కాస్మో కల్చరల్ క్లబ్ సంస్థ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు జరగడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో క్రీడలకు ప్రాధాన్యతీస్తూ జాతీయస్థాయిలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే కాలంలో కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో అందించే క్రీడలు, సేవా కార్యక్రమాలకు సమస్త సభ్యులు కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహించడానికి బుద్ధ అవతారం రాజకుమారుడు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ సభలో 55 సింగిల్ విన్నర్ ఆర్ ఎం రమేష్ రాజ్, 75 రన్నర్ ఏ ఎస్ ఎన్ రాజు, అలాగే 45 విన్నర్ లకు బహుమతులను ముఖ్య అతిథులు ప్రసాద్ రాజు, కోడి విజయభాస్కర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విశాఖపట్నం కు చెందిన ప్లేయర్ ఎం వి ఎల్ ఎన్ రాజు మాట్లాడుతూ సౌత్లో 9 ప్రాంతాల్లో ఈ జాతీయ స్థాయిలో టోర్నమెంట్లు జరుగుతాయని పాలకొల్లులో అన్నిటికంటే ప్లేయర్లకు మంచి ఆతిథ్యం గౌరవం ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. సభకు ముందుగా టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి ఎస్ వి ఆర్ ఎస్ ఎన్ రాజు స్వాగతం పలికారు. ఈ సభలో వివి సోమరాజు, రమేష్ రాజు, అయుష్టా కార్యదర్శి రాంబాబు, ఆర్ సత్యనారాయణ రాజు, గోపాలకృష్ణంరాజు, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, కోటి రామచంద్ర రాజు, పిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా పరిషత్ సమీక్ష సమావేశం




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

శుక్రవారం 11.00 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 48 మండల పరిషత్ కార్యాలయాలలో పనిచేస్తున్న ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు , ఏవో ,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, సీఈఓ డిప్యూటీ సీఈఓ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో 2024-25 మరియు 2025-26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయాల కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, పరిపాలన సంబంధిత అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా క్రింది విషయాలపై అధికారులు సమగ్ర నివేదికలను సమర్పించారు:అన్ని రకాల గ్రాంట్ల సర్దుబాటు పురోగతి గౌరవ వేతనాల విడుదల, పెండింగ్ అంశాలు,సాలుసరి పరిపాలన నివేదికల అప్‌డేట్ ఆడిట్ పేరాల పరిష్కారం, ఇయర్‌మార్క్ ఫండ్స్ వినియోగం మరియు పెండింగ్ పనులు, ఆర్టీఐ నివేదికలు మరియు సమయానుకూల సమాధానాలపై సమీక్ష సమావేశములు జరుగునప్పుడు ప్రజా ప్రతినిధులకు ఖచ్చితంగా ఆహ్వానించాలి . జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మండల స్థాయి పనితీరు మెరుగుపరచడానికి సమయపాలన, పారదర్శకత, ఖచ్చితమైన ఆర్థిక నిర్వహణ తప్పనిసరి అని సూచించారు. అన్ని మండల పరిషత్ కార్యాలయాలు పెండింగ్ ఉన్న గ్రాంట్లు మరియు ఆడిట్ పేరాలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని, నివేదికలను సమయానికి సమర్పించాలని ఆదేశించారు.సీఈఓ మరియు డిప్యూటీ సీఈఓలు మండల స్థాయిలో సమన్వయాన్ని మెరుగుపర్చడం, ఫండ్ల వినియోగంపై బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకోవడం, ప్రజా సేవలు వేగవంతంగా అందించడంపై సూచనలు చేశారు.జిల్లాలో మండల పరిషత్ కార్యాలయాల పనితీరును మరింత బలోపేతం చేయడానికి ఈ సమీక్షా సమావేశం కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు.

# ముదినేపల్లి లో గ్రంథాలయ వారోత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి

ముదినేపల్లి లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవలను కైకలూరు నియోజక వర్గ శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ గ్రంథాలయ శాస్త్ర పితామహులు అయ్యాంకి వెంకటరమణయ్య చాచా నెహ్రూ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించి నారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యం పెంపొందించుటకు జిల్లా గ్రంథాలయం సంస్థ వారు సరఫరా చేసిన నూతన కంప్యూటర్లను ప్రారంభించి. తదుపరి 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవము ల గోడ ప్రతులను ఆవిష్కరించారు. తదుపరి ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయం నకు వచ్చి అందుబాటులో ఉన్న కంప్యూటర్ లను, పుస్తకాలలో ఉన్న విజ్ఞాన ను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ముదినేపల్లి సర్పంచ్ శ్రీమతి నిమ్మగడ్డ కైకమ్మ చల్లగుళ్ల శోభనా ద్రి చౌదరి కోడూరు శేషుబాబు బొర్రా చలమయ్య , పోసిన పాండు రంగారావు కోటప్రోలు కృష్ణ బొంగు రవికుమార్ సత్యవోలు నాగ లక్ష్మి, రామకృష్ణ ,మోటే పల్లి హనుమాన్ ప్రసాద కనకరావు కొత్తూరు సుబ్బారావు జడ్పీహెచ్ స్కూల్ గౌతమ్ స్కూల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్ని కార్యక్రమం లో పాల్గొన్నారు

# శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. చంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ వి. సుభాష్ వారోత్సవాలను ప్రారంభించి, పుస్తకాల ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన చేశారు. పుస్తకాలు ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానవృద్ధికి మూలస్థంభాలని పేర్కొన్నారు.కళాశాల గ్రంథాలయ అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థులలో చదవు అలవాటును పెంపొందించడంలో ముఖ్య పాత్ర వహిస్తాయని కళాశాల యాజమాన్య ముఖ్య నిర్ణయం. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్, క్విజ్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రకటిస్తారు.. ఈ పోటీలకు వివధ కళాశాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్ని వారి ప్రతిభను కనపరచుకుంటారు.కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శనలు అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్ని విజయవంతం చేశారు.

# దెందులూరు టీటీడీ కల్యాణ మండపం లో డయాబిటిస్ ఉచిత వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి- దెందులూరు

చిన్న వయసులోనే డయాబిటిస్ వచ్చిన పిల్లలు, ఇదివరకే పేరు నమోదు చేయించుకొన్న డెబ్భైమందికి ఇన్సులిన్ ఇంజక్షన్లు, రక్త పరీక్ష పరికరాలు మందులు, వైద్య సదుపాయాల్ని, ఉచితంగా అందచేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, రిజిస్టర్ చేసుకొన్న డెబ్భైమంది ఇన్సులిన్ ఇంజక్షన్లు తీసుకొంటున్నచిన్న పిల్లలకు డాక్టరు ప్రిస్క్రిప్షన్ చీటీతో పాటు, అవసరమయిన డాక్యుమెంట్ కాపీలు ఇచ్చి ఇన్సులిన్ ఇంజక్షన్లు, రక్త పరీక్ష పరికరాలు మందులు, ఇస్తున్నామని వంకినేని భానుప్రకాష్ తెలిపారు.ముఖ్య అదితిగా దెందులూరు శాసన సభ్యులు గౌరవనీయులు చింతమనేని ప్రభాకర్ విచ్చేసారని అన్నారు. అలాగే ఏలూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మాగంటి ప్రసాద్ ఉంగుటూరు డయాబిటిస్ రీసెర్చ్ సొసైటీ తరఫున, ఆరోగ్య కార్య నిర్వాహకులు పాతూరి వంశీకృష్ణ, పాతూరి విజయకుమార్, ప్రొఫెసర్ డాక్టరు పాతూరి విష్ణుప్రియ , విచేసారన్నారు. ఈ సందర్భంగా దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ మందుల పంపిణీ ఆరంభించి, చిన్న పిల్లలకు ఆశీస్సులు, ఒకొక్కరికీ రెండువందల గ్రాముల ప్రోటీన్ పౌడి డబ్బాలు అందచేసారు.

# జాతీయ బాలల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

- మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కి ఘన నివాళి,సహకార జెండా ఆవిష్కరణ,లాకర్‌లు ప్రారంభోత్సవం..
- సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్ ఆధ్వర్యంలో
- జాతీయ బాలల దినోత్సవం,అఖిలభారత సహకార వారోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం

పోలవరం మండలం కృష్ణారావుపేట సొసైటీ ఆవరణలో సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం వేడుకలు,72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొని బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు సందర్భంగా సహకార జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా రాష్ట్ర సహకార బ్యాంకు, జిల్లా సహకార కేంద్రాబ్యాంక్ వారి 80 శాతం కోఆపరేటివ్ డెవలప్మెంట్ ఫండ్ గ్రాంట్ తో కొనుగోలు చేసిన లాకర్ ను బొరగం శ్రీనివాస్ ప్రాభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని రేపటి తరాన్ని అన్నివిధాలా శక్తివంతంగా సమర్థవంతంగా తీర్చిదిద్దడం కోసం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. తల్లికి వందనం పథకం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు, వంటి స్ఫూర్తి ప్రదాతల పేర్లు తో పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని అర్థం చేసుకుని బాలలందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సహకార సంఘాలు దేశానికి పట్టుకొమ్మలని, వాటి ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కొణతాల ప్రసాద్ 4 సార్లు సొసైటీ అధ్యక్షులుగా పనిచేశారని సొసైటీ అభివృద్ధికి ఆయన ఎన్నో సేవలు అందించారని, ఇప్పటికీ ఆయన సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్ మాట్లాడుతూ కృష్ణారాపేట సొసైటీ ద్వారా సంఘ సభ్యులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలుతో పాటు అన్ని వర్గాల వారికి బంగారు హామీ రుణాలును అందిస్తుందని ఎరువుల వ్యాపారం, దాన్యం కొనుగోలు కేంద్రాలును నిర్వహిస్తుందని అన్నారు. సంఘ సభ్యులు పొదుపును అలవరచ్చుటకు అన్ని రకాల డిపోజిట్స్ ను సేకరిస్తూ ఇప్పటికి సుమారు 13 కోట్లు డిపాజిట్స్ కలిగి సంఘం లాభల బాటలో నడుస్తుందన్నారు. సభ్యులు యొక్క విలువైన వస్తువులును, డాకుమెంట్స్ భద్రపరుచుకొనుటకు లాకర్ సదుపాయం కలిగిస్తుందన్నారు. లాకర్ లు సమకూర్చు కొనుటకు ఎంతగానో సహకరించిన జిల్లా సహకార చైర్మన్ , రాష్ట్ర సహకార బ్యాంకు చైర్మన్ గన్ని వీరాంజనేయులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఎదిరేసి వెంకట్రావు, మిరియల చంటి, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్,నాయకులు బొరగం వెంకటలక్ష్మి, మామిడిపల్లి స్వాతి, అల్లు జగన్, నాళం గాంధీ, నంబూరి శ్రీను, బండి బాబి, కుడిదల శ్రీను, కాపా రాంబాబు, నల్ల రాంబాబు, సొసైటీ సిబ్బంది సెక్రటరీ దోనెపూడి దుర్గాప్రసాద్, మాజీ సెక్రటరీలు టీ వెంకటేశ్వరరావు, కారిపిరెడ్డి రాంబాబు, పోతుల చిరంజీవి, కోర నారాయణరావు, మాత అచ్చుతరావు, బుద్దాల సతీష్, పోతుల స్వామినాథ్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు టీటీడీ కల్యాణ మండపం లో డయాబిటిస్ ఉచిత వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు

చిన్న వయసులోనే డయాబిటిస్ వచ్చిన పిల్లలు, ఇదివరకే పేరు నమోదు చేయించుకొన్న డెబ్భైమందికి ఇన్సులిన్ ఇంజక్షన్లు, రక్త పరీక్ష పరికరాలు మందులు, వైద్య సదుపాయాల్ని, ఉచితంగా అందచేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, రిజిస్టర్ చేసుకొన్న డెబ్భైమంది ఇన్సులిన్ ఇంజక్షన్లు తీసుకొంటున్నచిన్న పిల్లలకు డాక్టరు ప్రిస్క్రిప్షన్ చీటీతో పాటు, అవసరమయిన డాక్యుమెంట్ కాపీలు ఇచ్చి ఇన్సులిన్ ఇంజక్షన్లు, రక్త పరీక్ష పరికరాలు మందులు, ఇస్తున్నామని వంకినేని భానుప్రకాష్ తెలిపారు. ముఖ్య అదితిగా దెందులూరు శాసన సభ్యులు గౌరవనీయులు చింతమనేని ప్రభాకర్ విచ్చేసారని అన్నారు. అలాగే ఏలూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మాగంటి ప్రసాద్ ఉంగుటూరు డయాబిటిస్ రీసెర్చ్ సొసైటీ తరఫున, ఆరోగ్య కార్య నిర్వాహకులు పాతూరి వంశీకృష్ణ, పాతూరి విజయకుమార్, ప్రొఫెసర్ డాక్టరు పాతూరి విష్ణుప్రియ , విచేసారన్నారు. ఈ సందర్భంగా దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ మందుల పంపిణీ ఆరంభించి, చిన్న పిల్లలకు ఆశీస్సులు, ఒకొక్కరికీ రెండువందల గ్రాముల ప్రోటీన్ పొడి డబ్బాలు అందచేసారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

### నెహ్రూ, రమణయలకు ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మరియు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయాలో శుక్రవారం ఘనంగా జాతీయ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ పీతల వెంకట ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే మాడభూషి కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని గోకలే ఎగర వేయగా, నెహ్రూ చిత్రపటానికి వైస్ చైర్మన్ ఆనంద్ కుమార్, గ్రంథాలయ స్ఫూర్తి ప్రదాత అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా గ్రంథాలయ కమిటీ ప్రజా ప్రతినిధులు, సభ్యులు పుష్పాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోకలే మాట్లాడుతూ భారత తొలి ప్రధాని నెహ్రూ మన దేశానికి అందించిన సేవలను, గ్రంథాలయ అభివృద్ధికి రమణయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాఖాగ్రతలయం అభివృద్ధి కమిటీ కన్వీనర్ మరియు కోశాధికారి వర్ధనపు శాంతకుమారి, ఉపాధ్యక్షులు పీతల వెంకట ఆనంద్ కుమార్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జి సీతారాం, కార్యవర్గ సభ్యులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, మాడభూషి కృష్ణ ప్రసాద్, బైలా శ్రీధర్, వి.ఎస్ఎన్ మూర్తి, సరిదే మాధవి , ఆవాల పెద్దిరాజు, మజ్జి సన్యాసినాయుడు, తోలేటి రామచంద్రరావు, కొప్పినీడి కళ్యాణ్ కుమార్, వేదాంతం వెంకట్రావు, చందాని లక్ష్మీనారాయణ, పి ఆర్ ఓ.. ఎం.ఎన్.వి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల విలీన విధానాన్ని నిలిపివేయాలి

- పిఎల్ఎస్ కుమారి,సిఐటియు మండల కార్యదర్శి..
- ప్రీ స్కూల్ పిల్లలను బలోపేతం చేయాలి..
- అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న విలీన ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం సిఐటియు మండల కార్యదర్శి పి ఎల్ ఎస్ కుమారి సచివాలయ సెక్రటరీలకు వినతి పత్రం అందిచారు. ఈ సందర్భంగా పిఎల్ఎస్ కుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లల సంఖ్య తగ్గిందన్న కారణం చూపి,సెంటర్లను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేసే చర్యలు తగదని ఆవేదన వ్యక్తం చేశారు. 3 ,6 సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లోనే నమోదు అయ్యేటట్లుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక జీఓ జారీ చేయాలని కోరారు. ప్రైవేట్ కాన్వెంట్ పాఠశాలలకు కూడా ఇదే విధానం అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు, పిల్లలకు అందించే మెనూ క్వాంటిటీ పెంపు అత్యవసరమని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సరఫరా చేసే బియ్యం 75 గ్రాములు, పప్పు 15 గ్రాములు, నూనె 5 గ్రాములు సరిపోవని, పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిమాణాన్ని పెంచాలని కోరారు. ఉదయం భోజనం 12.30 గంటలకు ముగిసిన తర్వాత కూడా పిల్లలు సాయంత్రం 4 గంటల వరకు సెంటర్లలోనే ఉంటున్న నేపథ్యంలో వారికి స్నాక్స్, బిస్కెట్లు అందించాలని వివరించారు. ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫారం, టై, బెల్ట్, బూట్లు అందించాలని, అంగన్వాడీ వర్కర్లపై అదనపు భారం మోపే విధంగా ఉన్న ఎస్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, అధికంగా ఉన్న ఆన్లైన్ పనులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న అన్ని సచివాలయ సెక్రటరీలకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు కే. దుర్గా, ఎం. దివ్య, ఎం. బుల్లమ్మ, , టి. రామలక్ష్మి ,పి. సత్యవతి, విజయ, అంగన్వాడి వర్కర్స్ , హెల్పర్స్ పాల్గొన్నారు.

## ఆధునిక భారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఆధునిక భారత నిర్మాతగా, శాంతి దూతగా, శాస్త్రీయ దృక్పథంతో స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన కృషి అజరామరమైనదని యలమంచిలి మండలం కాజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు షేక్ పీర్ సాహెబ్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల దండ సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. బాలబాలికలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు జక్కం రాజు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వినాయక్, నారాయణ ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు భోజనం తో పాటు స్వీట్,పెరుగు మరియు అల్పాహారం అందించారు.

## పాలకొల్లు మాంటిసోరిలో ఘనంగా బాలల దినోత్సవం, కార్తీక దీపోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు మాంటిసోరి స్కూలు అండ్ జూనియర్ కళాశాల లజపతిరాయపేట మరియు మేడపాడు విద్యాసంస్థల్లో ఈరోజు కార్తీక వన మహోత్సవాన్ని, దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించి విద్యార్థులకు సాంప్రదాయపద్ధంగా సహబంతి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ కార్తీక మాసం హిందువులకు పవిత్రమైనటువంటి మాసం అని ఈ మాసంలో దైవచింతన కలిగి దేవునికి దగ్గరగా ఉంటూ దానధర్మాధి కార్యక్రమాలను నిర్వహిస్తే విశేష ఫలితం లభిస్తుందని అన్నారు. అదేవిధంగా వనమోహత్సవం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చెట్ల పట్ల, వనాలపట్ల అవినాభావ సంబంధాన్ని ఏర్పరచవచ్చని, తద్వారా ప్రకృతి సమతుల్యతను తీసుకురావచ్చని వాతావరణాన్ని కాపాడుచునని, క్రమం తప్పకుండా విద్యాసంస్థల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. తదనంతరం మధ్యాహ్నం ఘనంగా భారత మొదటి ప్రధాని, చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించి కళాశాల, పాఠశాలలో నిర్వహించిన అనేక పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు క్యాష్ ప్రైజులను, బహుమతులు అందజేశారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాయంసంధ్య వేళలో నిర్వహించినటువంటి దీపోత్సవం కార్యక్రమం లో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంతో పాల్గొని శివనామస్మరణతో కళాశాల ప్రాంగణాన్ని మారుమోగించారు. ఈ కార్యక్రమంలో స్కూలు అకాడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ, పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరు సూరిబాబు, డి బంగారాజు,న్యూ లైఫ్ హాస్పిటల్ డైరెక్టర్ అడ్డాల వాసుదేవరావు, గంధం శ్రీనివాస్, జనసేన నాయకులు కొప్పిసెట్టి నాగరాజు, టిడిపి నాయకులు చల్లా నరేంద్ర, ప్రిన్సిపల్స్ బివి సత్యనారాయణ, కిషోర్, సాయి షణ్ముఖ్, అధ్యాపకులు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పిఠాపురం భాష్యం పాఠశాల నందు ఘనంగా బాలల దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ ంలో భాష్యం పబ్లిక్ స్కూల్లో 14 నవంబర్ బాలల దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సంబరాలను జరిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పోలిపర్తి వేణు మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము తమ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహిస్తామని జవహర్లాల్ నెహ్రూ భారత దేశ తొలి ప్రధాని అని భారత స్వాతంత్ర ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు అని ఆయన ప్రతిష్టాత్మకమైన ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ సంస్కరణ కార్యక్రమాలను ప్రారంభించారని ప్రజలు ఆయనను ప్రేమతో చాచా నెహ్రూ అని పిలుస్తారని పోలిపర్తి వేణు వివరించారు. పాఠశాల ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ కి బాలబాలికలు అంటే చాలా ఇష్టమని అందుకే ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు వివిధ ఆట పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## 43 క్వింటల రేషన్ బియ్యం పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

### -6,73 వేల రూపాయలు సత్తు స్వాధీనం



ప్రజాభూమి ప్రతినిధి –కామవరపుకోట

రేషన్ బియ్యం అక్రమణ జరుగుతుందన్న సమాచారం మేరకు తడికలపూడిలో రైడింగ్ చేసి 43 క్వింటాల్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రంజిత్ కుమార్ చెప్పారు. కే . నాగేశ్వర రావు, రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారికి రేషన్ బియ్యం అక్రమముగా రవాణా జరుగు చున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచార ప్రకారం వారి ఆదేశాల మేరకు కామవరపుకోట మండలం, తడికలపూడి మెయిన్ సెంటర్ నందు ఏపీ 39 ఊఊ 4099 నెంబర్ గల టాటా ఇంటర్ పికప్ వ్యాన్ ఆపి విజిలెన్సు, రెవిన్యూ మరియు పౌర సరఫరా అధికారులు సంయుక్తంగా తనికీ చేయగా 43.40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమముగా రవాణా జరుగుచున్నట్లు గుర్తించి డ్రైవర్ ను ప్రశ్నించగా, ఆతను తడికలపూడి కి చెందిన ఈడుపుగంటి శ్రీనివాస రావు యొక్క పాత రైస్ మిల్ నందు తడికలపూడి పరిసర ప్రాంతాలలో రేషన్ కార్డు దారుల వద్ద కిలో రు.15/–లు కు కొనుగోలు చేసి వాటిని పిఠాపురం మండలం, బి .ప్రత్తిపాడు గ్రామం నకు చెందిన చోడిశెట్టి మహేష్, చోడిశెట్టి సతీష్ లకు కిలో రు.22/–లకు అమ్ముచున్నట్లుగా తెలియచేసారు. ఈ తనికీలో రు.1,73,600/–లు విలువ కలిగిన బియ్యం మరియు రు.5,00,000/–లు విలువ వాహనము సీజ్ చేసి ఈడుపుగంటి శ్రీనివాస రావు, చోడిశెట్టి మహేష్, చోడిశెట్టి సతీష్ మరియు డ్రైవర్ ఒబిలిశెట్టి వెంకట సూర్యనారాయణ అనువారల పై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేయడమైనది. ఈ తనికీ నందు విజిలెన్సు ఎస్ ఎస్ సి హెచ్ . రంజిత్ కుమార్ మరియు రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### -ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి –ఏలూరు

అన్నదాన ప్రభువైన శ్రీ అయ్యప్ప స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. స్థానిక బాలాజీ థియేటర్ సమీపంలోని లింగమల్లు శ్రీనివాసేంద్రబాబు మిల్లు ప్రాంగణంలో ఏలూరు అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతోన్న భిక్షా కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జ్యోతి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత అయ్యప్ప విగ్రహానికి పుష్పాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అలాగే పడిపూజను దేదీప్యమానంగా నిర్వహించారు. అనంతరం భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా దీక్షదారులకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తోన్న కమిటీ సభ్యులంతా అభినందనీయులని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులను, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జ్యోతి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నారా శేషు, మోటేపల్లి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మధుమేహ దినోత్సవ అవగాహన కార్యక్రమం.



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో లంకలకోడేరు హైస్కూల్. శివదేవుని చిక్కాల హై స్కూలు మరియు ఇతర హైస్కూల్లో ప్రపంచ మధుమేహ దినోత్సవ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్య జీవన్ మాట్లాడుతూ మనం తీసుకున్న ఆహారంలో చక్కర ఇన్సులిన్ అనే హార్మోన్ ద్వారా శక్తిగా మారుతుంది. ఇన్సులిన్ స్రవించడంలో లోపం వలన గాని. అది పనిచేయడంలో లోపం వలన గాని రక్తంలో చక్కర శాతం పెరుగుతుంది దీనినే మధుమేహ వ్యాధి అని అంటారు. ఇలా రక్త శాతం పెరిగిన వారికి అధిక దాహము. తరచుగా మూత్ర విసర్జన జరుగుట. ఆకలి మందగించుట. బరువు తగ్గుట. గాయం త్వరగా తగ్గకపోవుట తదితరు లక్షణాలు ఉండును. దీని నివారణకు రక్త పరీక్షలు చేసుకుని అధిక చక్కెర శాతం ఉంటే మందులు వాడుచూ వ్యాయామం చేయుచు. యోగా చేయుచు. ఆహార నియమాలు పాటిస్తూ. తగిన జాగ్రత్తలు తీసుకుంటే చక్కెర వ్యాధి అదుపులో ఉంటుందని. ఇది వంశపారంపర్యంగా. ధూమపానము. మద్యపానము. మానసిక ఒత్తిడి. ఊబకాయము వలన వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ వ్యాధులా క్రియేట్ నైన్ శాతం పెరిగినచో కిడ్నీ మీద ప్రభావం చూపి డయాలసిస్కు వెళ్లే ప్రమాదం ఉందని. ఈ వ్యాధి వయసుతో సంబంధం లేకుండా వస్తుందని కావున చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవారు వరకు ఆహార నియమాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. దినేష్. ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్. పొట్ల రాము. సొసైటీ అధ్యక్షులు వద్దే సోమ శేఖర్. ఉపాధ్యాయులు. ఉపాధ్యాయినీలు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్. సూపర్ వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. ఎం ఎల్ హెచ్ పి లు. ఏ ఎన్ ఎం లు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం

## పులివెందులలో బిజెపి నాయకుల సంబరాలు

ప్రజాభూమి,పులివెందుల

నిన్న జరిగిన బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం పట్ల పులివెందుల లోని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని పూలంగళ్ళు సర్కిల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచు తూ బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలనపట్ల బీహార్ ప్రజలు మరోసారి విశ్వాసం వ్యక్తం చేస్తూ మోడీ సంక్షేమ పథకాల పట్ల మోదీ బడుగు బలహీన పీడిత వర్గాల కోసం చేస్తున్నటువంటి కృషి పట్ల



విశ్వాసం వ్యక్తం చేశారు అన్నారు. కాంగ్రెస్ ఓట్ల దొంగతనం అనే నినాదంతో తప్పుడు సంకేతాలు ప్రజలకు పంపాలని ప్రయత్నిం చిన బీహార్ ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పారని ఆయన తెలియజేశారు.

బీహార్లో మరో మారు డబల్ ఇంజన్ సర్కారు ఏర్పడటంలో ఎన్డీఏ పక్షంలో ప్రత్యేకించి భారతీయ జనతా పార్టీ పట్ల కేంద్ర నాయకత్వం పట్ల ప్రజలు చూపిన టువంటి విశ్వాసాన్ని తప్పనిసరిగా ఎన్డీఏ నిలబెట్టుకుంటుం దని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధి కార ప్రతినిధి గాలి హరి , జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు నవీన్ కుమార్ ,మాజీ అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేష్ రెడ్డి, మాజీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, శ్రీరాములు, బిజెపి లక్ష్మయ్య ,వాజ్పేయి, విజయలక్ష్మి, అనిల్, పగడాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి కథనానికి స్పందన

# డ్రైనేజీ కట్టడం సరిచేసి మ్యాన్ హోల్ మూత ఏర్పాటు చేయించిన అధికారులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్



లివెందుల పట్టణంలోని గోపీహార్ వీధిలో మ్యాన్ హోల్ ప్రమాదకరంగా మారింది. డ్రైనేజీ కట్టడం కొంత వరకు కూలిపోయి గుంత ఏర్పడి మ్యాన్ హోల్ పై ఉన్న మూత గుంత లోపల వేలాడుతూ ప్రమాదకంగా మారింది అని రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం కొసమెరుపు అనే వార్తను ప్రజాభూమిలో గురువారం ప్రచురణ కావడంతో శుక్రవారం వెంటనే మున్సిపల్ కమిషనర్ రాముడు స్పందించి మ్యాన్ హోల్ గుంతను పూడిపించి దానిపై మూతను ఏర్పాటు చేయించారు. దీంతో ఆ ఏరియా ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు సిబ్బందికి, ప్రజాభూమి విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం

– బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్ష రాలు సుష్మ

ప్రజాభూమి, వేంపల్లె



దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థ నాయకత్వం, ఎన్డీయే పట్ల నిరంతరం పెరుగుతున్న ప్రజాదరణకు బీహార్ ఎన్నికలు నిదర్శనమని బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షరాలు సుష్మ తెలిపారు. ప్రస్తుత తరుణం లో మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని దానిని బీహార్ ప్రజలు తగిన సమయంలో మరింత గుర్తించి ఈ ఘన విజయాన్ని అందించారన్నారు. ఆంధ్రప్ర దేశ్లో మాదిరిగానే డబుల్ ఇంజిన్ సర్కారు కోసం బీహార్ ప్రజలు పోటెత్తారు అని తెలిపారు. అనంతరం మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఓ పక్క ప్రతిపక్షాలు అనవసరమైన ఓటు చోరీ ఆరోపణలు చేస్తూ.. ఎన్ని పాదయాత్రలు సాగించినా ప్రజలు కూటమికే పట్టం కట్టారన్నారు. బీహార్ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు పట్టణంలోని శ్రీరామ్ నగర్ లోని కార్యకర్తలతో మరియు ప్రజలతో కలిసి స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# పెన్షనర్ల సమస్యలపై ఈనెల 17న పులివెందుల ఆర్డీఓ ఆఫీస్ ఎదుట నిరసన



ప్రజాభూమి, పులివెందుల టౌన్

కడప జిల్లాలో ఉన్న పెన్షనర్లు అందరికీ కనీస పెన్షన్ 9000, అదనంగా డీఏ, పెన్షనర్ల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు పులివెందుల ఆర్డీఓ ఆఫీస్ వద్ద జరిగే నిరసనను జయప్రదం చేయాలని ఏపీ పెన్షనర్స్, మరియు రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామకృ ష్ణారెడ్డి తెలియజేశారు.శుక్రవారం నాడు పులివెం దుల పట్టణంలోని గఫూర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల అందరికీ హైయర్ పెన్షన్ ఇవ్వాలని గత 10 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు.దేశంలోని 80 లక్షల మంది పెన్షనర్లు 1000 రూపాయలు పెన్షన్ తో ఎలా జీవనం కొనసాగిస్తారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏపీ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కడప జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, నాయకులు గఫూర్ పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతపై పరిపూర్ణ శిక్షణ

– పంచాయతీ ఈవో ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి మండల స్థాయిలో పనిచేస్తున్న స్వయం సహాయక బృందం సభ్యుల నాయకులకు పచ్చదనం పరిశుభ్రత పై శుక్రవారం మండల పరిషత్ సభ భవనం యందు సమగ్రమైన శిక్షణను ఇచ్చినట్లు పంచాయతీ ఈవో ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, ఏపిఎం వెంకటేశ్వరరావు లు తెలిపారు. ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ద్వారా చేస్తున్న పనులు మరియు వేంపల్లి యందు అమలు పరుస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా మూడు టాటా ఏసీలు, మూడు ట్రాక్టర్లు, నాలుగు ట్రైస్ సైకిళ్ల ద్వారా పరిశుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా చెత్త వేయడం కడు శోచనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఆరు వేల మంది స్వయం సహాయక బృంద సభ్యులకు తగు అవగాహన కల్పించి వారందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేటట్లు చేసే ప్రణాళిక ఒకటి తయారు చేసుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కుళాయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందున వ్యక్తిగత పరిశుభ్రతను మొదలుకొని సామాజిక పరిశుభ్రత, కుటుంబ పరిశుభ్రత, గ్రామ పరిశుభ్రత, తద్వారా దేశ పరిశుభ్రతకు మన వంతు ఎలా పాటుపడాలని విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి, మండల ఇంజనీరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విజయం హర్షనీయం

– ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి

ప్రజాభూమి, వేముల



తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల పైగా ఓట్ల మెజారిటీతో, బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీత పై విజయం సాధించారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి డిపాజిట్ దక్కలేదని తులసి రెడ్డి అన్నారు.

# బాల్యవివాహాల నివారణపై అవగాహన

ప్రజాభూమి తొండూరు:

తొండూరు మండలంలోని సంతకొవ్వూరు గ్రామం జెడ్ పి హైస్కూల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ సునీత, పులివెందుల ప్రాజెక్ట్ సీడీపీఓ శోభారాణి మేడం మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు



ప్రతి కుటుంబం బాధ్యత వహించాలని, బాలికల విద్య, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఐ సీ డి ఎస్ సూపర్వైజర్ హేమలత, ఉపాధ్యాయులు, పీహెచ్సీ సిబ్బంది, ఏ ఎన్ ఎమ్ ఎస్, ఏ డబల్యూ డబల్యూ ఎస్, ఏ డబల్యూ హెచ్ ఎస్ , ఆర్ బిఐ విడ్స్ కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొని బాల్యవివాహాల నిర్మూలనకు చేతులు కలిపారు.

# విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించాలి

ప్రజాభూమి, వేంపల్లె



విద్యార్థులు తమ జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి ముందుకు సాగాలని సామాజికవేత్త డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇడుపులపాయలోని ఆర్కే వ్యాలీ క్యాంపస్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, 9 యూనిట్ల ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులకు కెరీర్ మరియు గైడెన్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా సామాజిక వేత్త, డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి తల్లి తొలి గురువు అని చెప్పారు. అదే విధంగా తార్కికంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించుకుని మూఢ నమ్మకాలపై పోరాడాలన్నారు. ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలను తీసుకుని తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదన మిగల్చకూడదన్నారు. ఈ సందర్భంగా నేటి బాలలు రేపటి పౌరులు కావున సమ సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకం, సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంశాలపై అలుపెరుగని పోరాటం చేసి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకట రామిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు విశ్వనాథ్, ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవిఎస్ కుమారస్వామి గుప్త, పరిపాలన అధికారి డాక్టర్ పి.రవికుమార్, డీన్ అకడమిక్స్ రమేష్ కైలాస్, సంరక్షణ అధికారి వెంకటేష్, యూనిట్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 & 9 ప్రోగ్రామ్ ఆఫీసర్ లు అనిత, పవన్ కుమార్, పిఆర్ఓ తిరుపతి రెడ్డి, అధ్యాపకులు జ్ఞానం వెంకట్, విజయ్, కల్పన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రత భవిష్యత్తుకు భరోసా లాంటిది

– డిహెచ్ఈఓ. షఫీఉన్నీషా

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా"వ్యక్తిగత మరియు సామాజిక భద్రత" మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాళ్ళపల్లి డిహెచ్ఈఓ షఫీఉన్నీషా బేగం మాట్లాడుతూ వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత అన్నది భవిష్యత్తుకు భరోసా లాంటిదని తెలియజేశారు. జీవితంలో వ్యక్తిగతంగా, గృహపరంగా విద్యాలయపరంగా, పరిసరాల పరంగా ఏవిషయాల్లో శుభ్రతను ఏ విధంగా పాటించాలో, పాటించుట వలన కలిగే ప్రయోజనాలు, పాటించకపోవుటవలన కలిగే అనర్థాలు, విభిన్న ఉదాహరణాల ద్వారా తెలిపారు. అనంతరం విద్యార్థినిలకు రుతుక్రమ పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, వారి సందేహాలకు, సంశయాలకు నివృత్తిని కలిగించారు. అలాగే ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎం.ఓబుల్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు సామాజిక పరిశుభ్రత విలువను, సమాజానికి తెలియ చేయవలసిన బాధ్యత ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సతీష్, డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ, వినోద్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి

– జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

– జిల్లాలో ఘనంగా 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాభూమి, అనంతపురము



ప్రస్తుత తరుణంలో గ్రంధాలయాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా అనంతపురం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేసి వారోత్సవాలను జెసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే పుస్తకాలు గ్రంధాలయంలో ఉన్నాయని, వాటిని ఉపయోగించుకొని ప్రజలు విద్యావంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి, డిప్యూటీ లైబ్రరియన్ పి.కమ్మన్న, సహ గ్రంధాలయాధికారి డి.గోవిందు, కెఎస్ఆర్ గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, ప్రముఖ కవి కళాభూషణ్ డా.రామలింగయ్య, ఆషారాణి సోషల్ వర్కర్, రిటైర్డ్ టీచర్ రాష్ట్ర అవార్డు గ్రహీత పుట్లూరు శ్రీరాములు, రిటైర్డ్ డీఎస్పీ ఎక్సయిస్ జె.హరి, మహేష్, సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జిఎమ్.బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ మొదలగు వారు పాల్గొన్నారు.





# హోంగార్డు కుటుంబానికి రూ.30 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ ధీరజ్

## ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా

ప్రజాభూమి ఒంటిమిట్ట:

అన్నమయ్య జిల్లా రాయచోటి, విధుల్లో ఉన్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు బి. ఈశ్వర్ నాయక్ (HG–323) కుటుంబానికి రూ. 30 లక్షల ప్రమాద బీమా చెక్కును జిల్లా ఎస్పీ ధీరజ్ శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అందజేశారు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఈశ్వర్ నాయక్, గత ఆగస్టు 18న ముదివేడు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ ధీరజ్, వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులు తెలుసుకుని ధైర్యం నూరిపోశారు ఎస్పీ మాట్లాడుతూ,"అంకితభావంతో పనులు చేసే హోంగార్డుల సేవలు పోలీసు శాఖకు ఎంతో విలువైనవి. ఈశ్వర్ నాయక్ అకాల మరణం చాలా బాధాకరం. హోంగార్డు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలబడటం పోలీసు శాఖ బాధ్యత" అని పేర్కొన్నారు కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొనడం ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులు—కౌంటర్ హెడ్ ప్రదీప్, మదనపల్లి బ్రాంచ్ మేనేజర్ అబ్దుల్ రవూఫ్, గవర్నమెంట్ ఆర్ఎం రాజేష్, శాలరీ అకౌంట్ మేనేజర్ హరినాథ్ పాల్గొన్నారు అలాగే హోంగార్డు ఇంచార్జి ఆర్ఎస్ఐ శ్రీను, ఏఆర్ఎస్ఐ బాలాజీ, హెచ్–1 క్లర్క్ గణేష్, పలువురు హోంగార్డులు, బాధితుని కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ... పలు రికార్డులు పరిశీలన

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన దిశగా పాఠశాలకు హాజరుకావాలని అలసత్యం చేస్తే కఠినమైన చర్యలు చెప్పవని మండల విద్యా శాఖ అధికారి నాగరత్న (ఎఫ్ఎసి) హెచ్చరించారు సిద్ధవటం మండలంలోని సాయి నగర్ గ్రామంలో శుక్రవారం సాయి నగర్ఓరియంట్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీలు చేపట్టి పలు రికార్డులు విద్యార్థుల హాజరుపట్టిక తనిఖీలు చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ నాగరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, మరియు ఎయిటేడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం ఉంటే కఠినమైన చర్యలు తప్పని ప్రతి ఉపాధ్యాయులు సమయపాలన దిశగా తమ విధులకు హాజరుకావాలని విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కొరకై ఉపాధ్యాయులు అంకితభావంతో చదువు నేర్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాఘవయ్య పాల్గొన్నారు.


# శ్రీ చైతన్య హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

– కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో బాలల దినోత్సవం వేడుకలు ఉత్సాహ భరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ప్రసంగాలు, నృత్యాలు, స్కిట్స్, ఫ్యాన్సీ డ్రస్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణం పిల్లల నవ్వులతో, రంగురంగుల కార్యక్రమాలతో సందడిగా



మారింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చాచా నెహ్రూ చిన్నారుల పట్ల చూపిన ప్రేమను స్మరించుకున్నారు. పిల్లలు దేశ భవిష్యత్తు అని అన్నారు. వారికి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానం సమానంగా పెంపొందడం అత్యంత ముఖ్యం అని పేర్కొన్నారు. విద్యార్థులలోని వివిధ ప్రతిభలను వెలికితీయడంలో ఇటువంటి వేడుకలు కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. వేడుకలో హాజరు ఉన్న విద్యార్థులందరికీ పాఠశాల తరఫున ప్రత్యేక గిఫ్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు:జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



నేటి బాలలే రేపటి పౌరులని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని స్థానిక పుల్లయ్య తోట వీధిలో ఉన్న పరమేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు తో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించిన అనంతరం, చిన్నారులతో ఆయన సాన్నిహిత్యంగా మాట్లాడారు. వారి చదువు, కలలు, భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకుని, వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత, ధైర్యం, నైతిక విలువలు పెంపొందేలా బోధన విధానాలు ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నారులు ఏ రంగంలోకి వచ్చినా దేశాన్ని ముందుకు నడిపించే శక్తి వారిలో ఉందని అన్నారు. అందుకే ప్రతి చిన్నారి చదువు, ఆరోగ్యం, భద్రత పట్ల ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమానంగా శ్రద్ధ చూపాలి. పిల్లల చిరునవ్వుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉంది. నెహ్రూ గారి ఆశయాల్ని నిజం చేయాలంటే పిల్లలకు ప్రేమతో పాటు, నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. చిన్నారులు దేశ నిర్మాణంలో తమ పాత్రను గుర్తించి, క్రమశిక్షణ, కృషి, సేవా భావంతో ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
18
శనివారం, నవంబరు 15, 2025

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం పట్ల ధర్మవరం లో సంబరాలు



ప్రజాభూమి,ధర్మవరం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో బీజెపి పట్టణ కార్యాలయం నుంచి కళాజ్యోతి వరకు ర్యాలీ నిర్వహించి,కళాజ్యోతి సర్కిల్ లో బీజెపి నాయకులు టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు ఓటు వేశారు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన అపార విశ్వాసమే ఈ భారీ విజయానికి కారణం అని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ఎన్డీఏ పాలనకు బీహార్ ప్రజలు స్పష్టమైన మద్దతు తెలిపారు అని అన్నారు. బీహార్ ప్రజలకి ధర్మవరం బిజెపి తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, శంకర చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బత్తలపల్లి అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు గిర్రాజు నగేష్, గంధ పుల్లయ్య, నాగభూషణ ఆచారి, ప్రవీణ్, కొండమీద రాయుడు చంద్రమౌళి,నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

-ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలి
-పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి
-ఐక్య విద్యార్థి సంఘ నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి విద్యాభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీవో హోంలో ఐక్య విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహమూర్తి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. హిందూపురం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అసౌకర్యాల నడుమ నిర్వహించడం జరుగుతోందని, ఆయా వసతి గృహాలకు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోనే మధ్యాహ్న భోజనాన్ని తయారుచేసి విద్యార్థులకు అందించాలని, హాస్టళ్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకొని ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకుల భరత్, చంద్ర, ఆఫ్రిద్, అనుదీప్, పవన్, నాగేంద్ర, యశ్వంత్, మహేష్, నజీర్, బాబావలి, మహేంద్ర, ఫణీంద్ర పాల్గొన్నారు.

## మైదుగోళంలో వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజా భూమి, లేపాక్షి :



మండల పరిధిలోని మైదుగోళం గ్రామంలో వైకాపా మండల కన్వీనర్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ నిసార్ అహ్మద్, వైస్ ఎంపీపీ ఆంజనేయ వైస్ ఎంపీపీ ఆంజన రెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభమయ్యాయన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరమైతే పేదలకు వైద్యం దూరమవుతుందన్నారు. విద్యార్థులకు మెడికల్ విద్య అంధదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన హస్తవ్యస్తంగా మారిందన్నారు. రాబోయే ఎన్నికలకు సిద్ధమవుదామని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పైకాప నాయకులు రామాంజి, తిప్పన్న, ఆన్సర్, జబీబుల్లా, లక్ష్మీనారాయణ రెడ్డి, విజయ్, రవి, గోపాల్ లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి విజయ్ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మేధస్సు పెంపొందించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇరవై ఐదువేల గ్రంథాలు హిందూపురం శాఖా గ్రంథాలయంలో ఉన్నాయని, దీన్ని విద్యార్థులు చైతన్యం, జ్ఞానం కోసం వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల విజయవంతం కోసం ప్రతిజ్ఞ చేయించారు. సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికీ జ్ఞానమే మూలమని, గ్రంథ పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యమని, గ్రంథాలయాలు సామాజిక విద్యా కేంద్రాలని విశ్వసిస్తూ గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనంతో నిరంతరం నన్ను నేను మెరుగుపరుచుకుంటానని, వివేకవంతమైన ప్రయోజనకరమైన పౌరుడిగా ఎదుగుతానని, భావి తరాలను కూడా గ్రంథాలయ సందర్శన, పుస్తక పఠనాభిరుచి కలిగేలా ప్రోత్సహిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్, కవి, రచయిత శౌంఠి జయప్రకాష్, సాహితీ ప్రేమికులు గంగాధర్, రినౌన్డ్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల సాఖిబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో చోరీ....

### -రూ.70 వేల విలువ చేసే మానిటర్ బ్యాటరీలు ఎత్తుకెళ్లిన దుండగులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ నడిబొడ్డున రహదారి పక్కన తెలుగు తల్లి సర్కిల్ లో ఉన్న సచివాలయాల్లో వరస చోరీలు జరుగుతున్నాయి. గత నెల రోజుల క్రితం ఆధార్ కార్డు అప్డేట్ కు సంబంధించిన కంప్యూటర్ బ్యాటరీలు చోరీ అయ్యాయి. తాజాగా ఇదే సచివాలయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి లోపలికి చొరబడి రెండు బ్యాటరీలు, ఒక మానిటర్ చోరీ తీసుకెళ్లారు. ఈ విషయాన్ని అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది వన్ టౌన్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పాటు మున్సిపల్ కమిషనర్ దృష్టికి సైతం సిబ్బంది తీసుకెళ్లారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో సచివాలయాలు ఉండేవి. పాఠశాలల ఆవరణలో సచివాలయాలు ఉండకూడదని న్యాయస్థానం ఆదేశించడంతో మేళాపురం సర్కిల్ వద్ద ఖాళీగా ఉన్న మీసేవ భవనంలో 31, 32, 33, వార్డులకు సంబంధించిన మూడు సచివాలయాలను ఒకే చోట నిర్వహిస్తున్నారు. ఈ సచివాలయాల్లో వరుసగా చోరీలు జరుగుతుండడంతో ఇక్కడ పనిచేసే సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. రెండుసార్లు జరిగిన చోరీలలో సుమారు రూ. 70 వేలు విలువ చేసే సామాగ్రి చోరీకి గురైనట్లు సిబ్బంది ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు.

## బీజేపీ నాయకుడు హరీష్ బాబు అనుచిత వ్యాఖ్యలపై వైఎస్సార్సీపీ నాయకుల ఫైర్

హరీష్ బాబు నువ్వు చేసిన తప్పులకు గగ్గోలు పెట్టుకుని ఏడ్చే రోజు దూరంలో



లేదు

గుంతలమయమైన రోడ్లు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, చెత్త పాలన...ఇవే బీజేపీ పాలన

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మావరం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కార్యాలయం నందు శుక్రవారం నాడు వైసిపి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి శ్రీనివాసులు, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణ రెడ్డి, ఎస్టీసెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవరకొండ రమేష్, ఎస్సీసెల్ నాయకుడు నారాయణస్వామి మాట్లాడుతూ.. మంత్రి సత్య కుమార్ యదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు నువ్వు చేసిన తప్పులకు గగ్గోలు పెట్టుకుని ఏడ్చే రోజు దూరంలో లేదు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై నోటికొచ్చినట్లు కారు కూతలు కూస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమని నాలుక కొస్తామని హెచ్చరించారు. ఇటీవల మంత్రి కార్యాలయ ఇన్చార్జిగా చెప్పుకుంటున్న హరీష్ బాబు ఎక్కడి నుంచో ధర్మవరానికి వచ్చి బీజేపీ నాయకుడిగా చెప్పుకుంటూ దందాలు చేస్తూ ప్రజల్ని పీడిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ జగన్ కేతిరెడ్డి పై ఇష్టానుసారం అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించారు. ఆర్ఎస్ఎస్ వాదినని చెప్పుకుంటూ తిరిగే హరీష్ బాబు తమ నాయకులపై ఇష్టానుసారం మాట్లాడటం వాళ్ల దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి వారిని మంత్రి సత్యకుమార్ అనుచరులుగా పెట్టుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు, రోగులకు ఉచిత విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం పీపీపీ విధానంతో వాటిని ప్రైవేట్ పరం చేసి పేదల కడుపు కోస్తోందని మండిపడ్డారు. ఈ విషయాన్ని కేతిరెడ్డి ప్రజలకు వివరిస్తే హరీష్ బాబు ఇష్టానుసారం కారుకూతలు కూయడం దారుణమన్నారు.1989లో జూబ్లీహిల్స్లో అపోలో మెడికల్ కాలేజీకి ప్రభుత్వం ఇచ్చిన స్థలానికి పీపీపీ నిబంధనల ప్రకారం ఇన్పేషెంట్లకు 10%, ఔట్పేషెంట్లకు 40% ఉచిత వైద్యం ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటివరకూ అది అమలుకాలేదని, భవిష్యత్తులో మీ పీపీపీ విధానం కూడా ఇలాగే ఉంటుందన్నారు. దేశంలో బీజేపీ పాలిత 17 రాష్ట్రాల్లో మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ధర్మవరం నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో ప్రజలకు అవినీతి, అక్రమాలతో నరకం చూపిస్తున్నారని వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. కాలువల పూడికతీత పేరుతో రూ.94 లక్షలు ఖర్చు పెట్టి భారీ అవినీతి చేశారని, షాపుల ముందర కాలువలు పగలగొట్టి వ్యాపారులు రూ.30 వేల వరకూ నష్టపోయారన్నారు. కొత్త ఇళ్లు నిర్మించుకోవాలంటే ప్లాన్ అప్రూవల్స్కు ముడుపులు తప్పడం లేదని, చెత్త సేకరణలోనూ భారీ అవినీతి జరుగుతోందని విమర్శించారు. ఇంతటి అవినీతి పాలన ధర్మవరం ఎప్పుడూ చూడలేదన్నారు. ధర్మవరం ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఏదైనా మంచి చేస్తారని భావించారు. కానీ శివానగర్–కదిరిగేట్ రైల్వే ఓవర్బ్రిడ్జ్ (ఆర్వోబీ)లో కేతిరెడ్డి చేసిన పనులే తప్ప కొత్తగా ఒక్క పిల్లర్ కూడా వేయలేదన్నారు. గుంతలమయమైన రోడ్లు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, చెత్త పాలన—ఇవే బీజేపీ పాలన ఫలితమని అన్నారు. యాదవ్ అని చెప్పుకుని బీసీలను మభ్యపెట్టడం, అసత్యాలతో ప్రజలను మోసం చేయడం మంత్రి సత్యకుమార్కు అలవాటైందని అన్నారు. "ఐ లవ్ ధర్మవరం", "బట్టరాయ్ పార్కు" పేర్లతో ప్రచారభాటాలు కాకుండా నిజంగా పని చేయాలని కోరారు. మంత్రి సత్యకుమార్ ఇప్పటికైనా గ్రహించి, నోటికొచ్చినట్లు మాట్లాడే అనుచరులను అదుపులో పెట్టాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పినందునే ఇప్పటికీ శాంతిగా మాట్లాడుతున్నామని, పరిస్థితులు మార్చుకుంటే వేరేలా ఉంటుందని హెచ్చరించారు. ఇకపై తమ నాయకులపై హరీష్ బాబు అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తామనే హెచ్చరికను పునరావృతం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బోయరమాదేవి, నాయకులు కత్తెపెద్దన్న, ఏలకుంట్ల లక్ష్మీనారాయణ, బడన్నపల్లి నర్సింహులు, కుణుతూరు గోపాల్, వెంకటరమణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను జయప్రదం చేద్దాం

-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ శనివారం నుండి మూడు రోజులపాటు హిందూపురం నియోజకవర్గం లో పర్యటించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ప్రధానంగా హిందూపురం మున్సిపాలిటీకి సంబంధించి రూ 92.50 కోట్లతో చేపట్టే భూమిపూజను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించారు. హిందూపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. చరిత్రలో ఇంతకు ముందు ఎప్పుడూ అభివృద్ధి పనుల కోసం ఇంత పెద్ద నిధులు రాలేదని, హిందూపురం రూపురేఖలు మార్చడం కోసం రూ.92.5 కోట్లు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇదే మొదటిసారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా మున్సిపల్ పరిధిలోని 38 వార్డుల్లోనూ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి జరిగే భూమి పూజకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టిఎంసి గంగులయ్య, టీడీపీ నాయకులు అమరనాథ్, నెట్టప్ప, ప్రియా గంగాధర్, అంజి, మెప్మా సీ. ఓ.లు, ఆర్పీలు పాల్గొన్నారు.





## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పాండురంగ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుండి స్వామి వారి సన్నిధిలో మూలమంత్ర స్వాహకారములతో గణపతిహోమం, నవగ్రహ, మృత్యుం జయ, ఆంజనేయ, సుబ్రమణ్య, నవగ్రహ, అయ్యప్ప స్వామి వార్లకు హోమములను వేద పండితుల మంత్రోచ్చారణలో నడుమ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మూలవిరాట్ అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత, అష్టద్రవ్యములతో అభిషేకములు జరిపి తదనంతరం గంధపు అలంకరణతో అలంకరించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు మేడం వరప్రసాద్, వి.శంకర్, దేవాలయ అధ్యక్షులు ఏం.బి బాలచంద్ర, కట్టా రమేష్, గురుస్వాములు రాఘవేంద్ర శర్మ, ప్లేట్ల వెంకటేష్, బిజి తిరుమలేష్, కిరికెర గురుస్వామి ఠాగూర్ గురుస్వామి, ఆర్కెస్ట్రా రాజు, విజయ్ కుమార్, మానెంపల్లి నగేష్, శంకర్, డిఏ సత్యనారాయణ, అనిల్, రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, కె జి వెంకటేష్ బాబు, దినేష్, భాను, అజిత్, రవిశంకర్, చందన్, వినోద్,అర్చకులు సత్యనారాయణ,అయ్యప్ప మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా దామోదరమ్మ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కే.దామోదరమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గార్లదిన్నె మండలంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న ఆమెను ఉన్నతాధికారులు పదోన్నతి పై హిందూపురం మండలానికి బదిలీ చేయగా ఈ మేరకు ఆమె బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు దామోదరమ్మ చెప్పారు.

## బాలల హక్కులపై చైతన్యం రావాలి

-బాలల దినోత్సవ వేడుకల్లో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




బాలలకు సంబంధించి చట్టంలో ప్రత్యేక హక్కులు ఉన్నాయని, వాటిపై అటు ఉపాధ్యాయులు ఇటు తల్లిదండ్రులు అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోనిదుర్గాబాయి దేశ్ ముఖ్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. బాలల కోసం ప్రత్యేకంగా చట్టాలు ఉన్నాయన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా నిర్బంధ విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రులు చిన్నతనం నుండే పిల్లల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో పెట్టుకోవడం చట్టారీత్యా నేరమన్నారు. పిల్లలకు గుడ్, టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్య వివాహాలు నిర్వహించడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పిల్లలను దేశ భవిష్యత్తు నిర్మాణ సైనికులుగా భావించేవారని తెలిపారు. అనంతరం ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర, మురళి, నవేరా, గురునాథ్, అజయ్, పాఠశాల హెచ్ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమం

ధర్మవరం పట్టణంలో "ప్రజా దర్బార్" – ప్రజల వినతుల స్వీకరణ, ఆన్లైన్ పిజిఆర్ఎస్ లో నమోదు

ప్రజా భూమి,ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. "ప్రజలు సమర్పించిన అన్ని వినతులను మేము వెంటనే ఆన్లైన్ పి జి ఆర్ ఎస్ ( పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్ రీజల్ సిస్టం) లో నమోదు చేసి అప్లోడ్ చేశాం. ప్రతి అభ్యర్థికి వారి ఫిర్యాదు నమోదు అయినట్లు పి జి ఆర్ ఎస్ రిసిప్ట్ను కూడా అందించాం. ప్రజల సమస్యలు ప్రభుత్వానికి వేగంగా, పారదర్శకంగా చేరేలా ఇది అత్యంత సమర్థవంతమైన విధానం" అని స్పష్టం చేశారు. అదేవిధంగా "మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ విశాఖపట్నంలో అధికార కార్యక్రమాల్లో పాల్గొంటుండటంతో ఈ ధర్మవరంలో జరిగే ప్రజా దర్బార్కు హాజరు కావడం సాధ్యం కాలేదు. అయితే ప్రజలు సమర్పించిన అన్ని వినతులను మేము అధికారికంగా సేకరించి, సంబంధిత వివరాలతో కలిసి మంత్రి కి పంపించబడతాయి. ప్రతి సమస్యపై మంత్రి వ్యక్తిగతంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా మా తరపున పూర్తి సమన్వయం జరుగుతుంది" అని పేర్కొన్నారు.



## భాజాపా సకలజనుల పార్టీ బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది
### కోలంకలో బిజెపి విజయోత్సవ కార్యక్రమం



**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి**

భాజపా సకల జనుల పార్టీ అని ప్రజలు కోరుకునేది భాజపా పార్టీని మాత్రమేనని అంబేద్కర్ కోనసీమ జిల్లా భాజపా ప్రధానకార్యదర్శి సలాది వీరబాబు తెలిపారు . ఈమేరకు శుక్రవారం కాజులూరు మండలం కోలంకలో మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ నేత్రత్వంలో బిజెపి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా బీహార్ లో ఎంన్ డి ఏ విజయాన్ని పురస్కరించుకొని పలువురికి స్వీట్లు పంచిపెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వీరబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ , ఇతర పార్టీలు భాజపాని మతతత్వ పార్టీ అని ఇప్పటి వరకు మీడియా సంస్థలు ద్వారా తప్పుడు ప్రచారం చేశారని, అయితే బీహార్ ప్రజలు మాత్రం బిజెపి మతతత్వ పార్టీ కాదని సకల జనుల పార్టీ అని గుర్తించి విజయదుంధిభి మోగించారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ పార్టీని తమ పార్టీది మతతత్వ పార్టీగా ఆయన చెప్పడం బీహార్ ప్రజలను ఆశ్చర్యాన్ని కలిగించింది అన్నారు. దేశమంతా ప్రస్తుతం భాజపా సకల జనుల పార్టీగా గుర్తించి భాజపా కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఉండేలా ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పైడికొండల రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యధర్శిలు నిమ్మన రాజేష్ , వాసంశెట్టి రామకృష్ణ, గ్రామ బిజెపి మండల బిజెపి నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అబ్దుల్ కలాం స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



మండల కేంద్రం అబ్దుల్ కలాం స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా అబ్దుల్ కలాం స్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు, ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ యం.డి.సాదత్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టం అందుకే ఆయన పుట్టిన రోజుని మనదేశంలో చిల్డ్రన్ డే గా జరుపుకుంటున్నామని, వీలు ఉన్నప్పుడల్లా పిల్లలతో గడపడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చేవారని, చిన్న పిల్లల కల్మషం లేని మనసు వారి ఆలోచనలు నెహ్రూ గారికి ఎంతో నచ్చేవని అందుకే ఆయనకు పిల్లలతో కలిసి ఉండడం అంటే చాలా ఇష్ట పడేవారని, ఆయన తన ప్రతీ పుట్టిన రోజుని కూడా పిల్లలతో కలిసి చేసుకునేవారని పిల్లలు అందరూ కూడా జవహర్ లాల్ నెహ్రూ ని "చాచా" అని పిలిచేవారని పిల్లలపై ఆయన ఉన్న అపారమైన ప్రేమతో ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా ప్రకటించార ని, నెహ్రూ "పిల్లలే దేశ భవిష్యత్తు" అన్నారని తెలిపారు. పిల్లలు అందుకే మనం బాగా చదవాలి, మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఈ రోజు కేవలం ఆటలు, వినోదం మాత్రమే కాదు, మన భవిష్యత్తు కోసం సంకల్పం చేయాల్సిన రోజుగా చూడాలని మన కలలు పెద్దగా ఉండాలి, ఈ బాలల దినోత్సవం సందర్భంగా మంచి విద్య, మంచి విలువలు, మంచి ఆచరణతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి, ఉపాధ్యాయులు రమ్య, లహరి, మీనాకుమారి, అశ్విని, సుధారాణి, దుర్గాభవాని విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీలు టీడీపీ మండల అధ్యక్షుడు కి సన్మానం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



మండలకేంద్రం విఆర్ పురం గ్రామంలోని మసీదు వద్ద మైనారిటీలు విఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మసీదు గురువు, ఎండి సరఫరాజ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎం డి రహీం, ఎం డి షరీఫ్, జావీద్, మజీద్, అనీఫ్, ముస్తఫా ఎస్డి షరీఫ్, ఆరిఫ్, జాహిద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్, లాల్ కాన, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా సూరిబాబు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మార్కండేశ్వర స్వామి దేవస్థానానికి పూర్వవైభవం తీసుకువస్తాం...

**– త్వరలో 58 అడుగుల ధ్వజస్తంభం పునః ప్రతిష్ట చేపడతాం**

**– భక్తుల సౌకర్యార్థం త్వరలో ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి కృషి**

**– మార్కండేశ్వర స్వామి నూతన పాలకు వర్గ చైర్మన్ రాజ్ పురోహిత్**

**– దేశంలో ఎక్కడ చూసినా నమో మంత్రం వినిపిస్తోంది ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం :**

శ్రీ మార్కండేశ్వర స్వామి దేవస్థానానికి పూర్వవైభవం తీసుకువస్తామని మార్కండేశ్వర స్వామి నూతన పాలకవర్గ చైర్మన్ రాజ్ పురోహిత్ పేర్కొన్నారు. శ్రీ ఉమా మార్కండేయస్వామి దేవస్థానం చైర్మన్ గా మదన్ రాజ్ పురోహిత్, డైరక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. సీనియర్ నాయకుడు వర్రే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పుష్కరాల నాటికి మార్కండేయస్వామి దేవస్థానంలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు ధర్మకర్తలమండలి కృషి చేయాలని కోరారు. వాటి నిధులు తెచ్చే బాధ్యత తనదని కాని భక్తులకు, యాత్రికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ధర్మకర్తల మండలిదేనన్నారు. గత వైసీపీ పాలకులు చేసిన తప్పిదాల కారణంగా దేవస్థానం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. దేశంలో ఎక్కడ చూసినా నమో మంత్రం వినిపిస్తోందని, బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి జోరు మీద ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా మళ్ళీ కూటమిదే విజయమన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజ్ పురోహిత్ మాట్లాడుతూ రెండు, మూడేళ్ళుగా గుడిలో ధ్వజస్థంభం లేదని దాత కార్తికేయ ట్రేడింగ్ రవిశంకర్ వారి సహాయ సహకారంతో త్వరలో 58 అడుగుల ధ్వజస్థంభం ప్రతిష్టించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సౌభాగ్య ఆప్టికల్స్ హనుమాన్ సింగ్ వారి సహాయ సహకారంతో ఆర్వో ప్లాంట్ నిర్మాణం కూడా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. నూతన కమిటీ సూచనలతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 2027లో జరగబోయే పుష్కరాల్లో మా పాలకవర్గం స్వామి వారికి, భక్తులకు సేవలు అందించడం మా పూర్వజన్మ పుణ్యఫలమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసుకు, కూటమి నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు శనపతి సత్తిబాబు, సురేష్, రూప్ సింగ్, నాగేశ్వరరావు, సువర్చల, లీలావతి, దీపిక, గౌతమి, పద్మావతి, ఎక్స్ అఫిషియో డైరక్టర్ నీలకంఠశర్మ, ఇన్నమూరి దీపు, దొండపాటి సత్యంబాబు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద

## భీమనపల్లి ఉన్నత పాఠశాలలో నవంబర్ 14 సందర్భంగా ఆటలు పోటీలు ,

**ప్రజాభూమి ప్రతినిధి ఉప్పలగుప్తం**



ఉప్తలగుప్తం మండలం భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భీమనపల్లి నందు ప్రధానోపాధ్యాయ నూకల సత్యనారాయణ ఆధ్వర్యంలో పిల్లల పండుగ ఆనందంగా ఆహ్లాదంగా జరిగిందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలు, సాంస్కృతికకార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి అందజేశారు.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కాకినాడ, ఉప్పలగుప్తం బ్రాంచ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేమనపల్లి నందు విద్యార్థిని విద్యార్థులకు ఫైనాన్షియల్ లెటర్స్ అండ్ రూరల్ డెవలప్మెంట్ మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది అందులో విజేతలైన బాల బాలికలకు ఉప్పలగుప్తం బ్రాంచ్ మేనేజర్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్ ఎం నరేష్ గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి,కొండలరావు, శ్రావణి,పీడీలు కామన్ మధుసూదన్ రావు, కరాటం ప్రసాద్, అనురాధ,అనుపమ, జయలక్ష్మి, శ్రావణి, రాజేశ్వరి, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర పట్నం లో బోనాల పండగ

**కార్తీక మాసం సందర్భంగా కనక దుర్గ అమ్మవారికి బోనాలు**

**అధిక సంఖ్యలో బోనాలు ఎత్తుకున్న మహిళలు**

**కనుల పండగగా జరిగిన బోనాల ఉత్సవం**

**ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట**



కార్తీక మాసం పురస్కరించుకుని కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, నరేంద్ర పట్నం గ్రామంలో కనకదుర్గ అమ్మవారికి బోనాలు సమర్పించారు. గత 50 సంవత్సరముల నుండి ఈ గ్రామంలో కార్తీక మాసంలో స్వర్గీయ పైడి కొండల ఉదయ భాస్కర మోహనరావు శ్రీమతి ధైర్యలక్ష్మీ దంపతుల ఆశీస్సులతో, గ్రామ పెద్దల సహాయ సహకారాలతో, వేణుగోపాలకృష్ణ శ్రీమతి అన్నపూర్ణ అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలియజేశారు. అధిక సంఖ్యలో మహిళలు రోజంతా ఉపవాసం ఉండి, అమ్మవారి బోనాలు తలపై ఎత్తుకుని గ్రామం అంతా తిరిగి కనకదుర్గ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ గ్రామములో అమ్మవారికి బోనాలు సమర్పించడం వలన పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని, వివాహం కాని వారికి వివాహం అవుతుందని, సమస్యలు ఉన్నవారికి సమస్యలు తీరుతాయని, చెడు అలవాట్లలో ఉన్నవారు మంచి మార్గంలోనికి మారుతారని, గ్రామంలోని దుష్ట శక్తులు ప్రవేశించకుండా ఉంటాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఈ బోనాల పండగ అంగరంగ వైభవంగా ఈ నరేంద్ర పట్నం గ్రామంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు రోజంతా ఉపవాసంతో బోనాలు ఎత్తుకుని కనకదుర్గ అమ్మవారి కి సమర్పించారు. నరేంద్ర పట్నం గ్రామం ప్రజలంతా పాల్గొని కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నరేంద్ర పట్నంలోని మహిళలే కాకుండా చుట్టుపక్క గ్రామాల్లో ఉన్న మహిళలు, ఈ గ్రామంలోని వారి బంధువులు ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను కనుల పండగగా వైభవంగా నిర్వహించారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

**యు. కొత్తపల్లి ప్రజా భూమి**



విశాఖపట్నంలో నిర్వహించు అఖిలభారత సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు తెలిపారు. శుక్రవారంసీఐటీయూ కన్వీనింగ్ కమిటీ సమావేశం ఉప్పాడలో కె.నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కేంద్రం నుండి సిహెచ్.పద్మ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగు అఖిల భారత సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం 26000/- ఇవ్వాలని ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కె.వి.వి.సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నవంబర్ 20 న కాకినాడ కలెక్టరేట్ దగ్గర జరిగే బిల్డింగ్ వర్కర్స్ చలో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెల్లంకి సత్యనారాయణ, వాసు, లక్ష్మి, ఆశజ్యోతి, మంగారత్నం, రామలక్ష్మి, కార్పెంటర్ వర్కర్స్ కార్యదర్శి ఉడతా వెంకట రమణ, ఎస్. సింహాచలం సిహెచ్. కృష్ణ, మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**యు. కొత్తపల్లి ప్రజా భూమి**



జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బాలల దినోత్సవం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పాడ, కొత్తపల్లి గ్రంథాలయల కార్యాలయలలోసరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలను వేసి అనంతరం నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలను వేశారు . అనంతరం గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల యొక్క విశిష్టతను గురించి,గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతనుగ్రంథాలయం యొక్క ఉపయోగాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు అనంతరం గ్రంధాలయ అధికారి విద్యార్థినీ ,విద్యార్థులు, పాఠకులు, గ్రామ ప్రజలతో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతిజ్ఞను చేయించారు .గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14నుండి 20 వరకు జరుగుతాయని పాఠశాల విద్యార్థినీ ,విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్నాథగిరి ,కోలంకలో సహకార వారోత్సవాలు.

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి**



72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు జగన్నాధగిరి,కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నందు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం ఈసంధర్భంగా సొసైటీ ఛైర్పర్సన్ కొండమూరి సత్యనారాయణ (ప్రసాద్) బొండా వెంకట నరసింహ నాయుడు లు సప్త వర్ణ సహకార పతకాన్ని ఆయా చోట్ల ఆవిష్కరించారు. ఈసందర్భంగా వీరు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్స్ నల్లా వసంత హరిణి , వీరబోయిన వెంకట్రావు , సిఇఒ లు కొండమూరి వెంకట నరేష్,బొండా రామన్న సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## బీహార్ విజయంపై బిజెపి విజయోత్సవ ర్యాలీ

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**




బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఎన్డిఏ ఘన విజయం సాధించిన సందర్భంగా రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో బిజెపి నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రామచంద్రపురం మండలం బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు, ద్రాక్షారామ పి.ఏ.సి.ఎస్.డైరెక్టర్ అల్లం రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత దేశ ప్రజలు ప్రధాని మోదీ దేశ అభివృద్ధి పట్ల విశ్వాసంతో వారి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అందుకు నిదర్శనం బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమేనని తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సీట్స్ పంచి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి,చింతా సత్యనారాయణ,ఆళ్ల బుజ్జి, దొంతంశెట్టి ఓంప్రకాష్,బిజెపి ఓ.బి.సి.నాయకులు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ బి. సి సెల్ అధ్యక్షులుగా సిద్దు నియామకం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



రంపచోడవరం నియోజకవర్గం బి. సి. సెల్. అధ్యక్షులుగా స్థానిక యువనాయకుడు ముత్యాల సిద్దుని పార్టీ అధిష్టానం నియమించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నప్పటి నుంచి వీరి కుటుంబం తెలుగుదేశం పార్టీ తోనే తమ అనుబంధం కొనసాగించింది. సీనియర్ టీడీపీ నాయకుడు మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు అంటే తెలియనివారు లేరు. అన్ని రాజకీయ పక్షాలలో ఆయన ను అభిమానిస్తారు, రాజకీయంగా గౌరవిస్తారు, ఆయన వారసుడే ముత్యాల సిద్ధు. అందరితో కలిసి పోయి పార్టీలో చురుకుగా వ్యవహారిస్తూ వుండే సిద్ధూ కి పార్టీ నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పదవి ఇవ్వడం పట్ల మండల స్థాయిలో టీడీపీ నాయకులు కార్యకర్తలు నూతన బి. సి సెల్. (నియోజకవర్గం )అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియ జేశారు

## లక్షపత్రి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**



కొత్తపేట – మండలంలోని ఆవిడి గ్రామంలో శ్రీ పార్వతి కైలాసేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన లక్షపత్రి పూజా కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమ్మిరెడ్డిపాలెం శ్రీ తాళ్లమ్మా అమ్మ వారి గుడి వద్ద జరిగిన వన సమారాధన, అంబాజీపేట కోర్లపటివారిపాలెం నందు జరిగిన కాపు వన సమారాధన లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, రెడ్డి రామకృష్ణ, సూరవారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ వారోత్సవాల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు మరియు భారత మొదటి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా పిఠాపురం పట్టణ 14 వ వార్డు కౌన్సిలర్ నల్లా రమణమ్మ చేతుల మీదుగా శాఖా గ్రంథాలయం లో58 వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఠాపురం మండల విద్యాశాఖ అధికారి గంటా శ్యామ్ బాబు విచ్చేశారు. మొదటిగా ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం సరస్వతి దేవి మరియు స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలను వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. 14 వ వార్డు కౌన్సిలర్ నల్ల రమణమ్మమాట్లాడుతూ విద్యార్థులందరూ బాల్యం నుండే గ్రంథాలయాలను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ముఖ్య అతిథి పిఠాపురం మండల విద్యాశాఖ అధికారి ఘంటా శ్యాంబాబు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఆధునిక సమాజంలో విద్యాభివృద్ధికి గ్రంథాలయాలు పాత్ర కీలకమైనదని గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం ద్వారా ఎంతో మంది ఉన్నతమైన ఉద్యోగాలు సాధించారని,చిన్నతనం నుండి గ్రంథ పఠనన్ని అలవాటు చేసుకోవడం ద్వారా ప్రతి పౌరుడు తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన స్వాతంత్ర సమరయోధుల వేషధారణ పోటీలను ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్.వెంకటరాము,ఓ.బి.ఎస్. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, మరియు ఇతర ఉపాధ్యాయులు భారత్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక రామా థియేటర్ సెంటర్ వద్ద భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలని ఈ బోర్డు అమలకై ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా లోను భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని గతంలో ఏదైతే భవన నిర్మాణ కార్మికుల పరిహారాల కోసం పెట్టుకున్న దరఖాస్తులు కునిధులు మంజూరు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా 20 తేదీన నిర్వహించడం జరుగును. ఈ ధర్నాకు కార్మికులందరూ రావాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్మికులకు పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రెసిడెంట్ ,పప్పులు వీరబాబు అలాగే సిఐటియు మండల కన్వీనర్ కే ,చిన్న ,డి,సత్యనారాయణ, మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులకు రావలసిన పరిహారాలు నిధులు నిలుపుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా కలిసి ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ ఆందోళనలో కూటమి ప్రభుత్వం రాకముందు లోకేష్ అలాగే ఇప్పుడు ఉన్న రాష్ట్ర,డిప్యూటీ సీఎం. పవన్ కళ్యాణ్ రాష్ట్ర కి మరియు ముఖ్యమంత్రి. నారా చంద్రబాబునాయుడు మేము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ హామీ నేటికీ కూడా 18 నెలలు పైబడిన వీళ్ళ సమస్య సమస్యగానే ఉన్నది తప్ప పరిష్కారం చేసే విధంగా అడుగులు వేయడం లేదని అందుకని గత నాలుగో నెలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పిఠాపురంలో వినతిపత్రం ఇస్తూ మాకు సంక్షేమ బోర్డు అమలు చేస్తే కార్మికులను ఆదుకునే ప్రభుత్వం అవుతుందని సంఘ నాయకులు తెలియజేశారు డిప్యూటీ సీఎం నేను ప్రభుత్వంతో మాట్లాడి బోర్డు పునరుద్ధరణ చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగినది. కావున బి ఎన్ కార్మికులు పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి బోర్డు పునరుద్ధరణ చేయాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ,మూర్కుర్తి,సూరిబాబు , దంట్ల నాగేశ్వరరావు,సత్తిరెడ్డి ,ఇతర కార్మికులు పాల్గొన్నారు

## వాటర్ లిటరసీ సెంటర్ ఒక నూతన ఆవిష్కరణ



**పిఠాపురం లో పైలెట్ ప్రాజెక్టుగా చేపడతాం**

**సిఐఐ సదస్సులో లో చైర్మన్ మురాలశెట్టి**

**యు.కొత్తపల్లి ప్రజా భూమి**

వాటర్ లిటరసీ సెంటర్స్ ఏర్పాటు ఆంధ్ర రాష్ట్రంలో ఒక నూతన ఆవిష్కరణ. భవిష్యత్ తరాలకు సురక్షితమైన త్రాగునీరు,అగ్రికల్చర్ , ఆక్వాకల్చర్ , హార్టికల్చర్ కు పరిశుభ్రమైన సాగు నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి ఇది ఒక అద్భుతమైన ఆవిష్కరణ అని గోదావరి డెల్టా చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమీట్లో వివరించినట్లు శుక్రవారం తెలిపారు. నీటి సంరక్షణ, సస్టైనబుల్ ప్రాక్టీసెస్, భూగర్భ జలల నిర్వహణ, నీటి కాలుష్యాన్ని తగ్గించడం, నీటి వనరులను రక్షించడం, టెక్నాలజీ ఇంప్లిమెంటేషన్ , ప్లాస్టిక్,ఇండస్ట్రియల్ వెస్ట్ అరికట్టేందుకు చర్యలు, వర్క్షాప్లు, శిక్షణా సమావేశాలు, క్లీన్ అప్ డ్రైవ్స్ , సోషల్ మీడియా ప్రచారం, కాలేజ్, స్కూల్ స్టూడెంట్స్ కు అవగాహన పెంచే ఫీల్డ్ ట్రిప్ లు , సర్టిఫికేషన్ కోర్సులు మొదలగు కార్యక్రమాలు వాటర్ లిటరసీ సెంటర్ చేపడుతుంది అని సదస్సులో ప్రసంగించినట్లు పేర్కొన్నారు. కాన్సెప్ట్ చాలా వినూత్నంగా ,బాధ్యతాపూర్వకంగా ఉందని పలువురు డెలిగేట్స్ అభినందించి , తమ పూర్తి సహకారాలు అందిస్తామని తెలియజేశారుఅని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మంగా చేపట్టిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , ప్రజాప్రతినిధులకు , దేశ విదేశాల నుండి వచ్చిన డెలిగేట్స్ కు , గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాభూమి

జనరల్ 20

శనివారం 15 ,నవంబర్ 2025


## పేదల కు సేవ చేసే ట్రస్ట్ పై ఫిర్యాదులు తగదు




ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

ఇఫ్రాయిమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫాథర్ విలియమ్స్, ఆయన కుమారులు మనస్స్ లు పేద ప్రజలను ఆదుకోవటానికి అనేక సేవ కార్య క్రమాలు చేపట్టి వారికి అండగా నిలబడుతున్నారని తాళ్లపూడి మండలానికి చెందిన పోచవరం, తుపాకుల గూడెం, రాగోలపల్లి, పేద ప్రజలకు ఎన్నోవిదాల సహకారం అందిస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. అలాటి మంచి వ్యక్తుల పై గ్రామం లోని కొంత మంది సేవా కార్యక్రమాలు తో, మతం పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించు కుంటున్నారని పిర్యాదు చేయటాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, తాళ్లపూడి తహసీల్దారు కు ఓ వినతి పత్రాన్ని అంధ చేశారు. అది ఒక చారిటిబుల్ ట్రస్ట్ అని సేవలు తప్ప మరే కార్యక్రమాలు జరగటం లేదని పేదలకు అండగా ఉన్న ఆయన.పై వచ్చిన ఫిర్యాదుల పై పూర్తి విచారణ జరుపు కోవచ్చని వారు వినతి పత్రం లో పేర్కొన్నారు. గ్రామాలకు చెందిన ఫాస్టర్లు, సేవలు అందు కుంటున్న అభిమానులు ధర్మయ్య, పౌలు, బంగార్రాజు, మనోహరం తదితరులు 50 మందికి.పైగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.4 కార్యక్రమాల్లో సైతం ఆయన సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు.

## ఏలేశ్వరం శాఖ గ్రంధాలయం లో ఘనంగా 58 వ జాతీయ వారోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం శాఖ గ్రంధాలయం లో జాతీయ 58 వ వారోత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక గ్రంధాలయంలో మొదటి భారత ప్రధాని చాచానెహ్రూ చిత్రానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం విద్యార్థులచే గ్రంధాలయం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూటమి నాయకులు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రంధాలయాల ప్రాధాన్యత గురించి పుస్తక పఠనం ప్రత్యేక కథనం వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులుగా నగర పంచాయతీ వైస్ చైర్మన్ శిడగం త్రివేణి, టీడీపీ పట్టణ టీడీపీ అధ్యక్షుడు మూది నారాయణ స్వామి,గ్రంథాలయ స్థల దాత కోనాల వెంకటరమణ,రాయుడు చిన్న 1వ వార్డు పరవాద రమేష్ 2వ వార్డు ఇంచార్జ్ ఎండగుండి నాగబాబు 18వ వార్డు సంకాని బాబ్జి,ఎస్.రాజేశ్వరరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ పాఠకులు పాల్గొన్నారు.విద్యార్థులు 40 మంది పాల్గొన్నారు.విశ్రాంతి ఉపాధ్యాయులు బీవీ ప్రసాద్ ఈ వారంరోజుల కార్యక్రమం గురించి వివరించారు.గ్రంధపాలకుడు కవికొండల సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.ం

## చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ అలవరుచుకోవాలి

- న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి
- రవీంద్ర విద్యానికేతన్ లో ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాభూమి - రాజమహేంద్రవరం

పిల్లలు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ అలవరుచుకోవాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను గౌరవించాలని




న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ %c% సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక దానవాయిపేట రవీంద్ర విద్యా నికేతన్ హై స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. న్యాయం ప్రతి ఒక్కరికీ అందేలా చేయడం న్యాయసేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 39(ఎ) ప్రకారం బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, మహిళలు, బాలికలు, సీనియర్ సిటిజన్లకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటైందని వివరించారు. జిల్లాలో న్యాయసేవల్ని మరింత పటిష్టం చేయడానికి వివిధ ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసి, 9 మంది లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, 30 మంది ప్యానెల్ న్యాయవాదులు, 120 మంది లీగల్ వాలంటీర్లు ఉచిత సేవలను అందిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో న్యాయ అవగాహన పెంచేందుకు తరచూ విభిన్న ప్రాంతాల్లో ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసుదేవరావు, స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి సూర్యప్రభావతి, శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు రాధామాధవి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ఉదయ్, ఫణీంద్ర, లీగల్ వాలంటీర్లు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంపర్తి లోని ఒక మహిళలైంగిక వేధింపులకు గురి చేస్తున్న జన సైనికుడు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన తిరుమలరౌతు దుర్గాప్రసాద్(లారా) అనే జన సైనికుడు అదే గ్రామానికి చెందిన ఒక మహిళను లైంగిక వేధింపులు గురి చేస్తున్నాడని ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేసింది.ఈ పిర్యాదు పై ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను గురువారం లింగంపర్తి పంచాయతీ ఆఫీస్ వద్ద ఇళ్ల స్థలములు కొరకు అప్లికేషన్ పెట్టుకోవటానికి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ దుర్గాప్రసాద్ అనే వ్యక్తి తనని చూసి ఏంటి అని ప్రశ్నించగా ఇళ్ల స్థలం కోసం అప్లికేషన్ పెట్టుకోవడానికి వచ్చాను అని చెప్పగా, ఆధార్ కార్డ్ ఇవ్వండి అని అతడు అడిగాడని చెప్పారు. అక్కడి తో ఆగకుండా తన ఫోన్ నెంబర్ తీసుకొని నాతో టచ్ లో ఉండు అని చెప్పినాడని ఆ తర్వాత మధ్యాహ్నం ఫోన్ చేసి నీకు ఇళ్ల స్థలం రావాలంటే చాలా కష్టం. నేను జనసేన నాయకుడినని, నాకు పెద్ద పెద్ద నాయకులు తెలుసును కాబట్టి నీకు ఇళ్ల స్థలం వచ్చేలా చేస్తాను నువ్వు నా దగ్గర వచ్చి నా కోరికలు తీర్చాలని అసభ్యంగా ఫోన్లో మెసేజ్ పెట్టేవాడని ఆమె చెప్పారు. అంతేకాకుండా ఇంతకుముందు కూడా దుర్గాప్రసాద్ నన్ను చాలా సార్లు అసభ్యంగా మాట్లాడి ఏడిపించేవాడన్నారు .దుర్గాప్రసాద్ మాట్లాడిన మాటలు నా దగ్గర ఉన్నా ఫోన్లో రికార్డింగ్ లో ఉన్నాయని, మెసేజ్ లు కూడా ఉన్నాయని, ఆ వ్యక్తి నుండి నాకు రక్షణ కల్పించాలని ఆమె మీడియాకు ముఖంగా విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశం లో బిజెపి నాయకులు ఏనుగు ధర్మరాజు గరికి నాగు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



బాలల దినోత్సవం సందర్భంగా ధర్మవరం స్వర్ణభారతి విద్యాసంస్థలో విద్యార్థుల మధ్య బాలలదినోత్సవ వేడుకలను కరస్పొండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు చేపట్టారు. ప్రిన్సిపాల్ మేడం వద్ద పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పొండెంట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, చదువుతో పాటుగా సమాజంలో జరుగుతున్న పరిస్థితిని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా చిన్నారులకు బాలలదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులందరికి వివిధ పోటీ పరీక్షలు నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె రిసెప్షన్ వేడుకలో మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం/ నిడదవోలు,ప్రజాభూమి ప్రతినిధి



అనకాపల్లి ఎమ్మెల్యే, జనసేన సీనియర్ నాయకులు కొణతాల రామకృష్ణ కుమార్తె రిసెప్షన్ వేడుకకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలోని సన్ రే రిసార్ట్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు లక్ష్మి రమ్య, అనంత్ బాబులను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో భాగంగా పలువురు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, జనసేన ఎమ్మెల్యేలను, కూటమి నాయకులను, సీనియర్ రాజకీయ నాయకులు కెవిపి రామచంద్ర రావును మంత్రి కందుల దుర్గేష్ కలిసి మాట్లాడారు.

## రెడ్డిపల్లిలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం



అమలాపురం నియోజకవర్గంరూరల్ మండలం,రెడ్డిపల్లి గ్రామ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ "డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వామి"ఆధ్వర్యంలో "రచ్చబండ" కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు రూరల్ మండల అధ్యక్షులు గుత్తుల చిరంజీవి.సర్పంచ్ కరాటం ప్రదీప్ .రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సరేళ్ళ రామకృష్ణ .రాష్ట్ర మున్సిపల్ కార్యదర్శి గొవ్వల రాజేష్ ,ములపర్తి సత్యనారాయణ , రేవు శ్రీను ,మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

రాజోలు, ప్రజాభూమి ప్రతినిధి.



రాజోలు మండలం, పాలగుమ్మి గ్రామంలో రూ 32 లక్షలనిధులతో నూతనంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేయుటకు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ శంకుస్థాపన చేసారు. అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ పాలగుమ్మి గ్రామంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. నూతన పంచాయతీ భవనం ఏర్పడటం వలన ప్రజలకు సౌలభ్యం కలుగుతుంది అన్నారు.అదే విధంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని గ్రామ సమస్యలను కూడా సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. సోషల్ మీడియా గ్రామాభివృద్ధికి ఒక వేదిక ఉపయోగించాలి అని తెలిపారు. ఒక్కొక్కటిగా సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇరువురు నేతలను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వెంకన్న నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటరీ) గా నియమితులైన సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మరియు అమలాపురం నియోజకవర్గం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వంటెద్దు వెంకన్న నాయుడు కి ఇరువురు నేతలు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంచనం గా ప్రారంభించిన ఏలేశ్వరం ఎం పి పి గొల్లపల్లి నరసింహ మూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో ప్రభుత్వ రైతు సేవా కేంద్రం వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ వి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,నగర పంచాయతీ నాయకులు అలమండ చలమయ్య రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు.2025,ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు వద్ద నేరుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రానికి తెచ్చిన రైతు వద్ద కూటమి నాయకులు సమక్షంలో ధాన్యమును కొలిచి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని 17శాతం లోపు తేమ ఉండేలా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని తెలిపారు.ప్రభుత్వం గోనె సంచులను రైతులకు అందజేస్తుందని మరియు జిపిఎస్ వాహనాలకు సంబంధించిన వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం కామన్ రకం 75 కేజీలకు ధర1777 రూపాయలని ఏ గ్రేడ్ ధర 1792 రూపాయలను ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర తో పాటు సకాలంలో రైతులు ఖాతాలోకి నగదు జమ చేయడం జరుగుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీతల సూకరాజు తాసిల్దార్ కుసరాజు ఎండిఓ రవి కుమార్ వర్మ కూటమి నాయకులు దనేకుల భద్రరావు వసం మంగ దనేకుల అద్భుతదీపుడు సంఘన ప్రభుత్వ కూనపురెడ్డి సుబ్బారావు, కోప్పులు బాబ్జి అవసరాల సూర్యప్రకాశరావు నూకతాటి ఈశ్వరుడు బస్సా ప్రసాద్ మైరాల కనకారావు అవసరాల సూర్యనారాయణ గంగిరెడ్డ మణికంఠ,కర్రి సుబ్బారావు పలివెల శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.ం.

## ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శారద వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



బాలల దినోత్సవం పురస్కరించుకొని ఏలేశ్వరం బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలిక ల కళాశాలలో జాతీయ స్వేచ్ఛ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శారద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వారోత్సవాల్లో భాగంగా భారత దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం కళాశాల విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. స్వేచ్ఛ వారోత్సవాలలో భాగం గా విద్యార్థులకు రుచికరమైన సుచికరమైన ప్రత్యేక వంటకాలు అందిస్తామని ప్రిన్సిపాల్ చంద్ర శారద తెలిపారు.

## చిల్లర రాజకీయాలు మానుకో..!

- ప్రజాసమస్యల మీద దృష్టిపెట్టండి..

వైకాపా జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్



ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

ఇటీవల లిక్కర్ సిండికేట్ ఆడియో టేప్ తో రెడ్ హ్యాండెడ్ గా బుక్కై, పరువు పోగొట్టుకుని నాపై అక్కసుతో నువ్వు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ని నమ్మడానికి రాజమహేంద్రవరం ప్రజలు అమాయకులు కాదని, ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని వైకాపా మాజీ ఎంపీ, వైస్సు జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సొమ్ము కాజేసి పత్తా లేకుండా పారిపోయి, అజ్ఞాతంలో ఉంటున్న రామ శర్మ కు రెడ్ కార్పెట్ వేసి ,రాజమండ్రికి తీసుకువచ్చి, నా మీద లేనిపోని ఆరోపణలు చేసి నా పరువు ప్రతిష్టలు భంగం కలిగించిన రామశర్మ పైన అతనికి సహకరించిన వారి పైన డిఫామేషన్ కేసు వేయడం జరుగుతుందన్నారు. నాపై దురుద్దేశ్యంతో అజ్ఞాత వ్యక్తి ప్రెస్ మీట్ కు వస్తాడని ఈవీఎం ఎమ్మెల్యే పీఏ ప్రెస్ క్లబ్ కు ఫోన్ చేసి చెప్పడం.. వచ్చిన అజ్ఞాత వ్యక్తి నాపై లేనిపోని ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని చేయించిన ఆరోపణలలో ఏ ఒక్క ఆరోపణైనా రుజువు చేయగలవా ? అని ప్రశ్నించారు. అతని ఆరోపణలు అవాస్తవం. కేవలం ఈవీఎం ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే నా పై అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. నా వల్ల ప్రాణహాని ఉంది అని అతనితో చెప్పించడం ఈవియం ఎమ్మెల్యే కుటిల నీచ రాజకీయానికి పరాకాష్ట అని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక ఎంపీగా రాజమండ్రి నగర అభివృద్ధి కోసం , అవినీతికి తావులేకుండా విశేషంగా కృషి చేశానని, ఆ విషయం రాజమండ్రి ప్రజలందరికీ తెలుసన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్ లను ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పన్నుతోందని, దానికి నిరసనగా మొన్న చేపట్టిన ప్రజా ఉద్యమం రాజమండ్రిలో విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేక ఈవీఎం ఎమ్మెల్యే ఇటువంటి చౌకబారు ట్రిక్కులకు పాల్పడుతున్నాడన్నారు.నువ్వెన్ని కుట్రలు పన్నినా,ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ,కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ,సి.ఎం చంద్రబాబు ప్రజా వ్యతిరేక పాలనపై ఈ పోరాటన్ని ఆపేది లేదన్నారు.

## నేటి బాలలు, యువత పుస్తక పఠనం పై దృష్టి సారించాలి

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు - గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాము.

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట - గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక దేవాలయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. కొత్తపేట శాఖా గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా చదువులతల్లి సరస్వతి దేవి, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు మొదలైన మహామహులు గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరులూది సమాజంలో విద్యాభివృద్ధికి కృషి చేశారని వ్యాఖ్యానించారు. ప్రతీ సంవత్సరం తొలి ప్రధాని నెహ్రూ పుట్టినరోజు అయిన నవంబర్ 14 మొదలుకుని 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. తొలి ప్రధాని నెహ్రూకి చిన్నారులంటే అభిమానమని వ్యాఖ్యానించారు. గ్రంథాలయాలు చరిత్ర, సైన్స్, కాంపిటీటివ్ పుస్తకాలతో పాటు చందమామ, బాలమిత్ర వంటి అందరినీ అలరించే పుస్తకాలతో అలరారుతూ ఉంటాయన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో భాగంగా పుస్తక పఠనం వెనుకబడిందని, పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుందని బాలలు,యువత పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ఒకప్పుడు గ్రంథాలయాలు జ్ఞానార్జనకు కేంద్రాలుగా ఉండేవని, మరలా ఆ పరిస్థితులు తిరిగి రావలసిన అవసరం ఉందన్నారు. కొత్తపేట గ్రంథాలయం తన హయంలోనే నిర్మించడం జరిగిందని నాడు మహామహులు జి. ఎం.సి బాలయోగి, కోడెల, మెట్ల వంటి నాయకులందరూ ఈ గ్రంథాలయ భవనం ప్రారంభానికి విచ్చేసారని అప్పటి సంగతులు గుర్తు చేసుకున్నారు. విద్యా, గ్రంథాలయ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డిజిటల్ లైబ్రరీల అభివృద్ధి జరుగుతుందని, మన పరిధిలోని గ్రంథాలయాలను సైతం అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, విల్లా మారుతీ, తమ్మన సాయి ప్రసాద్, యెలిశెట్టి ప్రభాకర్, వాసంశెట్టి సత్యనారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాచపల్లి ప్రసాద్

- కష్టపడినవారికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు
- బలహీనవర్గాలను గౌరవించేది టీడీపీయే
- ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- బాధిత పీడిత వర్గాలకు అండగా నిలిచి... మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్ష



ప్రజా భూమి-రాజమహేంద్రవరం

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్(పిపి) గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ రాచపల్లి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులను ఆయనకు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అందజేసారు. రాచపల్లి ప్రసాద్ గతంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్, లీగల్ సెల్ జిల్లా ప్రెసిడెంట్, కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉత్తర్వులు అందించిన తరువాత ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ పేదప్రజలు, బలహీన వర్గాలు నివసిస్తున్న 49వ వార్డు ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తూ, గతంలో కార్పొరేటర్ గా సేవలు అందించడమే కాకుండా ఒక న్యాయవాదిగా ఇటు పార్టీకి, అటు పేద ప్రజలకు సేవలు అందిస్తున్న రాచపల్లి ప్రసాద్ ని పిపిగా నియమించడం అభినందనీయమని అన్నారు. కష్టపడి పనిచేసేవారికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని, ముఖ్యంగా బలహీన వర్గాలకు టిడిపి మొదటి నుంచి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వాసు అన్నారు. పిపి పదవికి ఎవరిని నియమించాలనే విషయం ఆలోచనకు వచ్చినపుడు అందుకు తగిన వ్యక్తి రాచపల్లి ప్రసాద్ అని గుర్తించి నియమించినట్టు తెలిపారు. పిపిగా పేద ప్రజలకు, పీడిత వర్గాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలిపారు. రాచపల్లి ప్రసాద్ ను పిపి పదవిలో నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ - విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లకు అలాగే సహకరించిన న్యాయవాదులకు ఎమ్మెల్యే వాసు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనక విశ్వేశ్వర రావు, నామా సత్యనారాయణ, కొమ్మర్తి బాబ్జి, తుంపాల శారదా, నూతల శ్రీనివాస్, పూడి నవీన్, దక్షిణ మూర్తి, పి ఎల్ ఎన్ ప్రసాద్, సాయి ప్రశాంత్, సి హెచ్ గురు కిషోర్, ఈ సత్యనారాయణ, ఎన్ ఎస్ వి ప్రసాద్, బి శ్రీనివాస్, రాణి తదితరులు పాల్గొన్నారు.